తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 22.05.2025 | సంపుటి :11 సంచిక : 303 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

## దేశంలో కరోనా డేంజర్ బెల్స్..




- దేశంలో పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కేసులు
- ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు
- జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దక్షిణాసియాలోకొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్ లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడిం చారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మిగతా 2లో..




## పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో టచ్‌లో ఉన్నాను

- అంగీకరించిన జ్యోతి మల్హోత్రా
- తనను పాక్‌లోనే పెళ్లి చేసుకొమ్మని పాక్ అధికారి డానిష్‌తో చాటింగ్
- విచారణలో విస్తుపోయే నిజాలు
- దేశ రహస్యాలు పాక్‌కు చేరవేత
- ట్రావెల్ జో పేరుతో పర్యటనలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**గూఢచర్యం చేస్తూ అరెస్టైన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలున్నట్లు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల మీడియా సంస్థ పేర్కొంది. పాక్ హైకమి షన్‌లో పనిచేసే డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్నని పేర్కొంది. 2023లో వీసా కోసం పాక్ హైక మిషన్‌కు వెళ్లిన సమయంలో తొలిసారి డానిష్ పరిచయం అయ్యాడని ఆమె వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ మిగతా 2లో..

# కూలిన మహాశిఖరం



భీకర ఎన్‌కౌంటర్‌లో కేంద్రకమిటీ కార్యదర్శి నంబాల కేశవ్ మృతి

### ఘటనలో ఆయనతో సహా 27 మంది మావోయిస్టులు కన్నుమూత

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన అగ్రనేత
- కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి
- నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా
- వచ్చే మార్చి కల్లా మావోయిస్టులను అంతం చేస్తామని పునరుద్ఘాటన



మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవ్

*"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలురాయి. నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు*
*- అమిత్ షా*

**బీజాపూర్(జనంసాక్షి):**ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్తులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్ గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదు రుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశ వరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెం దారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమి త్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉద యం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావో యిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలి పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వా త ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్స లిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పే ర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గం గన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు మిగతా 2లో..

### మీ అద్భుత విజయానికి గర్విస్తున్నా : మోదీ




భద్రతా బలగాలను అభినందించిన ప్రధాని

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్ లోని ఎన్‌కౌం టర్‌పై ప్రధాని నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. భద్రతా బలగాలను ప్రశం సించారు. 'మీ అద్భుత మిగతా 2లో..

## దేశానికే వన్నె తెచ్చిన నాయకుడు

ఆర్థిక, సరళీకృత విధానాలతో రాజీవ్‌గాంధీ భారత్‌ను బలమైన దేశంగా నిలబెట్టారు



18 ఏళ్లకే ఓటు హక్కుకల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం ఘనత ఆయనదే.. దివంగత ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాల యం వద్ద విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటు లో యువతకు భాగస్వామ్యం కల్పించారని చెప్పారు."పహల్గాం మిగతా 2లో..

### భారతదేశ ముద్దుబిడ్డ రాజీవ్

ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారు

ఢిల్లీలోని వీర్‌భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించిన రాహుల్,ఖర్గే

వార్త 2లో



### కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు

- కేసీఆర్‌కు నోటీసుల వెనక ఆ రెండు పార్టీల కుట్ర
- ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం: కేటీఆర్

**నల్లగొండ,మే21(జనంసాక్షి):** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడు తున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చా రని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలి కొది లి తమకు మిగతా 2లో..

విదేశాలకు అఖిలపక్ష బృందాలు..

### ప్రజల దృష్టి మరల్చేందుకే

అది మోదీ అప్పటికప్పుడు చేసిన ఆలోచన • జైరాం రమేశ్ ఆరోపణలు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రజల దృష్టి మరల్చడానికే అఖిలపక్ష ప్రతినిధి బృందాలను విదేశాలకు పంపు తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శిం చారు. జవాబు చెప్పాల్సిన ప్రశ్న లను దాటవేసేందుకే అప్పటిక ప్పుడు ఈ ఆలోచన చేశారని వ్యా ఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై భారత్ ఎంచుకున్న బలమైన విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ ఎంపీలతో కూడుకున్న ఏడు బృందాలను కేంద్రం విదేశాలకు పంపుతోంది. తమ అంతర్జాతీయ పర్యటనల్లో భాగంగా ఈ బృందాలు ఆయా దేశాల ప్రభుత్వాధినేతలతోపాటు పార్లమెంటేరియన్లు, మేధావులు, మీడియా సభ్యులను కలుస్తారు."1950 నుంచి ఐరాసలో భారత వాణి వినిపించేందుకు ప్రతి ఏడాది అక్టోబర్-నవం బర్ సమయంలో అఖిలపక్ష నేతలతో కూడిన బృందాన్ని పంపేవాళ్లం. కానీ 2014 నుంచి మిగతా 2లో..

## రెండు రోజుల్లో కుంభవృష్టి



- రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలకు అవకాశం
- పలు ఈదురు గాలులతో కూడిన వానలు
- అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణశాఖ

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసా గుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తం గా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూ డా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నా యని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారె డ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌న గర్, నారాయ ణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రో ణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర కర్నా టక-గోవా తీరాల వెంబడి తూర్పు మధ్య అరేబియా మిగతా 2లో..

### నాలుగైదు రోజుల్లో కేరళకు నైరుతి

2లో

### అప్రమత్తంగా ఉండండి

- వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రం లోని పలు జిల్లాల్లో వర్షాలు కు రుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధి కారులను ఆదేశించారు. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ మిగతా 2లో..





సెలవుల్లో పనిచేయడానికి

### లాయర్లు ఆసక్తి చూపడం లేదు

సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**కోర్టుల్లో కేసులు పేరుకుపోతున్న అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లాయర్లు సెలవు దినాల్లో పని చేయడానికి ఇష్టప డటం లేదన్నారు. వేసవి సెలవుల అనంతరం తన కేసును విచారిం చాలని ఓ న్యాయవాది కోరారు. సీజేఐ జస్టిస్ గవాయ్, జస్టిస్ అ గస్టీన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనానికి ఆ అభ్యర్థన ఆగ్రహం తెప్పించింది. "న్యాయమూర్తులు సెలవుల్లో పనిచేస్తున్నారు. అయినా సరే పెండింగ్ కేసుల విషయంలో మమ్మల్ని నిందిస్తున్నారు. కానీ, సెల వుల్లో పనిచేయడానికి ఇష్టపడనిది మిగతా 2లో..



## మాకు ఎవరి అనుమతి అవసరం లేదు

### అమెరికా అభ్యంతరాలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ స్పందన

**టెహ్రాన్(జనంసాక్షి):**ఇరాన్ అణు కార్యక్రమాలపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ స్పందించారు. యురేనియం శుద్ధిపై అమెరికా పరి మితులు విధించడాన్ని తోసిపుచ్చిన ఆయన.. తమకు ఎవరి అనుమతి అవసరం లేదని వ్యాఖ్యానించారు. గతే డాది హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఇరాన్ అ ధ్యక్షుడు ఇబ్రహీం రైసీ స్మారక కార్యక్రమంలో ఖమేనీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్ యురేని యం శుద్ధి అపరిమితంగా తయారుచేయడానికి మేము అనుమతించమని వారు (అమెరికాను ఉద్దేశిస్తూ) అంటు న్నారు. ఇది పూర్తిగా అర్థం లేనిది. ఒకరి అనుమతి కోసం వేచి చూడాల్సిన అవసరం ఇరాన్‌కు లేదు. మా సొంత విధానాలు మాకు ఉన్నాయి. వాటికి కట్టుబడి ఉంటాం. ప్రస్తుత తరహాలోనే రైసీ హయాంలో కూడా పరోక్ష చర్చలు జరిగాయి. అయితే వాటిల్లో ఎలాంటి ముందడుగు పడలేదు. ప్రస్తుత చర్చల నుంచి కూడా మేము ఎక్కువగా ఆశించడం లేదు. ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు' అని ఖమేనీ పేర్కొన్నారు. ఇరాన్ అణ్వా యుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే మరో సారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు. అందు లోభాగంగా ఇరాన్, అమెరికాకు చెందిన అధికారుల మధ్య ఇటీవల పలు విడతల్లో చర్చలు జరిగాయి. మూడో విడత చర్చల్లో యురేనియం శుద్ధి అంశమే మిగతా 3లో..

### ఇరాన్ అణుకేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళిక

అమెరికా ఇంటెలిజెన్స్ వెల్లడి

వార్త 3లో




## నిబంధనలు ఉల్లంఘిస్తే వేటే..

### అలాంటి విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూనే ఉంటాం

శాంతి చర్చలు నిలిచిపోతే రష్యాపై కొత్త ఆంక్షలు:అమెరికా


**న్యూఢిల్లీ(జనంసాక్షి):**నిబంధనలు ఉ ల్లంఘించే విద్యార్థుల వీసాలను రద్దు చేసూ నే ఉంటామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. సెనెట్‌లో డెమోక్రట్లతో జరిగిన వాడీవేడి చర్చలో ఆయన విద్యార్థుల వీసా అంశంపై మాట్లా డారు. అమెరికా విదేశాంగ విధాన ప్రయో జనాలకు విరుద్ధంగా ఉండే కార్యకలా పాలను తొలగించడానికి అనుమతించే చట్టం ప్రకారం.. విదేశీయుల వీసాలను ఉప సంహరించుకుంటామని ఆయన పేర్కొ న్నారు. వీసా అనేది హక్కు కాదు. ఒక సౌక ర్యం మాత్రమే అని మార్కో రూబియే ఈసందర్భంగా స్పష్టంచేశారు. "ఇలాంటివి మేం మరిన్ని చేయబోతున్నాం. ఇక్కడికి అతి థులుగా వచ్చి.. మన ఉన్నత విద్యా సౌక ర్యాలకు అంతరాయం కలిగిస్తున్న వ్యక్తుల వీసాలను రద్దు చేస్తూనే ఉంటాం" అని ఆయన స్పష్టంచేశారు. అమెరికాలో రాజ్యాం గ రక్షణ అయిన వాక్ స్వాతంత్ర్యాన్ని రూబియో ఉల్లంఘిస్తున్నారని, ఇజ్రాయెల్‌ను విమర్శించే వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని డెమోక్రటిక్ సభ్యులు ఆరోపించారు. మిగతా 2లో..

భారత్‌పై అమెరికా సుంకాల

### ప్రభావం ఉండదు

అంతర్జాతీయ వాణిజ్య ప్రతికూలతలను తట్టుకునే స్థితిలోనే ఉంది: మూడీస్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అమెరికా సుంకాల ప్రభావం, ప్రపంచ వాణిజ్య అంతరాయాల ప్రతికూ లతలను తట్టుకునే స్థితిలోనే భా రత్ ఉందని ప్రముఖ రేటింగ్ సంస్థ మూడీస్ తెలిపింది. దేశీ య వృద్ధికి ప్రోత్సాహకాలు, ఎగు మతులపై తక్కువ ఆధారపడటం తదితర అంశాలే అందుకు మిగతా 2లో..






నేషనల్ హెరాల్డ్ కేసు..

### సోనియా, రాహుల్ భారీగా లబ్దిపొందారు

నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారు.. • ఈడీ సంచలన ఆరోపణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. ఈ నేరంలో వారు రూ. 142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. నేరపూరిత ఆర్జనతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, తర్వాత కూడా వారు అదే పంథాను కొనసాగించారని మిగతా 2లో..



## దేశానికే వన్నె తెచ్చిన నాయకుడు

ఘటన నేపథ్యంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తిని దేశంలో ప్రతిఒక్కరూ గుర్తు తెచ్చుకున్నారు. ఈ దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.కేంద్రానికి అండగా నిలబడాలన్న సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## భారతదేశ ముద్దుబిడ్డ రాజీవ్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ నేడు 34వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ తనయుడు, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీతోపాటు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలు ఢిల్లీలోని వీర్ భూమి రాజీవ్ స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. వీరితోపాటు కాంగ్రెస్ నేత సచిన్ పైలట్, ఇతర కాంగ్రెస్ నేతలు కూడా స్మారక ప్రదేశంలో రాజీవ్‌కి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆయనను భారతదేశ ముద్దుబిడ్డ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలని ప్రస్తావిస్తూ ఖర్గే ఎక్స్ పోస్టు చేశారు. రాజీవ్‌గాంధీ నేతృత్వంలోనే 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్‌ను బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే టెలికాం, ఐటి విప్లవానికి నాయకత్వం వహించారు. కంప్యూటరీకరణను అమలు చేశారు. సమ్మిళిత అభ్యాసంపై దృష్టి సారించిన కొత్త విద్యావిధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే. రాజీవ్‌గాంధీ లక్షలాది మంది భారతీయులలో ఆశను ప్రేరేపించారు. 21వ శతాబ్దపు సవాళ్లు, అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేయడంలో ఆయన దార్శనికత, సాహసోపేతమైన నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయి అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాహుల్ తన తండ్రి రాజీవ్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఫొటోకు జతగా 'నాన్న మీ జ్ఞాపకాలు నన్ను ప్రతి అడుగులోనూ నడిపిస్తాయి. మీ నెరవేరని కలలను నిజం చేయడమే నా సంకల్పం. నేను వాటిని ఖచ్చితంగా నెరవేరుస్తాను' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 1984 నుంచి 1989 డిసెంబర్ 2 వరకు ఆయన ప్రధానిగా ఉన్నారు. తమిళ ఈలం ఆత్మాహుతి దాడిలో ఆయన దుర్మరణం చెందారు.

## దేశంలో మళ్లీ కరోనా డేంజర్ బెల్స్

మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది.హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.

## మాకు ఎవరి 'అణు'మతి అవసరం లేదు

**టెహ్రాన్(జనంసాక్షి):**ఇరాన్ అణు కార్యక్రమాలపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ స్పందించారు. యురేనియం శుద్ధిపై అమెరికా పరిమితులు విధించడాన్ని తోసిపుచ్చిన ఆయన.. తమకు ఎవరి అనుమతి అవసరం లేదని వ్యాఖ్యానించారు. గతేడాది హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ స్మారక కార్యక్రమంలో ఖమేనీ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్ యురేనియం శుద్ధి అపరిమితంగా తయారుచేయడానికి మేము అనుమతించమని వారు (అమెరికాను ఉద్దేశిస్తూ) అంటున్నారు. ఇది పూర్తిగా అర్థం లేనిది. ఒకరి అనుమతి కోసం వేచి చూడాల్సిన అవసరం ఇరాన్‌కు లేదు. మా సొంత విధానాలు మాకు ఉన్నాయి. వాటికి కట్టుబడి ఉంటాం. ప్రస్తుత తరహాలోనే రైసీ హయాంలో కూడా పరోక్ష చర్చలు జరిగాయి. అయితే వాటిల్లో ఎలాంటి ముందడుగు పడలేదు. ప్రస్తుత చర్చల నుంచి కూడా మేము ఎక్కువగా ఆశించడం లేదు. ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు' అని ఖమేనీ పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే మరోసారి అణుఒప్పందం కుదుర్చుకోవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంసిద్ధత వ్యక్తంచేశారు. అందులోభాగంగా ఇరాన్, అమెరికాకు చెందిన అధికారుల మధ్య ఇటీవల పలు విడతల్లో చర్చలు జరిగాయి. మూడో విడత చర్చల్లో యురేనియం శుద్ధి అంశమే ప్రధానంగా చర్చించారు. పౌర అవసరాలకు మాత్రమే అణుశుద్ధి కార్యక్రమాన్ని టెహ్రాన్ పరిమితం చేయాలని వాషింగ్టన్ పట్టుబడుతోంది. అణ్వాయుధాలు తయారుచేసే స్థాయిలో ఉండకూడదంటోంది. దీనిపైనే తాజాగా ఖమేనీ స్పందించారు. ఇక, తదుపరి చర్చలు ఎప్పుడు జరుగుతాయనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘై ఓ వార్తా సంస్థతో తెలిపారు.

## ఇరాన్ అణుకేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళిక

**టెల్ అవీవ్(జనంసాక్షి):**ఇరాన్ తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలోనే కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళికలు చేస్తున్నట్లు తెలుస్తోంది. యూఎస్ ఇంటెలిజెన్స్ అధికారులు ఈ విషయాన్ని పసిగట్టినట్లు సమాచారం. ఈమేరకు పలు ఆంగ్ల మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. యూఎస్‌కు చెందిన అధికారులు ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసే అవకాశం ఉందని ఇటీవల తమకు సమాచారం అందిందని తెలిపారు.

# కూలిన మహా శిఖరం

పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజనల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్ధాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువును మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలోకి చేరారు. అప్పటి నుంచి 43 ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్ధాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లైమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబాల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో పూర్తిగా ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు ఆకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

**మీ అద్భుత విజయానికి నేను గర్విస్తున్నా..**

విజయాన్ని చూసి గర్విస్తున్నా. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పేర్కొన్నారు .ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని రాసుకొచ్చారు. మాధ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు

నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమిషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమిషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమిషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమిషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. .

## భారత్‌పై అమెరికా సుంకాల ప్రభావం ఉండదు

కార ణమని వివరించింది. భారత్‌లో తయారీ సామర్థ్యాన్ని విస్తరిం చడానికి, ప్రైవేట్ వినియోగాన్ని పెంచడానికి, మౌలిక సదుపా యాల కల్పనపై వ్యయాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు దోహదం చేస్తున్నాయని మూడీస్ వెల్లడించింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, ఆర్థిక వ్యవస్థను మరింత ప్రోత్సహించడానికి వడ్డీ రేట్ల తగ్గింపు లాంటి చర్యలు చేపడుతోందని తెలిపింది."అమెరికా సుంకాలు, ప్రపంచ వాణిజ్య అంతరాయాలను ఎదుర్కోవడానికి ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే.. భారత్ మెరుగైన స్థానంలో ఉంది. దీనికి బలమైన అంతర్గత వృద్ధి, గణనీయమైన దేశీయ ఆర్థిక వ్యవస్థ, ఇతర దేశాలపై తక్కువ ఆధారపడటం వంటివి దోహదం చేస్తున్నాయి" అని మూడీస్ తన నివేదికలో పేర్కొంది. మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వం చేసే వ్యయం జీడీపీ వృద్ధికి దోహదపడుతుందని.. అదే సమయంలో వ్యక్తిగత ఆదాయ పన్ను కోతలు.. వినియోగాన్ని పెంచుతాయని మూడీస్ వెల్లడించింది

## సోనియా, రాహుల్ భారీగా లబ్ధిపొందారు

పేర్కొంది. బుధవారం దిల్లీ ప్రత్యేక కోర్టులో జరిగిన విచారణ లో భాగంగా ఈడీ ఈ వాదనను వినిపించింది.నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీ లాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది.ఇందులోభాగంగా నోటీసులు జారీ చేసింది. ఆయా ఆస్తుల్లో ఉన్నవారు ఖాళీ చేయాలని పేర్కొంది. అద్దెకు ఉంటున్నవారు ఇకపై తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని తెలిపింది. అక్రమ చెలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకొనే ప్రక్రియ చేస్తున్నామని తెలి పింది. ఆస్తులు ఉన్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.

## నిబంధనలు ఉల్లంఘిస్తే వేటే..

వీటిపై విదేశాంగ మంత్రి రూబియో స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విదేశాంగ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇది వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాయడమేనని డెమోక్రటిక్ నేత వాన్ హొలెన్ రూబియోపై మండిపడ్డారు. దీనికి రూబియో స్పందిస్తూ.. లైబ్రరీలను స్వాధీనం చేసుకొని.. భవనాలను తగలబెట్టడానికి ప్రయత్నించే విద్యార్థులనే తాను లక్ష్యంగా చేసుకున్నట్లు వివరించారు.

**శాంతి చర్చలు నిలిచిపోతే రష్యాపై కొత్త ఆంక్షలు విధిస్తాం: అమెరికా**

రష్యా- ఉక్రెయిన్ ల మధ్య శాంతి నెలకొల్పేందుకు అమెరికా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య జరుగుతున్న శాంతి చర్చలను గురించి ప్రస్తావిస్తూ యూఎస్ విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు ఆగిపోతే రష్యా అదనపు ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. సెనెట్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.'కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి రష్యా తనకు ఉన్న నియమాలను పేర్కొంటోంది. అది ఎలాంటి నియమాలు పెడుతుందనేది ఇంకా తెలియదు. ఈసారి చర్చలు ఫలిస్తా యని ఆశిస్తున్నా' అని రూబియో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆంక్షలు విధించడం గురించి ప్రస్తావిస్తూ.. శాంతి కొనసాగించడానికి రష్యా ఇష్టపడకపోయినా, యుద్ధం కొనసాగించాలని భావించినా అలాంటి చర్యలు తీసుకునే అవకా శం ఉందని పేర్కొన్నారు. అయితే, చర్చల సమ యంలో ఆంక్షలు విధించడం గురించి మాట్లాడితే దౌత్య ప్రక్రియ దెబ్బతింటుందన్నారు. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి నెలకొల్పేందుకు అధ్యక్షుడు ట్రంప్ కట్టుబడి ఉన్నారన్నారు. కాగా.. ఉక్రెయిన్‌పై దాడులకు పాల్పడుతున్న రష్యాపై తాజాగా ఐరోపా సంఘం(ఈయూ), బ్రిటన్ ఆంక్షలు విధించింది

## విదేశాలకు అఖిలపక్ష బృందాలు.. ప్రజల దృష్టి మరల్చేందుకే

ఆ సంప్రదాయాన్ని నిలిపివేశారు. అయితే ప్రస్తుతం మోదీ ఇమేజ్ ప్రపంచవ్యాప్తంగా దెబ్బతినడంతో నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించారు. జవాబు చెప్పాల్సిన ప్రశ్నలను తప్పించుకోవడానికే అప్పటికప్పుడు ఈ అఖిలపక్షం ఆలోచన చేసి ఎంపీలను విదేశాలకు పంపిస్తున్నారు" అని జైరాం రమేశ్ ఆరోపణలు చేశారు. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్థాన్ అందిస్తున్న ప్రోత్సాహాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టడానికి ఏర్పాటుచేసిన అఖిలపక్ష బృందాల్లోని పేర్లపై రాజకీయ రగడ రాజుకుంది. పేర్ల ఎంపికను పార్టీలకే వదిలేయాల్సిందని పార్టీలు అంటుండగా.. అది పూర్తిగా ప్రభుత్వ నిర్ణయమని, ఏ పార్టీకీ సభ్యుల ఎంపికకు అవకాశం ఇవ్వలేదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టంచేశారు. రిజిజు వ్యాఖ్యలు పూర్తిగా సత్యదూరమని జైరాం రమేశ్ మండిపడ్డారు. కాంగ్రెస్ సిఫార్సు చేసిన ఆనంద్ శర్మ, గౌరవ్ గొగొయ్, సయ్యద్ నసీర్ హుసేన్, అమరీందర్ సింగ్‌లలో ఆనంద్ శర్మకే ఈ బృందాల్లో చోటు దక్కింది. ఆ పార్టీ నేతలు శశి థరూర్, మనీశ్ తివారీ, అమర్ సింగ్, సల్మాన్ ఖుర్షీద్‌లను సిఫార్సు చేయకున్నా అఖిలపక్ష బృందంలో ప్రభుత్వం చేర్చింది. ఈ అంశం పైనే కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

## సెలవుల్లో పనిచేయడానికి లాయర్లు ఇష్టపడటం లేదు

న్యాయవాదులే" అని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో పనిచేసే ధర్మాసనాలకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టునోటిఫికేషన్ కూడా ఇచ్చింది. భారత 52వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గతవారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. 2019 మే 24న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. ఆరేళ్లలో సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. 370 అధికరణం రద్దు, ఎన్నికల బాండ్ల రద్దు, పెద్దనోట్ల రద్దు, ఎస్సీల వర్గీకరణ వంటి అనేక సంచలనాత్మక కేసులలో తీర్పులు వెలువరించారు. సీజేఐగా ఆయన ఈ ఏడాది నవంబరు 23 వరకు కొనసాగుతారు.

# పాక్ ఇంటెలిజెన్స్ అధికారులను కలిశాను

సమయంలో కూడా జ్యోతి పాక్‌కు సమాచారం చేరవేసినట్లు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా ఆ సమయంలో పాక్ సరిహద్దు రాష్ట్రాలను వైమానిక, క్షిపణి దాడుల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం బ్లాకౌట్లు నిర్వహించింది. ఈ సమాచారం కూడా ఆమె డానిష్‌కు చేరవేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దర్యాప్తు బృందం ఆమె నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌ట్యాప్ స్వాధీనం చేసుకొన్నాయి. దీంతోపాటు.. ఆమెకున్న రెండు బ్యాంకు ఖాతాలను కూడా విశ్లేషిస్తున్నాయి. ఇక నేటితో జ్యోతి పోలీస్ కస్టడీ ముగియనుంది. ఆమెను హిస్సార్ కోర్టులో హాజరుపర్చనున్నారు.తాజాగా జ్యోతి మల్హోత్రా డైరీ, ఫొటోలు వైరల్‌గా మారాయి. దానిలో ఆమె పాక్‌పై వల్లమాలిన అభిమానం చూపించినట్లు అర్థమవుతోంది. అక్కడి ప్రజల నుంచి విపరీతమైన ప్రేమ లభించినట్లు పేర్కొంది. ఆ దేశం క్రేజీగా, కలర్‌ఫుల్‌గా ఉన్నట్లు అభివర్ణించింది. పాక్ హైకమిషన్ ఉద్యోగి డానిష్ వీసా విభాగంలో పని చేసేవాడు. పంజాబ్‌లోని మలేర్‌కోట్లా ప్రాంతానికి చెందిన గజాల అనే యువతిని కూడా హనీట్రాప్‌లోకి లాగి.. గూఢచర్యానికి వాడుకొన్నట్లు తెలుస్తోంది. ఆమె తన కుటుంబంలోని వారికి వీసాల కోసం ఫిబ్రవరి 2వ తేదీన పాక్ హైకమిషన్‌కు వెళ్లింది. ఆ మర్నాడు వారి వీసాలు ఎప్పుడు వస్తాయో తెలుసుకొనేందుకు గజాలా ఆంటీ నస్రీన్ బానో హైకమిషన్‌కు వెళ్లింది. నాడు గజాలా వీసా మినహా అందరివి ఓకే అయినట్లు వెల్లడించారు. అదేనెల 27వ తేదీన హైకమిషన్‌లో వీసా ఆఫీసర్ అంటూ డానిష్ నుంచి గజాలకు మెసేజ్ వచ్చింది. నాటినుంచి ఇద్దరి పరిచయం పెరిగింది. మరో ఫోన్ నెంబర్ నుంచి టెలిగ్రామ్ యాప్ వాడాలని ఆమెకు సూచించాడు. చివరికి ఏప్రిల్‌లో డానిష్ సాయంతో ఆమె పాక్ వీసా పొందింది. ఆ తర్వాత అతడికి పెళ్లైనట్లు ఆమె గుర్తించింది. మరోవైపు డానిష్ ఆమెను మెల్లగా గూఢచర్యానికి వాడుకోవడం మొదలుపెట్టాడు. సైనిక స్థావరాల సమాచారాలు అడిగేవాడు. ఆ తర్వాత నగదు లావాదేవీలు కూడా నడిపాడు. డానిష్ నెంబర్ గజాలా ఫోన్‌లో 'హ్యాపీనెస్' అనే పేరుతో సేవ్ చేసుకొన్నట్లు గుర్తించారు. పాక్ హైకమిషన్ కార్యాలయానికి వీసా కోసం వచ్చే వారిని ట్రాప్ చేసి వారిని డానిష్ గూఢచర్యానికి వాడుకొనేవాడు. యూట్యూబర్ జ్యోతి కూడా వీసా కోసం వెళ్లగా ఆమెను.. అతడు ట్రాప్ చేశాడు.

**నన్ను పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో..**

గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫామ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు.

ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా ఏర్పాట్లు చేశాడని విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.

# రెండు రోజుల్లో కుంభవృష్టి

సముద్రంపైనున్న ఉపరితల ఆవర్తం నుంచి కోస్తాం ధ్ర వరకు ద్రోణి సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలుపడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది

**అప్రమత్తంగా ఉండండి**

శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**నాలుగైదు రోజుల్లో కేరళకు నైరుతి**

న్యూఢిల్లీ(జనంసాక్షి): మరో నాలుగైదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నాయి. సాధారణంగా రుతు పవనాలు వచ్చే జూన్ 1వ తేదీ కన్నా చాలా ముందుగానే కేరళను చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) పేర్కొంది. మరో నాలుగైదు రోజుల్లో రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని తెలిపింది. ఈ నెల 22 నాటికి కర్ణాటక తీరంలో అల్పపీడనం అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలు రెడ్ అలర్ట్‌లో ఉన్నాయి. ఈ నెల 22 నాటికి అల్పపీడనంగా మారుతుందని, ఆ తరువాత మరింత తీవ్రమవుతుందని ఐఎండి పేర్కొంది. ఈ నెల 24 వరకూ ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# కావాలనే కాళేశ్వరం విచారణ జాప్యం


- ఇంకెంతకాలం విచారణ చేయిస్తారు
- నోటీసులు అందాక స్పందిస్తా..వచారణకు హాజరవుతా
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ స్పష్టీకరణ



**హైదరాబాద్, మే 21 (జనంసాక్షి) :** కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణను కాలయాపన చేస్తూ..కేసును నీరు గారుస్తున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇంకెంతకాలం విచారిస్తారని అన్నారు. ఇదంతా కావాలనే చేస్తున్నట్లుగా ఉందని అన్నారు. ఇక తనకు నోటీసులపై స్పందిస్తూ విచారణకు వందశాతం హాజరవుతానని రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం ఎంపీ ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు. నువ్వు మమల్ని బెదిరిస్తే భయపడమన్నారు. కేంద్రంలో తమ పార్టీనే అధికారంలో ఉందని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ గుర్తు చేశారు. నీ చిట్టా అంతా తమ చేతిలో ఉందన్నారు. నీ దిక్కుమాలిన చిల్లర గాళ్ళతో మాట్లాడిస్తే తాను వెనక్కి పోనంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ ఈటల ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ బ్యారేజీని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించారు. అయితే ఈ బ్యారేజీలోని పలు పిల్లర్లు 2023లో కుంగాయి. ఈ అంశం నాటి ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తన ప్రచారాస్త్రంగా మలుచుకుంది. 2024లో ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము అధికారంలోకి వస్తే.. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో ఈ బ్యారేజీ నిర్మాణంపై విచారణ జరిపిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. నంతరం ఈ అంశంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పీసీ ఘోష్ సారథ్యంలో విచారణ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ విచారణలో భాగంగా పలువురు ఉన్నతాధికారులతోపాటు సిబ్బందిని సైతం ప్రశ్నించింది. అలాగే పలువురు స్వచ్ఛందంగా ఈ విచారణకు హాజరై.. పలు విషయాలను జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కేబినెట్‌లో మంత్రులుగా వ్యవహరించిన హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జూన్ 5వ తేదీన కేసీఆర్, జూన్ 6వ తేదీన హరీశ్ రావు.. అలాగే జూన్ 9వ తేదీన ఈటల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని ఆ నోటీసుల్లో కమిషన్ స్పష్టం చేసింది. కేసీఆర్ కేబినెట్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ పని చేసిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం

- ఉరుములు,మెరుపులతో దంచికొట్టిన వాన
- లోతట్టు ప్రాంతాలు జలమయం..ట్రాఫిక్‌కు అంతరాయం
- తెలంగాణ జిల్లాల్లోనూ పలుచోట్ల భారీ వర్షం



**హైదరాబాద్, మే21 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా వర్షం పడింది. వర్షం ధాటికి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. మ్యాన్‌హోళ్లు పొంగిపోర్లు తుండటంతో జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొట్టింది. ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, నెల్లికుదురు, ఇనుగుర్తి, బయ్యారం, డోర్నకల్, మరిపెడ, నర్సంపేట, నర్సింహులపేటలో భారీ వర్షం కురుస్తోంది. సూర్యాపేట జిల్లాలోని నల్లబండగూడెం సమీపంలో ఓ చెట్టు కింద మేకల మందపై పిడుగు పడటంతో 39 మేకలు మృతిచెందాయి. అయితే మరో ఐదు రోజులు భారీ వర్షసూచన ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గురువారం కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురిసింది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

## పాలమూరు-రంగారెడ్డిలపై సిబిఐ విచారణ

- నాగం కేసును కొట్టివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, మే 21 (జనంసాక్షి) :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేయాలని మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. హైకోర్టు ఆదేశాలలో జోక్యం చేసుకోలేమని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ బివి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం బుధవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నాగం తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పెద్ద మోసం జరిగిందని, ప్రభుత్వ ఖజానాకు 2వేల 426 కోట్ల రూపాయల నష్టం జరిగిందని వాదించారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రకారం 65 శాతం పంపులు, మోటార్ల కోసం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులు చేయాలని, 35 శాతం సివిల్ వర్క్సుకు, మేఘాకు చెల్లింపులు చేయాలని ప్రశాంత్ భూషణ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కానీ.. అంతర్గత ఒప్పందం ప్రకారం బీహెచ్‌ఈఎల్‌కు చెల్లింపులను 65 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని, మేఘాకు 80 శాతం చెల్లింపులు జరిగాయని.. 65:35 నుంచి 20:80కు ఎలా మారిందని ప్రశాంత్ భూషణ్ పాయింట్ లేవనెత్తారు. ఇందులో భారీ ఎత్తున అవినీతి జరిగిందని సుప్రీంలో వాదనలు వినిపించారు. 'మేఘా' తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదించారు. తెలంగాణ హైకోర్టులో దీనికి సంబంధించిన 5 పిటిషన్లు కొట్టివేశారని, ఇందులో ఎలాంటి ఫ్రాడ్ జరగలేదని కోర్టు స్పష్టం చేసిందని సుప్రీం కోర్టుకు చెప్పారు. సీవీసీ కూడా ఇందులో ఏమి లేదని తేల్చిందని, ఎస్టిమేషన్ పెంచడాన్ని తప్పు పడుతున్నారని రోహిత్గీ వాదించారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతకు షాక్

- గాంధీభవన్‌లో ధర్నా చేసినందుకు నోటీసులు

**హైదరాబాద్, మే21 (జనంసాక్షి) :** తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్టానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడు తున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

## పాక్ హైకమిషన్ కార్యాలయంలో మరో అధికారిపై వేటు

- దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ శాఖ ఆదేశం

**న్యూఢిల్లీ, మే21 (జనంసాక్షి) :** గూఢచర్యానికి పాల్పడుతున్నారనే అభియోగంపై ఇటీవల దిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ కార్యాలయానికి చెందిన ఓ అధికారిని కేంద్రం బహిష్కరించింది. తాజాగా మరో అధికారపైనా వేటేసింది. మరో అధికారి తీరుపైనా భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ను దేశం నుంచి బహిష్కరించిన కేంద్రం.. 24గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని ఆదేశించింది. సదరు అధికారి తన హోదాకు తగినట్లుగా నడుచుకోనందువల్ల ఈ తరహా చర్యలు తీసుకున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఎనిమిది రోజుల వ్యవధిలో పాక్ హైకమిషన్‌లోని అధికారి బహిష్కరణకు గురికావడం ఇది రెండోసారి.

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సైనికపరమైన ఉద్రిక్తతలు తలెత్తి, సద్దుమణిగిన నేపథ్యంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. అయితే, సదరు అధికారిపై అభియోగాలు ఎలాంటివనేది మాత్రం విదేశీ వ్యవహారాల శాఖ నిర్దిష్టంగా పేర్కొనలేదు.

## ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతికి రథసారథి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి, మే 21 (జనంసాక్షి) :** పాఠశాల ప్రగతికి ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటి వారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 2వ విడత వేసవి శిక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజ మార్పులో విద్యావ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రధానోపాధ్యాయులు రథసారథి వంటి వారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేలా ఉపాధ్యాయులను సమన్వయం చేస్తారని, విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు ఉపాధ్యాయులకు 2వ విడత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుందని, ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులను అందించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాజంతో సత్సంబంధాలు కలిగి, విద్యార్థులకు విలువలు అందించి ఆచరించడం నేర్పిస్తారని, సమాజానికి దిక్సూచిగా వ్యవహరించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో అమలయ్యే అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణలో అందించే అంశాలను పాఠశాలలలో అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యారంగంపై మరింత పర్యవేక్షణ పెరుగుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించబడతాయని, వాటిని విజయవంతం చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇంచార్జ్ సమన్వయకర్త సత్యనారాయణమూర్తి, రిసోర్స్ పర్సన్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల, టి. ఎస్. ఆర్. ఎస్. ప్రిన్సిపాళ్ళు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, యు. ఆర్. ఎస్. ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతిలో పుణ్య స్నానాలు.. ముక్తీశ్వర ఆలయంలో పూజలు..

- పుష్కరాలకు తరలివస్తున్న భక్తులు..
- భక్తుల రాకతో పెరుగుతున్న ఆదరణ..





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.. ఏడోరోజైన బుధవారం కూడా భక్తులు అధికంగానే తరలివచ్చారు.. ఆలయ ప్రాంగణాలు భక్తులతో నిండి పోయాయి.. వాహనాలు భారీగానే తరలి వచ్చాయి.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతున్నారు.. పన్నెండేళ్లకోసారి జరిగే సరస్వతి పుష్కరాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి జరుగుతున్నాయి.. గతంలో కంటే ఈసారి పుస్కరాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడుతున్నాయి. ప్రతిరోజు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. సరస్వతి పుష్కరాల్లో భాగంగా ఏడో రోజు బుధవారం ఉదయం నుండే త్రివేణి సంగమ తీరానికి భక్తులు తరలివచ్చారు. సరస్వతి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. సరస్వతి అంతర్వాహిని నది పుష్కరాలను పురస్కరించుకుని భక్తులు భక్తి పారవశ్యంతో పులకించి పోయారు. త్రివేణి సంగమంలోని గంగమ్మ ఒడిలో జంగమయ్యను ఆరాధించారు. సైకత లింగాలను తయారు చేసుకున్న భక్తులు శివ నామస్మరణ చేస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు. నది తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించిన తరువాత నదీ తీరంలోనే సైకత లింగాలను తయారు చేసి శివుడిని ప్రత్యేకంగా పూజించే ఆనవాయితీని పాటించారు. అనంతరం త్రివేణి సంగమాన్ని పూజించి దీపారాధన చేసి గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తరువాత సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 17 అడుగుల ఏకాశిల సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామిని, శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్త జనం చేరుకోవడంతో త్రివేణి సంగమ తీరం బుధవారం భక్తులతో కళకళలాడింది.

**పగడ్బందీగా చేపడుతున్న చర్యలు..**

కాళేశ్వర క్షేత్రంలో అధికారులు పగడ్బందీ చర్యలను చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు. సిబ్బంది పనితీరును పరిశీలిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా, వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టారు. సరస్వతి ఘాట్, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. అదనంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం, త్రాగునీటి వసతి కల్పించడం వంటి పనులు చేపడుతూ భక్తులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలు మానుకోవాలి

- బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ రూరల్, మే 21(జనం సాక్షి) :** పాకిస్తాన్ పై జరిపిన పోరులో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలోగ్గిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ వర్ధంతి సభలో మాట్లాడడం సరికాదని,అసత్యపు ప్రచారాలు మానుకోవాలని బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో బుధవారం ఆయన మాట్లాడుతూ దేశ భద్రత,విదేశాంగ వ్యవహారాలకు సంబంధించిన విషయాల్లో ముఖ్యమంత్రి అలా మాట్లాడడం పద్ధతి కాదన్నారు. పాకిస్తాన్లోని ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం పలుమార్లు ధ్వంసం చేయడమే కాక,పాక్ ప్రేరేపిత టెర్రరిజాన్ని అంతమొందించేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ రాజీలేని పోరాటం చేస్తుంది అనడానికి ఇదొక నిదర్శనం అని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు భారత సైన్యం పాకిస్తాన్ పై తీవ్రస్థాయిలో, 2019లోనూ తాజాగా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన వుదంతాలను ముఖ్యమంత్రి మరిచిపోయారేమోనని ఆయన విమర్శించారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిళ్లకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గితే పాకిస్తాన్ పై భారత సైన్యం దాడులు జరిపేది కాదని ఆయన అన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. పాకిస్తాన్ పై భారత సైన్యం సాగిస్తున్న ఆపరేషన్ సిందూర్ కు అండగా నిలవాల్సిన కాంగ్రెస్ నేతలు అదేపనిగా భారత సైన్యాన్ని పలుచన చేసే వ్యాఖ్యలు మాట్లాడడం వారి దివాళకోరు రాజకీయాలకు నిదర్శనమని ఆయన అన్నారు. దేశభద్రత,విదేశాంగ వ్యవహారాల్లో రాజకీయం చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన చారిత్రక తప్పిదాలను మోడీ ప్రభుత్వం సరి చేస్తుందని అన్నారు.

## మాకు ఎవరి 'అణు'మతి అవసరం లేదు

- అమెరికా అభ్యంతరాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ స్పందన

ప్రధానంగా చర్చించారు. పౌర అవసరాలకు మాత్రమే అణుశుద్ధి కార్యక్రమాన్ని టెహ్రాన్ పరిమితం చేయాలని వాషింగ్టన్ పట్టుబడుతోంది. అణ్వాయుధాలు తయారు చేసే స్థాయిలో ఉండకూడదంటోంది. దీనిపైనే తాజాగా ఖమేనీ స్పందించారు. ఇక, తదుపరి చర్చలు ఎప్పుడు జరుగుతాయనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘై ఓ వార్తా సంస్థతో తెలిపారు.

## ఇరాన్ అణుకేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళిక

- అమెరికా ఇంటెలిజెన్స్

**టెల్ అవీవ్(జనంసాక్షి):** ఇరాన్ తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలోనే కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై దాడికి ఇజ్రాయెల్ ప్రణాళికలు చేస్తున్నట్లు తెలుస్తోంది. యూఎస్ ఇంటెలిజెన్స్ అధికారులు ఈ విషయాన్ని పసిగట్టినట్లు సమాచారం. ఈమేరకు పలు ఆంగ్ల మీడియాల్లో కథనాలు వెలువడుతున్నాయి. యూఎస్‌కు చెందిన అధికారులు ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసే అవకాశం ఉందని ఇటీవల తమకు సమాచారం అందిందని తెలిపారు. ఈ దాడులు జరిగితే దౌత్యపరమైన ఒప్పందం కుదుర్చుకోవాలనుకున్న ట్రంప్ ప్రయత్నాలకు ఆటంకం కలుగుతుందని వ్యాఖ్యానించారు. ఈ దాడులకు సంబంధించి ఇజ్రాయెల్ తుది నిర్ణయం తీసుకుందా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదని వెల్లడిరచారు. ఈ దాడుల ప్రణాళిక గురించి అటు ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి కార్యాలయం కానీ, వాషింగ్టన్‌లోని టెల్‌అవీవ్ రాయబారి కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు.ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకోవడానికి ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. దీనిపై ఇటీవల ఒమన్‌లో ఉన్నతస్థాయి చర్చలు కూడా జరిగాయి. ఈ చర్చలు నిర్మాణాత్మకంగా జరిగి ఫలవంతం అయ్యాయని చర్చల్లో పాల్గొన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ పేర్కొన్నారు. న్యూక్లియర్ డీల్ కుదరకపోతే సైనిక చర్యలకు దిగుతామంటూ ట్రంప్ హెచ్చరికలు కూడా చేశారు. ఈక్రమంలోనే ఇజ్రాయెల్ దాడులకు ప్రణాళికలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## సూట్‌కేసులో మహిళ మృతదేహం

**బెంగళూరు, మే21 (జనంసాక్షి) :** బెంగళూరు నగర శివార్లలో బుధవారం ఉదయం అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. నగర శివార్లలోని చందాపుర ప్రాంతంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఓ సూట్‌కేస్ అనుమానాస్పదంగా పడి ఉంది. ఆ సూట్‌కేస్‌లో ఓ మహిళ మృతదేహం ఉండడంతో అందరూ నివ్వెరపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బెంగళూరు నగర శివార్లలోని అనేకల్ తాలూకా పరిధిలోని చందాపుర రైల్వే బ్రిడ్జ్ సమీపంలో బుధవారం ఉదయం ఓ సూట్‌కేసును స్థానికులు గుర్తించారు. రైల్వే ట్రాక్ పక్కన పడి ఉన్న ఆ సూట్‌కేస్ కాస్తా అనుమానాస్పదంగా ఉండడంతో వెంటనే స్థానిక సూర్యానగర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. సూట్‌కేసును తెరిచి చూడగా, అందులో ఓ మహిళ మృతదేహం ఉండటంతో వారు నివ్వెరపోయారు.

# ఆ తీరుపై ఆర్కే నియమావళి అస్త్రం



భారతదేశ సౌధానికి కార్యనిర్వాహక వ్యవస్థ దృఢమైన పునాది. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్(ఫారిన్) ఐఆర్ఎస్(ఇన్ కమ్ టాక్స్) ఐఎఫ్ఎస్ (ఫారెస్ట్), ఐపీఎస్ (పోస్టల్)... ఇవన్నీ (ఏఐఎస్–ఆల్ ఇండియా సర్వీసెస్)అఖిల భారత సర్వీసుగా పరిగణిస్తారు. వీటిల్లో నేరుగా సగటు పౌరులతో అంతగా టచ్ లో ఉండనిది ఫారిన్ సర్వీస్. అలా అని అదేం తక్కువ కాదండోయ్. దాని ప్రాధాన్యం మన దేశానికి విదేశాలంత వైశాల్యం. వర్తమాన ఉదాహరణ మన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి. తన ఇంపార్టెన్స్ ఈమధ్య మనం చూశాం. ఆయన ఐఎఫ్ఎస్ ఆఫీసర్. అంతర్జాతీయ వ్యవహారాల్లో

ఐఎఫ్ఎస్ ల పాత్ర అంతాఇంతా కాదు సుమీ. ఇకపోతే తక్కిన వారంతా డైరెక్టుగా చిట్ట చివరి భారతీయుల నుంచి దేశ రాజధాని దాకా ప్రజా సంబంధాలు కలిగి ఉంటారు. అందుకే వీరిని సివిల్ సర్వీసెస్ అధికారులుగా పిలుస్తారు. వీళ్ళందరూ జనంతోపాటు పాలకులతో క్యాలెండర్ రోజులన్నీ సమీపంగా మెలుగుతారు. శాసన (అసెంబ్లీ, మండలి, పార్లమెంటు, రాజ్యసభ) వ్యవస్థ నిర్ణయాలను అమలు చేస్తారు, చేయిస్తారు. శాసనకర్తల టర్మ్ ప్రకారం ఐదేళ్లకోసారి ప్రజల ముందుకు రావాల్సిందే. ఓటు అడగాల్సిందే. మరి ఈ అఖిల భారత సర్వీసు వారు అలా కాదు. శాసనకర్తల వ్యవధితో పోల్చితే నిరాటంకంగా గరిష్టం ఏడింతలపైనే. అంటే, యూపీఎస్సీ ద్వారా ఒకసారి ఏఐఎస్ లో చేరితే, రిటైర్మెంట్ వరకూ కొనసాగుతారు. పైగా ఈమధ్య

పొడిగింపు భాగ్యమూ ఓ సంప్రదాయమైంది కూడా. ఇక్కడికి చాలు స్థూలంగా అఖిల భారత సర్వీసు సార్లు, మేడంలకు మన భారతదేశ ప్రజల్లో ఎంత గొప్ప స్థానముందో గ్రహించడానికి.

**వన్నె మసకబారే..**

అఖిల భారత సర్వీసుల్లో ముఖ్యంగా ఐఏఎస్, ఐపీఎస్ లను మనం అపురూపంగా ఆదరిస్తాం, గౌరవిస్తాము. ఎందుకంటే, జిల్లా రాష్ట్ర స్థాయిల్లో ప్రత్యక్షంగా అందుబాటులో ఉండే ఈ ఆఫీసర్లతోనే దైనందిన జీవితంలో ఎక్కువగా పని పడుతుంది కాబట్టి. పాలకులను కూడా వారే అధికంగా నిరంతరం అనుసరిస్తారు. పాలక పార్టీ (ప్రభుత్వం) విధాన నిర్ణయాలను కార్యరూపంలో ఉంచే ఆ మహానుభావులే పాలకులకు ఒకరకంగా కళ్ళు, చెవులు. అంతటి స్థానం సొంతమైన వారిలో అక్కడక్కడా చర్వితచరణంగా

గంభీరత సడలుతోంది. వన్నె తరుగుతోంది. పలుచనవడంలో మిగతా వ్యవస్థలతో పోటీ పడాలనే తలంపు వారికి ఉన్నా, లేకున్నా..అంతిమంగా ప్రజలకు మాత్రం ఆ భావన కలుగకుండా ఉండడం లేదు.

రకరకాల కోణాల్లో పాలకుల ప్రాపకం కోసం పరవశించిపోయే వారు కొందరైతే, ప్రజెంట్ పాలకులు నచ్చని వారి ఉనికి సరేసరి. అంటే, అత్యంత ప్రతిష్టాత్మకమైన, గౌరవప్రదమైన పోస్టులో రాగద్వేషాలకు, భావోద్వేగాలకు అతీతంగా, సమాజ హితమే ధ్యేయంగా మసలుకొనే ఆసక్తి కొరవడుతోంది. ఆ భావనల ఛట్రంతో హుందాతనం ప్రశ్నార్థకం అవుతోంది. కొందరు బహిరంగంగా, మరి కొందరు నాలుగు గోడల నడుమ తమ విన్యాసాలకు పోతున్నారు. దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంటి సీనియర్ తెలుగు రాజకీయ దిగ్గజాల పాలనలో పని చేసే వారు గంభీరంగానే కనిపిస్తారు. క్రమశిక్షణ వైఫైలా ఆవరించి ఉంటుంది. పాలక పార్టీ, పాలకులు మారడం నచ్చడం, నచ్చకపోవడం ఉండనే కూడదు. కడపటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాదాలను స్పృశించిన భావన కలిగించిన అదే ఐఏఎస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోకాలు కింది దాకా చేయి సాగదీయడం వల్ల మరోసారి ఇపుడు అఖిల భారత సర్వీసు ఆఫీసర్ల తీరు విస్మయం కలిగిస్తోంది. రేవంత్ రెడ్డితోనే ఉన్న డీసీఎం భట్టి విక్రమార్క కాలు వైపూ చేయి దించారని ఆ సన్నివేశాన్ని బట్టి అనిపిస్తోంది. డీసీఎం ఎక్కడ ఫీల్ అవుతారనుకున్నారో, ఏమో? పోయిన ప్రభుత్వంలో తానొక్కరే కాదు, ఇంకొందరు కలెక్టరేట్ల ప్రారంభోత్సవం వంటి ఈవెంట్లలో అలానే మెదిలారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞాపిక ఇచ్చేందుకు మామూలుగా ఇతరుల మాదిరే చొచ్చుకొచ్చినంత పన్జేసిన నాటి కలెక్టర్, ప్రస్తుత రాష్ట్ర స్థాయి ఆ అధికారి బాడీ మూమెంట్, ముఖ కవళికలు పరవశాన్ని ప్రతిబింబించాయి.

నిజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే తనను ఆ వేదికపై కెమెరాల వైపు సెట్ రైట్ చేసినట్లు అనిపించింది. దేశంలోనే అత్యున్నత చదువులు చదివిన అధికారుల్లో ఒకరైన సదరు ఆఫీసర్ కు ఎలా ఉండాలో తెలియదని మనం ఏమాత్రం అనుకోలేం. తన వెర్షన్, తన మనోభావాలు, సమర్థన ఏమైనా కావొచ్చు. సమాజానికి అందునా తన వర్గాల వారైన అట్టడుగు గిరిజనులకు (చెంచులకూ) ఇందిర సౌర గిరి జల వికాసం ఒనగూర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల తనలో ఆటోమేటిగ్గా ఉప్పొంగిన కృతజ్ఞత అవొచ్చు. కేసీఆర్ వయసులో పెద్ద వారు. తెలంగాణ సాధకులు. దక్షిణ భారతదేశంలో సీనియర్ పొలిటీషియన్. రేవంత్ రెడ్డి చాలా చురుకైన యువ ముఖ్యమంత్రి. ఇలాంటి కోణాలూ తన వినయానికి ప్రేరణ అయి ఉండొచ్చు. కానీ చూసేందుకు ఎబ్బెట్టుగానూ, సమాజానికి తప్పుడు సంకేతం. సదరు ఐఏఎస్ ల మాదిరి ఐపీఎస్ లు మెదలడం లేదు. ఇక్కడికి నయం.

**ఈ పని ఆనాడే చేసి ఉండాల్సింది**

బ్యూరోక్రాట్లు పాలకుల పాదాల వైపు చూడడం కేసీఆర్ పాలనలోనే బాగా రివాజు అయింది. అప్పుడే ప్రభుత్వం (ప్రధాన కార్యదర్శి – సీఎస్)లో తగిన చలనం వచ్చి ఉంటే, నాగర్ కర్నూల్ జిల్లాలో పునరావృతం అయ్యేది కాదు. రూల్స్ ఎపుడూ ఉంటాయి. సందర్భం, సమయం, అవసరం, తీవ్రత వంటి స్థితిగతుల మేరకు వాటిని అప్లయ్ చేయడంలోనే ఉంటుంది అసలైన పనితనం.

**ప్రస్తుత సీఎస్**

కె.రామకృష్ణారావు ఇపుడు అదే పని చేశారు. అఖిల భారత సర్వీసు ప్రవర్తనా నియమావళి 1968లోని రూల్ 3(1), తెలంగాణ సివిల్ సర్వీసెస్ (కాండాక్ట్) రూల్స్–1964లోని రూల్ 3ను అనుసరించి అంతర్గత ఉత్తర్వులు జారీ చేశారని ప్రసార సాధనాలు, దినపత్రికల్లో కథనాలు వచ్చాయి. ఆ నియమావళి గురించి మనకు అంతగా తెలిసి ఉండాలని ఏమీ లేదు. కానీ అఖిల భారత సర్వీసుల వారికి కంపల్సరీ శిక్షణలోనే తెలుస్తాయి. వాటిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గుర్తు చేయాల్సిన అవసరం ఏర్పడింది. నియమావళి అస్త్రాన్ని సంధించిన సీఎస్ ఆర్కే గారి కచ్చితమైన ఆజ్ఞాపనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహం, మౌఖిక ఆమోదమూ ఉండొచ్చు. అంటే, ప్రభుత్వంగా సీఎస్, పాలనాధిపతిగా ముఖ్యమంత్రి అత్యంత హుందాగా ఉండేందుకే కట్టుబడినట్టు విదితం అవుతోంది. ఇంటర్నల్‌గా వెలువడిన ఆర్డర్స్ మన తెలంగాణ, పొరుగు ఏపీ సహా మొత్తం కడమ రాష్ట్రాలనూ అప్రమత్తం చేసేవిగా చూడొచ్చు. ఒక బ్యూరోక్రాట్ పొలిటీషియన్ కావొచ్చు. ఒక పొలిటీషియన్ మాత్రం అఖిల భారత సర్వీసు అధికారి కాలేరు. అలా కావాలనే తాపత్రయం ఎవరికైనా ఉన్నా, తగిన అర్హతలు అనివార్యం. ఈ వెసులుబాటుతో రాజకీయ నేతలవుతున్న ఆఫీసర్లను చూస్తూనే ఉన్నాం.

**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు
హైదరాబాద్
9440850384

# మూల ద్రావిడ భాషల తొలి బిడ్డ తెలుగు

తెలుగు భాష గురించి పరిశోధించినవారు రెండు వర్గాలుగా విభజించబడ్డారు. మొదటి వర్గంలో సంప్రదాయ కవులు, పండితులు, వ్యాకరణకారులు, నిఘంటు కర్తలు ఉన్నారు. వీరు శతాబ్దాలుగా తెలుగు సహా అన్ని భాషలు సంస్కృతం నుంచి ఉద్భవించాయని నమ్మారు. సంప్రదాయ విద్యను అభ్యసించిన ఆధునికులు కూడా ఈ అభిప్రాయాన్ని సమర్థించారు. చిలుకూరు నారాయణరావు వంటి సంప్రదాయ పండితులు ఈ వాదనను బలపరిచేందుకు విస్తృత పరిశోధన చేశారు. రెండవ వర్గంలో విదేశీ పరిశోధకులు మరియు వారి మార్గంలో నడిచిన ఆధునిక తెలుగు పరిశోధకులు ఉన్నారు. వీరు తెలుగు సంస్కృతం నుంచి ఉద్భవించలేదని, స్వతంత్ర ద్రావిడ భాషా కుటుంబానికి చెందినదని నొక్కి చెప్పారు. ఈ వర్గంలో ఎల్లిస్, కాంబెల్, కాల్డ్వెల్, గ్రీయర్సన్, ఎమెనో, బరో, ట్రాట్మన్ వంటి విదేశీయులతో పాటు గంటి జోగి సోమయాజి, బద్రిరాజు కృష్ణమూర్తి, దొణప్ప, చేకూరి రామారావు, పేరి భాస్కరరావు, కోరాడ రామకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, వజ్జల వంటి దేశీయ పండితులు ఉన్నారు. ఈ రెండవ వర్గంలోని చాలామంది సంస్కృతాంధ్రాలను సంప్రదాయ పద్ధతిలో చదవక, గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, సాంకేతిక శాస్త్రాలలో పట్టభద్రులై, తర్వాత తెలుగు ఆచార్యులుగా మారారు. ఈ వర్గంలో ఇటీవల చేరిన వారు ఆచార్య వెంకటేశ్వర్లు. మైసూరు మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాజనీతి, పౌర పరిపాలన శాస్త్రాలలో ఆచార్యునిగా పనిచేసిన వెంకటేశ్వర్లు, తెలుగు అధ్యయనంలో అధికారికంగా పాల్గొనకపోయినా, తమ గ్రంథం లి%జశీశ్రీశీఅఱఞశ్రీఱంఎ, ాతీఱవఅ్ఞశ్రీఱంఎ ఞఅ్‌ ్ట్రవ ఔతీఱఙఱఅఱఞఅ ఛఞఅస్త్రఞఞస్త్రవం%లిలో నూతన ప్రతిపాదనలతో దేశవిదేశాల్లోని తెలుగు భాషా ప్రేమికులను ఆకర్షించారు. ఈ గ్రంథంలో ఆయన చేసిన వాదనలను ఇప్పటివరకు ఎవరూ ఖండించలేదు.

**ఫ్రాన్సిస్ వైట్ ఎల్లిస్ (1777-1819)**

బ్రిటిష్ వలస పాలకులు భారతీయ భాషల అధ్యయనానికి ప్రాధాన్యతనిచ్చారు, దీని ఫలితంగా దక్షిణ భారత భాషల పరిశోధనకు కొత్త ఊపు వచ్చింది. ఎల్లిస్, దక్షిణ భాషలలో శిక్షణ కోసం పోర్టు సెయింట్ జార్జి కళాశాలను స్థాపించాడు, దీనికి అలెగ్జాండర్ డన్కన్ కాంబెల్ కార్యదర్శిగా పనిచేశాడు. ఈ కళాశాలలో వేదం పట్టాభిరామశాస్త్రి, మామిడి వెంకయ్య సహకారంతో ఎల్లిస్, కాంబెల్ తెలుగు భాషను పరిశోధించారు. పట్టాభిరామశాస్త్రి రచించిన లిఆంధ్ర ధాతుమాలలి మరియు వెంకయ్య సిద్ధం చేసిన లిఆంధ్ర దీపికలి ఈ పరిశోధనకు మూలాధారాలుగా నిలిచాయి. 1816లో ద్రావిడ భాషా కుటుంబ ఆవిష్కరణకు ఈ గ్రంథాలు కీలకమయ్యాయి. ఈ పరిశోధనలో పాశ్చాత్య, దేశీయ పండితుల సంయుక్త కృషి ఒక నూతన భాషా శాస్త్ర విజ్ఞానానికి నాంది పలికింది. లిఆంధ్ర దీపికలి ద్వారా మామిడి వెంకయ్య ద్రావిడ భాషా శాస్త్ర ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు.

**ద్రావిడ భాషల స్వతంత్రత**

ఎల్లిస్ మొదటిసారిగా ద్రావిడ భాషలు సంస్కృతం నుంచి ఉద్భవించలేదని, అవి స్వతంత్ర భాషా కుటుంబానికి చెందినవని ప్రతిపాదించాడు. కాల్డ్వెల్ తన లిద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణంలి (1856) గ్రంథంలో ఈ వాదనను ధృవీకరించాడు, అయితే తదుపరి ముద్రణలో దీనిని ప్రస్తావించ లేదు. కాంబెల్ రాసిన తెలుగు వ్యాకరణ గ్రంథానికి ఎల్లిస్ రాసిన పీఠికలో ద్రావిడ భాషల స్వతంత్రతను స్థాపించాడు. సంస్కృత, తెలుగు ధాతువులను తులనాత్మకంగా పరిశీలించి, వాటి మధ్య భేదాలను చూపాడు. తమిళ, కన్నడ, తెలుగు ధాతువులను పట్టికలుగా సమాంతరంగా ప్రదర్శించి, తెలుగు ధాతువులు స్వతంత్రంగా, విలక్షణంగా ఉండడం దాని ప్రాచీనతకు నిదర్శనమని నిరూపించాడు.

**ఆచార్య వెంకటేశ్వర్లు పరిశోధన**

సివిల్ సర్వీస్ పరీక్షల చరిత్రను అధ్యయనం చేసేందుకు చెన్నైలోని పురాతన సమాచార సంరక్షణ కేంద్రానికి వెళ్లిన వెంకటేశ్వర్లు, అక్కడ తెలుగు భాష చరిత్రపై ఆసక్తి పెంచుకున్నారు. థామస్ ఆర్. ట్రాట్మన్‌తో కలిసి ఎల్లిస్ రాసిన పీఠికను చదివి, తెలుగు సంస్కృత జన్యం కాదని, స్వతంత్ర ధాతుమూలాలతో కూడిన భాషగా నిరూపించేందుకు పరిశ్రమించారు. దక్షిణ భారత సంస్కృతి, నాగరికత, భాషల స్వతంత్ర లక్షణాలను వెల్లడిస్తూ, ఈ పరిశోధనలు విద్వాంసుల స్పర్ధల కారణంగా మరుగునపడ్డాయని ఆయన గుర్తించారు. సిపి బ్రౌన్, కాంబెల్ మధ్య స్పర్ధ కారణంగా కాంబెల్ రచనలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, బ్రౌన్ పాండిత్యాన్ని ప్రశంసిస్తూనే ఈ లోపాన్ని ఎత్తి చూపారు. వెంకటేశ్వర్లు తమ గ్రంథంలో తెలుగు ఆంధ్ర ప్రజల భాషగా, చారిత్రక యుగానికి 1500 సంవత్సరాల ముందు నుంచి ఉనికిలో ఉన్న ప్రాచీన ద్రావిడ భాషగా నిరూపించారు. ఇది మూల ద్రావిడ భాష నుంచి విడిపోయిన స్వతంత్ర మాండలికమని, బహుభాషా సమ్మిశ్రణల మధ్య అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. తెలుగు ఆంధ్ర ప్రజల సాంస్కృతిక, సామాజిక సమైక్య శక్తిగా ఎదిగిందని, తమిళం ప్రాచీనతను ఒప్పుకునే ద్రావిడ భాషా పరిశోధకుల వాదనను ఆయన సమర్థించలేదు. తెలుగు వ్యాకరణ, నిఘంటు చరిత్ర పురాతనమైనదని, దీనిని తక్కువ చేసి చూపే అభిప్రాయాలను వ్యతిరేకించారు.

**తొలి దశ పరిశోధనలో లోపాలు**

ఎల్లిస్, కాంబెల్, పట్టాభిరామశాస్త్రి, మామిడి వెంకయ్యలు తొలి దశలో తెలుగు భాష ప్రత్యేక లక్షణాలను గుర్తించగా, బద్రిరాజు కృష్ణమూర్తి, చేకూరి రామారావు, భూదరాజు రాధాకృష్ణ వంటి ఆధునిక పరిశోధకులు ఈ అంశాలపై తగిన శ్రద్ధ చూపకపోవడమే కాక, కొన్ని పొరపాట్లు చేశారని వెంకటేశ్వర్లు అభిప్రాయపడ్డారు. ఎల్లిస్ బృందం స్థాపించిన తెలుగు భాష ప్రత్యేకతను నూతన కోణంలో, బలమైన సాక్ష్యాధారాలతో ఆచార్య వెంకటేశ్వర్లు రుజువు చేశారు. ఆరు ప్రకరణాలతో కూడిన Colonialism, Orientalism and the Dravidian Languages గ్రంథం ద్వారా, తెలుగు భాష చరిత్ర, ఆంధ్ర ప్రజల సామాజిక–ఆర్థిక–రాజకీయ వికాసంలో దాని పాత్రను కొత్త కోణంలో వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాలు సమర్థంగా ఖండించబడనంతవరకు శిరోధార్యమైనవిగా నిలుస్తాయి.

రచయిత: నరసింహమూర్తి

## నేటి నా హృదయారాటం



అందాలున్నాయి ఆనందపరచటంలా
తియ్యదనాలున్నాయి నోటికిచేరటంలా
సౌరభాలున్నాయి నాసికనుచేరటంలా
తేనేపదాలున్నాయి చెవులకందటంలా
సమయమున్నది విషయంతోచటంలా
సందర్భమున్నది వెలువడటంలా
ప్రేమయున్నది పంచుకోలేకపోతున్నా
భ్రమయున్నది బయటపడలేకపోతున్నా
ఆకాశమున్నది అందటంలా
మబ్బులున్నాయి వర్షించటంలా
మదియున్నది ముచ్చటపడటంలా
హృదియున్నది పొంగిపొరలటంలా
పువ్వులున్నాయి ప్రోత్సాహపరచటంలా
వన్నెలున్నాయి ఆకర్షించటంలా
ఆశలున్నాయి తీరటంలా
ఆలోచనలున్నాయి అక్షరాలుకావటంలా
కలమున్నది కదలటంలా
కాగితమున్నది నిండటంలా
వ్రాయాలనియున్నది రాతలుగా మారటంలా
భావాలున్నాయి బహిర్గతము కావటంలా


గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

## జై జవాన్.!
## జై కిసాన్..!!
## జై భారత్!!!

ఉగ్రవాదం నశించాలి!
తీవ్రవాదం అంతమవ్వాలి..!!
శాంతిని నెలకొల్పాలి!!!!
మాట్లాడుదాం
నోరు విప్పి
గొంతెత్తి!
దేశం గురించి!!
ద్వేషాన్ని నింపుకున్న
మతతత్వవాదుల గురించి...!
పుల్వామా నుండి
పహల్గం దాకా!
కాశ్మీర్ నుండి
కన్యాకుమారి దాకా.!!
మణిపూర్ నుండి
హర్యానా దాకా.!
అలాగే మధ్య భారతన
జరుగుతున్న అంతర్గత యుద్ధం
అపరేషన్ కగార్ గురించి
కూడా మాట్లాడుదాం..!!
అడవి బిడ్డలై
అన్నం ముద్దలై
దేశ సంపదై
జీవిస్తున్న ఆదివాసులపై -
ఆదివాసీల గురించి
పోరాడుతున్న మావోయిస్టుల
పై మధ్య భారతన ఆపరేషన్
కగార్ పేరిట జరుగుతున్న
మారణహోమం గురించి....!
ఆపరేషన్ కగార్ ఆపివేయాలి.!
మావోయిస్టుతో చర్చలు
జరపాలి..!!
ఉగ్రవాదం నశించాలి.!
దేశ భద్రతను కాపాడాలి..!!
ఐక్యరాజ్య సమితిలో
ఉగ్రవాదులకి సహకరించే
దేశాల పై ఆంక్షలు
విధించాలి%!
%సైన్యానికి ప్రత్యేక ఏర్పాట్లు
చేయాలి.!!
దేశంలో శాంతిని
నెలకొల్పాలి..!
పెహల్గం ఘటనలో ఉగ్రవాదుల
చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన
కుటుంబాలకి ప్రభుత్వాలు
భరోసాను అందించాలి..!!
జై భారత్
జై హింద్
జై జవాన్
జై కిసాన్

పోకల సాయికుమార్ పటేల్

# ప్రాచీన జాతులు ఎదగడానికి సమయం పడుతుంది



మహిళలు మారకుండా సమాజం మారదు సంస్కృతి మారదు ఇంటిలో వంట మారితేనే సంస్కృతి మారుతుంది."

అన్నీ కళ్ల ఎదుట కనిపించినా ప్రాచీన జాతులు అవగాహన పెంచుకొని జీవితంలో భాగంగా మార్చుకోవడానికి సమయం పడుతుంది. అవగాహన పెంటుకున్నాక సంస్కృతిగా మలుచు కోవడానికి యమయం పడుతుంది. అందరిలో ఉన్నా ఆ సంస్కృతికి అంతచ్చేతనలో మార్పు రావడానికి, మలుపు తిరిగి స్థిర పడడానికి సమయం పడుతుంది. ఇది దీర్ఘకాలికంగా సాగే ప్రక్రియ. నిరంతరం నిత్యం సమాజంలో సామూహికంగా ఆచరణలో ఉన్నపుడే అంతచ్చేతనలో చేరి స్థిర పడడం జరుగుతుంది. సామాజిక సంస్కృతి నాగరికతలు కుటుంబ సంస్కృతిలో భాగమై అంతచ్చేతనలో స్థిరపడి పడినపుడు ప్రాచీన జాతులు ఆధునిక జాతులుగా ఎదగడం పూర్తయినట్టు! ఇంటి వంటలో, ఇంటిలో, మహిళలలో సమూలమైన మార్పులు వచ్చినపుడు ఇది సాధ్యం.

ఉదాహరణలు చెప్పకుండా దీన్ని అర్థం చేసుకోవడం కష్టం. కొన్ని ఉదాహరణలు చూస్తే మార్పులు మలుపులు తీసుకొని వేగం గా ఎదగడం సులభమవుతుంది. మా నాన్న 1955 లో చనిపోయాడు. ఆయన ఫోటో లేదు. లేదా అంటే ఉంది. దాన్ని కాపాడుకోలేదు. బొంబాయిలో బట్టల మిల్లు కార్మికుడుగా పని చేస్తున్నపుడు కోటు వేసుకొని ఐదుగురు కలిసి దిగిన గ్రూపు ఫోటో ఇంటిలో వుండేది. నాన్న చని పోయాక అమ్మ ఆ గ్రూపు ఫోటోలోంచి నాన్న ఫోటోను ఎన్లార్జ్ చేయించి ఫ్రేం కట్టించింది. ఆయా పండుగల్లో, వర్ధంతుల సందర్భంగా తుడిచి శుభ్రం పరిచి బొట్టు పెట్టు దండం రెట్టే వాల్లం. ప్రత్యేక వంటలు ఫోటో ముందు పెట్టి మొక్కినంకనే తినే వాల్లం. అయినా ఫోటోలు తీసుకోవడం, ఫోటోలు తీయించుకోవడం మా జీవితంలో సంస్కృతిలో, అంతచ్చేతనలో భాగం కాలేదు. అమ్మ మేము పిల్లలం కలిసి, మనుమలు కొడుకులు , కోడండ్లు కలిసి ఒక్క ఫోటో అయినా దిగి లేదు లేదు. అలా ఫోటో దిగాలనే ఆలోచనే రాలేదు. అంతెందుకు వికాసంలో వున్నపుడు విరసం సీనియర్లతో ఫోటో దిగాలి. దాచుకోవాలి అనే ఆలోచనే రాలేదు. ఫోటోలు దిగి అలవాటు లేక కాదు. ఫోటోలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి. కాపాడుకోవాలి అనే సంస్కృతి జీవితంలో, అంతచ్చేతనలో భాగం కాలేదు. ఎన్నో దశాబ్దాలుగా కలిసి వుంటున్న బంధు మిత్రులతో గ్రూపు ఫోటోలు దిగలేదు. అలా ఫోటోలు దిగాలనే ఆలోటన కలగక పోవడం జీవన విధానం లో సంస్కృతి లో భాగం కాకపోవడాన్ని తెలుపుతుంది.

మరోవైపు గ్రూపు ఫోటోలు సంస్కృతి కొనసాగుతున్నది. హైస్కూలులో 1967 లో తరగతి వారీగా గ్రూపు ఫోటోలు తీయించారు. చాలా ఓ కాపీ ఇచ్చారు. అలాగే ఉద్యోగ పర్వం లో అధికారుల బదిలీ లలో 1978 నుండి వీడ్కోలు గ్రూప్ ఫోటోలు దిగడం జరుగుతున్నది. అలాగే మేము బదిలీ అయినపుడు, విద్యార్థులతో మద్రాసు దాకా విజ్ఞాన యాత్రలు వెళ్లి నప్పుడు ఫోటోలు దిగడం జరిగింది. అయినా 1992 అమ్మ బతికున్నంత కాలం మేము ఒక్క గ్రూపు ఫోటో అయినా దిగి లేదు. గాంధీజీ, అంబేద్కర్, మార్క్స్ ఎంగెల్స్ లెనిన్ స్టాలిన్ మావోల చిన్నప్పటి ఫోటోలు కూడా పుస్తకాల్లో చూసి ఆశ్చర్యం కలిగేది. ఆ కాలం అంత చిన్నపుడు ఫోటోలు తీయించాలని ఆలోచన ఎలా కలిగింది అనిపించేది. వాల్లకు ఆ ఆలోచహ కలగడం ఫోటోలు తీయించడం వాల్లు సంస్కృతిలో అంతచ్చేతన లో భాగం గా మారింది. మా బంధు మిత్రులతో గాని, సామాజిక, రాజకీయ ఉద్యమాల మిత్రులతో గాని గ్రూపు ఫోటోలు దిగాలనే ఆలోచనే రాలేదు. ఆ ఆలోచన అంతచ్చేతనలో సంస్కృతిలో భాగం కాలేకపోవడమే ఫోటోలు దిగ లేక పోవడానికి కారణం.

ఇంకొక ఉదాహరణ చూద్దాము. 15 ఆగస్టు, 26 జనవరి జాతీయ పండుగల సందర్భంగా స్కూలు పిల్లలు ఉదయాన్నే స్నానం చేసి చక్కని బట్టలు వేసుకొని స్కూలుకు చేరి అందరు కలిసి ఊరేగింపు తీసే వాల్లం. నినాదాలిచ్చేవాల్లం. ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేవాల్లం. స్కూల్లో స్వీట్‌లు పంచేవారు. హాస్టల్లో స్వీట్లు పంచి ప్రత్యేక వంటకాలు చేయించే వాస్తవం. అయినా ఈ పండుగల్లో ఇంట్లో కుటుంబం లో ప్రత్యేక వంటకాలు, పండుగ వాతావరణం వుండేది కాదు. ఆ పండుగలు సామాజిక, సామూహిక పండుగ గానే కొనసాగుతున్నాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, మంచి రాజ్యాంగం ఏర్పడిందని, మనందరికి ఓటు హక్కు వచ్చిందని కుటుంబం లో పండుగలు చేసుకోవడం, కొత్త బట్టలు కుట్టించి కోవడం గాని జరగడం లేదు. మన సంస్కృతిలో అంతచ్చేతనలో స్వాతంత్ర్యం, గణతంత్రం. ఓటు హక్కు ప్రజాస్వామ్యం భాగం కాలేదు. ఉగాది, రాఖీ పండుగ, బోనాలు, దసరా , దీపావళి, శ్రీరామ నవమి, శ్రీకృష్ణ జయంతి, వినాయక చవితి కుటుంబ సంస్కృతి లో గొప్ప పండుగలుగా కొనసాగుతున్నాయి . వీటి వలెనే 15 ఆగస్టు, 26 వ జనవరి, అంబేద్కర్ జయంతి, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, జయంతి వర్ధంతులను ఇంటిలో కుటుంబ పండుగలుగా జరుపుతున్నప్పుడు అవి జీవితంలో సంస్కృతిలో, అంతచ్చేతనలో, భాగమవుతాయి. ప్రాచీన జాతులు ఇలా ఆధునిక జాతులుగా జీవనశైలి కి మలుపు తిరిగినప్పుడు సమాజం ఆధునిక సమాజం గా ఎదిగినట్టు!


కౌన్ బనేగా కరోడ్ పతిలో ఒకాయన అయిదు కోట్లు గెలుచుకున్నాడు.అయిదారేళ్ల తరువాత బికారి అయ్యాడు. విదేశాల్లో కూడా ఇలాగే జరిగింది. జీవనశైలి సంస్కృతి మారకపోవడమే కారణమని చాలాగ్ంథాలు తేల్చి చెప్పాయి. ఒక ఆటోతో పొదుపుతో ప్రతితో రెండు లారీలు కొన్నవారున్నారు. మంచి కార్ టాక్సీ నడిపి బికారులైన వారున్నారు. మార్వాడా, గుజరాతీల, వైశ్యుల జీవనశైలి సంస్కృతి అంతశ్చేతన కుటుంబ సంస్కృతి వారిని వ్యాపార వేత్తలుగా, పారిశ్రామిక వేత్తలుగా తరతరాలుగా నిలబెతున్నది.

కొందరికి పని చెప్పడం వచ్చు. కొందరికి చెప్పిన పని చేయడం వచ్చు. కొందరికి పని తీసుకోవడం వచ్చు. పని చెప్పడం కన్నా పని తీసుకోవడం గొప్ప నైపుణ్యం. కొందరు గొప్పగా విమర్శించగలరు. ప్రశంస కన్నా, విమర్శ కన్నా సమీకరించడం గొప్ప నైపుణ్యం. మగనాలికి పని చెప్పడం వచ్చు. మహిళలకు పని తీసుకోవడం వచ్చు. సంస్కృతి నిర్మాత మహిళ, మాతృమూర్తి. మహిళ మారకుండా సమాజం మారదు. సంస్కృతి మారదు. అన్నిటా మహిళలను సమీకరించి ముందుకు నడిపేవారే సమాజ నిర్మాతలు, సంస్కృతి నిర్మాతలు.

14 ఏప్రిల్ అంబేద్కర్ జయంతి రోజున వినాయక చవితి దసరా దీపావళి వలె పొద్దున్నే స్నానం చేసి కొత్తబట్టలు వేసుకోవడం, ఇంట్లో ప్రత్యేక పంటలు చేసుకోవడం, బంధుమిత్రులను భోజనానికి పిలుచుకోవడం చూసినపుడు నాకు మొదట్లో ఆశ్చర్యం కలిగింది. అది మన జీవితంలో సంస్కృతిలో, అంతచ్చేతనలో స్థిర పడిన విషయం తెలుపుతుంది. ఇలా 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవం, 26 జనవరి గణతంత్ర దినోత్సవం ఇంటింటా పండుగలుగా జరుపుకుని కొత్త బట్టలు ప్రత్యేక వంటకాలు ఆటపాటలతో ఆనందంగా గడిపినపుడే ప్రాచీన జాతులుగా వున్న మనం మన సమాజం యఆధునిక జాతులుగా జీవనశైలి మలుపు తీసుకున్నట్లు! అంతదాకా బయటి ప్రపంచంలో ఆధునికంగా కనపడినా ఆచరణలో అంతచ్చేతనలో జీవనశైలి లో ప్రాచీన జాతులుగా, ప్రాచీన కులాల వారీ సంస్కృతి లోనే కొనసాగుతున్నారని అర్థం. కనక అభివృద్ధి అవకాశాలు, ఆశలు ఆశయాలు, ప్రాచీన జాతుల. ప్రాచీన కులాల కుల వృత్తి పరిమితి ననుసరించి సాగుతాయి. పర్యవసానంగా వర్ణ వ్యవస్థ కులవ్యవస్థ యధావిధిగా కొనసాగుతుంది. నిచ్చెన ఎక్కుతున్నప్పుడు కింది మెట్టు వదిలి పై మెట్టు ఎక్కినట్టే ఇది సాగుతుంది. గతంలోని ఆనవాలుగా ప్రాచీన జాతులు కులాలు వారి సంస్కృతి మ్యూజియంలో వలె పండుగల రూపంలోనూ కొనసాగుతుంది. అది ప్రాచీన జాతులు కులాలు తమ ఉనికిని తెలిపేదానికి కాపాడుకుంటారు. నేడు పిల్లల బర్త్ డే పండుగలు, మ్యారేజ్ డే పండుగలు, అన్నా చెల్లెల్ల రాఖీలు, కుటుంబ పండుగలుగా మారాయి. ఇలాగే జాతీయ పండుగలు, జాతీయ నాయకుల పండుగలు మన ఇంటి పండుగలుగా, కుటుంబ పండుగలుగా మార్చుకోవ డం అవసరం. అపుజే ప్రాచీన జాతులు కులాలు ఆధునిక సమాజంలో సాధికారత సాధిస్తారు. మహిళలను మార్చుకున్నపు డే, మహిళలు మారినవుడే కుటుంబ సంసహ మారుతుంది, మలుపు తిరుగుతుందని ప్రత్యేకంగా తెప్ప నవసరం లేదు. కనక మార్పు అనేది మహిళల నుండే మొదలు కావాలి. ఇంటి వంటలు ఊరికే మార ్. వంటగదిలోకి ఇతర కులాలవారు ప్రవేశించి పరస్పరం తెలుపుకోవడం మార్చుకో వడం జరిగినపుడా సాధ్యం. అందుకు మా ఇంటికి రండి మీరే వంట చేసి తినండి. మాకింత పెట్టండి. మీ ఇంటికి వస్తాం. మీకు వంట చేసి పెడ్తాం. మేము కాస్త తింటాం. ఇలా మన వంటలు పరస్పరం తెలుసుకుందాం. మార్చుకుం దాం అనేది ఒక ఉద్యమగా విస్తరించ డం అవసరం. ఇలా ప్రచీన జాతులు తెగలు ఎదగడా నికి ఎంత సమయం పడుతుందంటే మహిళలలో ఈ మార్పు లు ఎంత కాలంలో జరుగుతాయో అంతకాలం !



బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త
8331966987



## హెచ్చు - తగ్గు..!!

బడుగు జీవన సంద్రంలో
అలలకు కూడా హెచ్చుతగ్గులుంటాయి
ఎగసిపడుతున్న ప్రతి కెరటం
అలజడిగా వున్న సంద్రంలోకే వెళుతుంది
తీరం తాకిన నీటి ఉరవడిలో
ఎన్నెన్నో ఒడిదుడుకుల గందరగోళాలు

తుఫాను ముందు
సముద్రమెంత నిశ్శబ్ధంగా వుంటుందో
సగటు జీవితంలో కూడా
అగచాట్లుకు ముందు మౌనం వుంటుంది
తెడ్డు కదిపితేగానీ పడవ కదలదు
రెక్కాడితే గానీ బతుకు బండి సాగదు
తిమింగలాలు వున్న సంద్రంలో
చేపలెంత జాగ్రత్తగా మెలగాలో
బకాసురులు వున్న ఈ సమాజంలో
బడుగు అడుగుల్ని ఆచి తూచి కదపాలి

కష్టాల బ్రతుకుకు తుఫాను కదలికలకు
ఎంత అవినాభావ సంబంధమో
పెద్ద పెద్ద ఓడల కదలికల ముందు
చిన్న చిన్న నావల ప్రయాణం అణువంత
ఎత్తుపల్లాల చితికిన జీవనాల సంద్రంలో
స్థిరత్వం లేని నీటి కదలికలే ప్రతీకలు
ఎంత లోతుకు వెళ్ళినా ఒకటే గమ్యం
ఎంత ఎగసి పడినా ఒక్కటే తీరం
ఉప్పు కన్నీటి కాలువలన్నీ
సగటు సముద్రంలోకే వెళతాయి

- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636

# చెడుగా ప్రవర్తించే వారిపై నిఘా విభాగం దృష్టి

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- భావి సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు
- పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కారం నేర్పించాలి
- బాల్య వివాహాల నిర్మూలన అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పీ



**వనపర్తి బ్యూరో మే 21 (జనంసాక్షి)** : భావి సమాజ నిర్మాతలు నేటి ఉపాధ్యాయులని, ఉపాధ్యాయులలో అనంతమైన శక్తి దాగి ఉంది విద్యార్థులకు బోధించి శక్తివంతులుగా తీర్చిదిద్దాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా రెండవ రోజు బుధవారం ఏ హెచ్ టి యు, సఖి, భరోస వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు డ్రగ్స్, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, గురించి అవగాహన కల్పించి విద్యార్థులకు బోధించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తరగతి గదిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులను తయారు చేసే నిర్మాతలు గురువులని పేర్కొన్నారు. సమాజంలో విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని , వారికి స్పష్టమైన దిశ, దశను నిర్దేశించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులపై ఉందని తెలియజేశారు.ఒకనాటి పిల్లల బాల్యం నేటి పిల్లల బాల్యంలో చాలా వ్యత్యాసం ఉందని ఆయన చెప్పారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రధానంగా క్రమశిక్షణతో పాటు సంస్కారాన్ని నేర్పాలని కోరారు. తల్లిదండ్రులు గురువులు తోటి సమాజాన్ని గౌరవించే విధానం చిన్నప్పటి నుంచే పిల్లల్లో అలవడాలని అన్నారు. అంతేకాక బాల్య వివాహాలు, నిరక్షరాస్యత డ్రగ్స్ , సైబర్ నేరాలు, చెడువ్యసనాలపై తల్లిదండ్రుల సమావేశం రోజున పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తే షి టీం నిఘా వ్యవస్థ ఎప్పుడూ గమనిస్తూ ఉంటుందని, ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసే విషయాలను తెలియజెప్పాలని ఎస్పీ వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థుల గుండెల్లో ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అందుకు ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు.వనపర్తి జిల్లాలో విద్యని బలోపేతం చేసి పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యని పెంచి నాణ్యమైన విద్యను అందించి రాష్ట్ర స్థాయి ఫలితాలలో ఉత్తమ స్థానాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్, శ్రీనివాసులు, ఐ. సుదర్శన్ రావు, మల్లేశ్, మరియు సెంటర్ ఇంచార్జి శ్రీమతి జ్యోతి శిక్షణ కోర్స్ డైరెక్టర్ లు జ్యోతి, ఆనంద్,ఉమా దేవి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, సఖీ సెంటర్ అడ్మినిస్టేటర్. కవిత, సెక్టోరియల్ అధికారులు, యుగంధర్, శేఖర్, డి ఎస్ ఒ శ్రీనివాసులు, ఏ హెచ్ టి యు ఎస్సై, అంజద్, భరోస సెంటర్ సిబ్బంది, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అమరచింతలో క్రీడాకారులకు ఇండోర్ స్టేడియం



**అమరచింత (జనంసాక్షి)** : అమరచింత మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న క్రీడా మైదానానికి ఇండోర్ స్టేడియం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి కోటి రూపాయలను మంజూరు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి ప్రకటించారు.

# బాల్యం నుండే చేతి రాతను పెంపొందించుకోవాలి

**జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**



**వనపర్తి బ్యూరో మే 21 (జనంసాక్షి)** : పిల్లలు బాల్యం నుండే చేతి రాతను పెంపొందించుకోవాలనీ సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన అందమైన చేతి రాతపై శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ న్యూ స్కిల్ అకాడమీ పక్షాన దాని డైరెక్టర్ తరుణ్ కుమార్ వనపర్తిలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థుల భావి జీవితం చదువుతో పాటు అందమైన చేతి రాతపై కూడా ఆధారపడి ఉంటుందని ,తప్పులు లేకుండా అందమైన చేతి రాత గల విద్యార్థులు చక్కటి మార్కులను సాధించే అవకాశం ఉందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.కళాత్మకమైన చేతిరాత వల్ల భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆయన సూచించారు. ఈనాటి కార్యక్రమంలో కవి జనజ్వాల, డి.రాములు, వాఖ్యాత బైరోజు చంద్రశేఖర్, scst మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, దర్శకుడు తరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# పెద్ద ధన్వాడకు బీటీ రోడ్డేదీ..?

**ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్**



**గద్వాల నడిగడ్డ, మే 21 (జనం సాక్షి)** : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడ గ్రామానికి వెళ్లడానికి బీటి రోడ్డు లేక ఆ ప్రాంత గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు, అనేక సమస్యలకు గురవుతున్నారని వెంటనే బిటి రోడ్డు వేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో ఇంకా రోడ్లు అద్వానంగా ఉండడం ప్రజలకుమెరుగైన రోడ్ల సౌకర్యం లేకపోవడం బాధాకరమనీ, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి కాకుండా నాయకులే కుట్ర చేస్తున్నారని ప్రజలంతా తిరగబడి ప్రశ్నించాలని అన్నారు.ఐదేళ్లకోసారి ఓట్లు అడగడానికి వచ్చే వారిని గల్లా పట్టాలని, ఇటు జిల్లాలో అనేక రకాలుగా రోడ్లు బాగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేదంటే ఉద్యమం చేస్తామని మాచర్ల ప్రకాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా అధ్యక్షుడు ఏదుల నాగరాజ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బల్గేరా ప్రతాప్, ఎక్లాస్పురం పుట్ట ప్రసాద్ ,భీమేష్, గబ్రేల్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో నలుగురు గద్వాల్‌వాసులు మృతి

**మల్దకల్, మే 21(జనంసాక్షి)** కర్ణాటక రాష్ట్రం విజయపుర జిల్లా మనగులి సమీపంలో బుధవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో కారు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో సంభవించిన ప్రమా దం ఈ ఘటనలో కారులో ఉన్న జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామానికి చెందిన టి.భాస్కర్, ఆయన భార్య పవిత్ర, అభిరామ్, జ్యోత్స్నతో పాటు కారు డ్రైవర్ శివప్ప అక్కడికక్కడే మృతి చెందగా భాస్కర్ పదేళ్ల కొడుకు ప్రవీణ్ తీవ్రగాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భాస్కర్ పట్టణంలోని కెనరా బ్యాంకులో విధులు నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులతో గద్వాల్ బీసీ కాలనీలో నివసిస్తున్నారు.



## రాష్ట్రంలో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా నర్సాపూర్‌కు మొదటి స్థానం



**నర్సాపూర్ మే 22 ఏప్రిల్ (జనం సాక్షి)** : రాష్ట్రంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో నిలవడం పట్ల నర్సాపూర్ పోలీసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ పోలీసుల పనితీరు, పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ జనవరి 9న క్యూ ఆర్ కోడ్ ఆప్ సిటిజన్ ను రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారని తెలిపారు. అయితే జనవరి నుండి ఇప్పటివరకు ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా రాష్ట్రంలోని పది పోలీస్ స్టేషన్ లను ఉత్తమ పోలీస్ స్టేషన్ లుగా ప్రకటించింది. అందులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవగా, నాలుగు స్థానంలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ నిలిచిందన్నారు. అయితే బుధవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ఎస్సై లింగం సర్టిఫికెట్ అందుకున్నారు.

## డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**నయీంనగర్ నాలా, మంగలి వాగు నాలాల పరిశీలన**



**వరంగల్ ఎంజీఎం, మే 21(జనంసాక్షి):** నాలల డిసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం హనుమకొండ పరిధిలోని నయీమ్ నగర్ నాల, మంగలి వాగు బ్రిడ్జి నాలాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి డిసిల్టింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు విస్తృతంగా కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో హనుమకొండ పరిధిలో వెంటనే డిసిల్టింగ్ ప్రక్రియను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని, భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో నీరు సాఫీగా వెళ్లిపోవడానికి వీలుగా హిటాచి ల ద్వారా పూడిక తీత ప్రక్రియ చేపట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా వరదనీరు సాఫీగా వెళ్ళిపోయేలా ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాలాల్లో పూడికతీత ప్రక్రియ వేగవంతంగా పూర్తి కావడానికి కృషి చేయాలని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ రాజకుమార్ ఏఈ హరికుమార్ వర్క్ ఇన్స్పెక్టర్లు హరికృష్ణ రఘు తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక విద్యకు ఐదు రోజులు

**జిల్లా విద్యాధికారి రాధాకిషన్**




**పాపన్నపేట,మే 21(జనంసాక్షి):** గుణాత్మక విద్యా సాధించడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ తొడ్పడుతుందని మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ డీఈవో మాట్లాడారు. జిల్లా స్థాయిలో 1800 మంది వరకు ఉన్నత పాఠశాల ఎస్ఏ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు, మండల స్థాయిలో 1600 మంది ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఉపాధ్యాయుల హాజరు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణ షెడ్యూల్‌ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,ఆర్పీలు తదితరులు ఉన్నారు.

# దోచుకుంటున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలి



**వనపర్తి బ్యూరో మే 21 (జనంసాక్షి)** : తాలుతరుగు పేరుతో ప్రతి క్వింటలకు మూడు నుంచి ఐదు కిలోలు దోచుకుంటున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. వర్షాలు పడిన నేపథ్యంలో వనపర్తి మార్కెట్ యార్డును సిపిఐ నేతలు సందర్శించి చిట్యాలకు చెందిన రాము మరికొందరు రైతులతో మాట్లాడారు. మార్కెట్ యార్డులోప్రతి బస్తాకు 40 కిలోలు తూకం వేయాల్సి ఉండగా 41 కిలోలు తూకం వేసి రైతులకు నష్టం చేస్తున్నారన్నారు. వీటిని లారీలలో మిల్లులకు పంపితే అక్కడ ప్రతి క్వింటాలుకు మూడు నుంచి ఐదు కిలోలు షార్టేజ్ పేరుతో మిల్లర్లు దోచుకుంటున్నారన్నారు. శ్రీరంగాపురానికి చెందిన కొందరు మిల్లర్లు బరితెగించి ఐదు కిలోల తరుగుకు ఒప్పుకుంటేనే లారీల నుంచి ధాన్యం దించుకుంటామని, లేదంటే తీసుకెళ్లిపొమ్మని చెప్పేస్తున్నారన్నారు. చిట్యాల కు చెందిన కొందరు రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదు అన్నారు. దోచుకుంటున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ధాన్యం నిలువ చేసేందుకు మిల్లర్లపై ఆధారపడకుండా ప్రత్యేక గోదాముల వసతి అధికారులు కల్పించాలన్నారు.

**మార్కెట్ యార్డ్ మైదానాన్ని వెంటనే మరమ్మత్తు చేయాలి**

వనపర్తి వ్యవసాయ మార్కెట్ మైదానాన్ని నీరు నిలవకుండా మరమ్మత్తు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డ్ మైదానం నిర్మాణంలో లోపం ఉందన్నారు. పలుచోట్ల మైదానం పల్లంగా ఉందన్నారు. వర్షం వస్తే మీరు నిలిచి ధాన్యం తడుస్తోందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మైదానంలో కాంటావేసి ఉంచిన బస్తాల కింద నీరు నిలిచి తడిసి పాడైందన్నారు. కొందరు రైతుల వి మొలకలు కూడా వచ్చాయన్నారు. మార్కెట్ యార్డులో నీరు నిలవకుండా లెవలింగ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణం చర్య తీసుకోవాలని కోరారు. నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీతో జాతీయ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు


**వాలిదాసు జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, మే 21 (జనంసాక్షి)** : ఓవైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశానికి అన్వయిస్తూనే మరోవైపు యువతరానికి రాజకీయ పెద్దపీట వేసింది భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీనేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం హఫీజ్పేట్ డివిజన్ పరిధి గంగారం హుడాకేఫ్ ఆవరణలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జగదీశ్వర్ గౌడ్, జేరిపేటి జైపాల్ మాట్లాడుతూ యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు, భారతదేశ ముద్దుబిడ్డ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈరోజు ఐటిలో హైదరాబాద్ నగరం నిలబడడానికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ నాడు ఎంతో ముందు చూపుతో తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు. దేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వ్యవహరించిన తీరు, కాంగ్రెస్ పార్టీ పటిష్టతకోసం చేసిన సేవలు ఈరోజు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రాణించేలా దోహదపడుతున్నాయన్నారు. ఓటింగ్ వయస్సును తగ్గించడం, పంచాయతీరాజ్, టెలికాం, ఐటీ విప్లవం, స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడంవంటి బహుళ సాధికారత ద్వారా 21వ శతాబ్దంలో భారతదేశం దశా దిశను మార్చడం జరిగిందని, దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి, టిపిసిసి లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవరెడ్డి, నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేశ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ అలీ, బస్సు పాక యాదగిరి, మారేళ్ల శ్రీనివాస్, జాంగిర్, నాగేష్ నాయక్, మహిళ అధ్యక్షులు, కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ఆయాజ్ ఖాన్, శేఖర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, సౌందర్య రాజన్, విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## 14 29న తాండూరులో మెగా జాబ్‌మేళా

**నిరుద్యోగులకు సువర్ణ అవకాశం : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు, మే 21(జనంసాక్షి)** : యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) ఆధ్వర్యంలో ఈ నెల 29న తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా ఉద్యోగ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశన్నీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఉద్యోగ మేళాలో మార్కెటింగ్, సేల్స్,ఫార్మసీ, నర్సింగ్ ,రియల్ ఎస్టేట్ , ఐటీ,బ్యాంకింగ్, సెక్యూరిటీ తో పాటు తదితర రంగాలలో 50 ప్రైవేట్ కంపెనీలలో దాదాపు 10,000 ఖాళీలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని,18 నుంచి 55 సంవత్సరాల వయసు గల యువతి యువకులు విద్యార్హత సర్టిఫికెట్స్ తో మేళలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అలాగే జాబ్ మేళాలో ఉద్యోగం పొందని వారికీ కూడా ఉచితంగా 3 నెలల పాటు వసతి, భోజన సౌకర్యంతో శిక్షణ ఇచ్చి, ఉద్యోగం కూడా ఇప్పిస్తామని తెలిపారు.

## ఆదివాసి ఎరుకల సమస్యలు పరిష్కరించాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట పట్టణంలో అంబేద్కర్ భవన్లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ జిల్లా సమస్యలపై సమావేశానికి అధ్యక్షత వహిస్తూ నారాయణపేట జిల్లాలో సమస్యలపై చర్చిస్తూ ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఎరుకల సమస్యల పరిష్కరించాలని అన్నారు. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా 12 మండలాలు 5 వెయ్యిల ఎరకల కుటుంబాలు పందులపై ఆధారపడి జీవిస్తున్నరూ గతంలో ప్రతి మండలాల్లో పందుల సొసైటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది, మాకు ప్రతి సొసైటీకి 100% సబ్సిడీ లోన్స్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ కోరుచున్నామని ఆయన అన్నారు.ఆదివాసుల ఎరుకల కులస్తులను అన్ని విధాల ప్రభుత్వం ఆదకోవాలని,విజ్ఞప్తి చేశారు. ఆదివాసి ఎరుకల సంఘం నారాయణపేట జిల్లాలో వ్యాప్తంగా సమస్యలపై మాట్లాడుతూ ఇంద్రమ్మ రాజంలో మన కుటుంబాలు తీసుకోవాలని ఈ డిమాండ్లపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఈ యొక్క సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ ముఖ్య సలహాదారులు రాములు ఉపాధ్యక్షులు అశోక్ సహకార్యదర్శి రవి కుమార్ కురుమయ్య బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్, మే21 (జనంసాక్షి)** : పేదలకు ఆపన్న హస్తం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో మణికొండ పురపాలక సంఘ పరిధిలో ఎల్1 జాబితాలో అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను 16 మంది లబ్ధిదారులకు కమీషనర్ ప్రదీప్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు వెన్నుదన్నుల ఉంటానని నియోజకవర్గంలో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, మే 21 (జనంసాక్షి) :** జిల్లాలో ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి జిల్లా విద్యా, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, సమాచార శాఖల అధికారులు, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ, మండల తహసిల్దార్ రఫతుల్లా లతో కలిసి గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నిర్వహించే గ్రామ పరిపాలన అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రశ్నపత్రాల భద్రత కొరకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనల ప్రకారం తహసిల్దార్ తో పాటు భద్రత సిబ్బందితో ప్రశ్నాపత్రాలను తరలించడం జరుగుతుందని, పరీక్ష ముగిసిన తర్వాత పూర్తి భద్రత మధ్య జవాబు పత్రాలను తరలించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, అగ్నిమాపక శాఖ అధికారి రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. రమ్యశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

- రాష్ట్ర మంత్రి సీతక్క

**నెరడిగొండ, మే 21 (జనంసాక్షి) :** భారత దేశానికి దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారని రాష్ట్ర మంత్రి సితక్క అన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి సీతక్క ప్రజాభవన్‌లోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ ముదోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి లతో కలిసి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత, దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

**నెరడిగొండ, మే 11 (జనంసాక్షి) :** మండలంలోని అరెపల్లి గ్రామా సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై ఓ లారీ బ్రేక్ ఫెయిల్ అయి ఆగిఉన్న లారీని వెనుక నుంచి సైకిల్ మోటార్ తో ఓ విద్యార్థి ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని కెఆర్ కె కాలోనికి చెందిన అరెల్లి శాంతిస్వరూప్ (17)అను విద్యార్థి మంగళవారం రోజున ఉదయం బైక్ మీద ఆదిలాబాద్ నుండి నిజామాబాద్ కు సియూఈటి యూజి పరీక్ష రాసేందుకు బయలుదేరారు. పరీక్ష రాసేసి సాయంత్రం తిరుగు ప్రయాణంలో నెరడిగొండ మండలంలోని అరెపల్లి గ్రామ సమీపంలోని 44వ నంబర్ జాతీయ రహదారిపై ఓ లారీ బ్రేక్ ఫెయిల్ అవడంతో లారీ వెనుక సేఫ్టీ కోన్ పెట్టి ఉంచారు. అరెల్లి శాంతి స్వరూప్ బైక్ ను అజాగ్రత్తగా అతివేగంగా నడుపుతూ ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో తలకు బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం నేషనల్ హైవే వారు అంబులెన్స్ లో నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి వెళ్లి చూసేసరికి తలకు బలమైన గాయలవడంతో మృతి చెందారని డాక్టర్ పేర్కొనడంతో బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## సేవా బృందాలు అప్రమత్తంగా ఉండాలి..



- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం, (జనంసాక్షి):** కాళేశ్వరంలో గాలి దుమారాలు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు వచ్చే అవకాశమున్న నేపథ్యంలో సింగరేణి రెస్క్యూ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. బుధవారం కాళేశ్వరంలోని పరిస్థితులను సమీక్షించిన ఆయన, అతి తక్కువ సమయంలో స్పందించి సహాయ చర్యలు చేపట్టే విధంగా అన్ని విభాగాల అధికారులు పని చేయాలని సూచించారు. ప్రత్యేకంగా సింగరేణి రెస్క్యూ టీమ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాకీటాకీల ద్వారా సంబంధిత బృందాలతో రక్షణ చర్యలు, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. గాలిదుమారం, వర్షం వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోవడం వంటి పరిస్థితులకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, రెస్క్యూ బృందాలు అప్రమత్తత చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.

## రైతులు పంటల పై పలు జాగ్రత్తలు తీసుకోవాలి

- వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వెంకట్ రెడ్డి



**చెన్నారావుపేట, మే 21 (జనంసాక్షి):** రైతులు పంటలపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాత అభ్యుదయ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని యూరియా వాడకం, సాగు ఖర్చులు ఎలా తగ్గించుకోవాలి, రసాయన ఎరువుల వినియోగం, సాగునీటిని ఆదా చేయడం, పంటల మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, విత్తన రకాల పై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సూక్ష్మ శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ మానస సుస్థిర వ్యవసాయంలో జీవ ఎరువుల ప్రాముఖ్యత వాటిని వాడడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి, చెన్నారావుపేట మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణా అధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి పుష్కరాల్లో ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, మే 21 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి పుష్కరాల్లో బుధవారం బెల్లంపల్లి గడ్డం వినోద్ పాల్గొన్నారు. గోదావరి, ప్రాణహిత నదుల అంతర్వాహిని సరస్వతి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. దేవి మహా సరస్వతి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట నాయకులు చిప్ప మనోహర్, దావ రమేష్, రుద్రభట్ల సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## పిడుగుపాటుతో వ్యక్తి మృతి

**మహబూబాబాద్ ప్రతినిధి, మే 21 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామంలో పిడుగు పడి మైదం ప్రవీణ్ మృతి చెందాడు. గ్రామపంచాయతీ సిబ్బందిగా మైదం ప్రవీణ్ (32) రైతువేదిక ముందునుండి నడుచుకుంటూ వెళుతున్న సమయంలో పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**పెద్దవంగర మే 21(జనంసాక్షి) :** అకాల వర్షంతో అన్నదాతలకు అపార నష్టం జరుగుతోంది పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షంతో రైతులు అవస్థ పడుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం కాంటాలు నిర్వహించిన బస్తాలు తడిసినట్లు రైతులు తెలిపారు. ఇబ్బందులు పడుతున్నట్లు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటిక ఐకెపి సెంటర్ మరియు టిఎస్పిఎస్సి సెంటర్లో కొనుగోలు కేంద్రంలో కురిసిన వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దాయి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వము నుండి నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరారు..

## టీ వ్యాపారికి సన్మానం

- అంతర్జాతీయ టీ దినోత్సవం సందర్భంగా సన్మానం

**వరంగల్ ఎంజీఎం, మే 21(జనంసాక్షి):** వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు అంతర్జాతీయ టీ దినోత్సవం ను పురస్కరించుకొని గత 30 సంవత్సరాల నుంచి టీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న అందరి మన్ననలను పొందినటువంటి వేల్పుల రవిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు వరంగల్ బస్ స్టాండ్ లో టీ వ్యాపారం గుమస్తాగా పని చేస్తూ రామన్నపేటలో గత 12 సంవత్సరాల నుంచి సొంతంగా టీ కొట్టు నడిపిస్తూ, అందరి మనల్ని పొందుతున్నాడు. ఈ సందర్భంగా వారికి ఆశీస్సులు అలాగే భవిష్యత్తులో ఇంకా ఎదగాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ట్రస్టీ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్. మెంబర్స్ పడిశాల రాజు, కోఆర్డినేటర్ మోహన్ వారణాసి, రాజేష్, శైలజ మరియు అక్కడి పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, మే 21 (జనంసాక్షి) :** రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాధాబైనామా, పేరు, చిర నామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రేపటి నుంచే చర్యలు చేపట్టాలని, దరఖాస్తుదారులను ఇయరింగ్‌కు పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో భారీ వర్షం



**మంచిర్యాల ప్రతినిధి మే 21 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బుధవారం నాడు భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి ఆరు గంటల దాకా భారీ వర్షం కురిసింది. గాలి దుమారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురియడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంట అమ్ముకోవడానికి కల్లల్లో ఉన్న వరి ధాన్యం తడిసిపోయింది . కొన్ని ప్రాంతాల్లో వరి ధాన్యం వరద లో కొట్టుకుపోయినట్లు సమాచారం. వరిధాన్యంపై ఎన్ని కవర్లు కప్పిన గాలికి కొట్టుకుపోవడంతో అమ్ముకునే ధాన్యం తడిసి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదనను గురవుతున్నారు. ఉదయం నుండి మబ్బు ఉన్నప్పటికీ మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి రెండు గంటల పాటు భారీగా వర్షము కురవడంతో వేసవి ఎండల నుండి ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతున్నప్పటికీ రైతులు మాత్రం నష్టం సంభవించింది ఆందోళన కు గురవుతున్నారు. భారీగా గాలి, వర్షం రావడంతో ,మామిడి రైతులు మామిడికాయలు గాలికి రాలాయి. వరి ధాన్యం పొలాల్లో తడిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

# వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి
- అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి



**ములుగు ప్రతినిధి, మే 21(జనంసాక్షి) :** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉందని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలాన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్ళడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ఠ నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల చికిత్సకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై సిపిఎం రాస్తారోకో!

- రోడ్డుకు మరమ్మతు చేయించాలని నాయకుల డిమాండ్
- పోలీస్ అధికారుల హామీతో ఆందోళన విరమణ



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మే 21 (జనం సాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోడ్లు గుంతల మయంగా, అధ్వానంగా మారడంతో సిపిఎం పార్టీ ఆందోళన చేపట్టింది. బుధవారం జిల్లా కేంద్రంలోని రహదారిపై సిపిఎం నాయకులు ,కార్యకర్తలు బైఠాయించి ఆందోళన చేశారు. ఆసిఫాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే రహదారిపై గుంతలు అధికంగా కావడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్ అన్నారు. రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ అధికారి రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతలో పోలీసు బలగాలతో అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు చర్చించారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గుంతలకు మరమ్మతు చేయని పక్షంలో కలెక్టరేట్, ఆర్ అండ్ బి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తిక్కనంద్, మాల శ్రీ కార్తీక్, తిరుపతి, నిఖిల్ ,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 22 మే 2025

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

- పెద్దవూర మండలంలో వివిధ అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై నాగార్జునసాగర్ లో స్థల పరిశీలన
- నాగార్జునసాగర్ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పరిశీలన







దేవరకొండ, మే 21 (జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంలో భాగంగా నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మంజురైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సంబంధిత అధికారులతో కలిసి నాగార్జునసాగర్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. పెద్దవూర మండలం చలకుర్తిలో ఉన్న ప్రభుత్వ భూమి (ఎన్ఎస్ పి) ని ఆమె తనిఖీ చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో పల్లె ప్రకృతి వనాన్ని నిర్వహిస్తుండగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గల అవకాశాలను ఆమె పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగార్జునసాగర్ ప్రభుత్వ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి అక్కడ ప్రధాన రహదారిపై తరచూ సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రమాదాల నివారణకు గాను ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు పరిశీలించి తగు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈ బీసీ రెసిడెన్షియల్ పాఠశాల లో డిగ్రీ కళాశాల వస్తున్న దృష్ట్యా ఇదివరకు ఉన్న పాత బీఈడీ కళాశాలను తమకు కేటాయించాలని బీసీ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ పాత బిఈడి కళాశాల భవనాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవిత కేంద్రంలో మరమ్మతులు చేపట్టాలని, చెట్లు, మట్టి అన్నిటిని తొలగించి శుభ్రంగా చేయాలని, ర్యాంపుతో సహా, టాయిలెట్స్ , తాగునీరు,విద్యుత్, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం భవనాన్ని తనిఖీ చేశారు. దాంతోపాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ,మందుల స్టాక్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నందికొండ మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి స్థలానికి సంబంధించి, భవిత కేంద్రం లో కల్పించాల్సిన సౌకర్యాలు, తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దవూర తహసిల్దార్ శ్రీనివాసరావు, ఏఈ లస్కర్లతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, పెద్దఊర ఎంపీడీవో నాయక్, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్వో వెంకటేశ్వర్లు ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# సూర్యాపేటలో ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేయాలి



- మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును కలిసిన ఎన్ఆర్ఐ రజనీకాంత్ సంఘాని

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ పార్కును ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును కోరినట్లు సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ రజనీకాంత్ సంఘాని ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలో ఐటీ పార్క్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల హైదరాబాదులో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సూర్యాపేట మండలం బాలెంల గ్రామ సమీపంలో 10 ఎకరాల భూమిలో ఐటి పార్క్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు తాత్కాలికంగా పలు ప్రాంతాలను సూచించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న మున్సిపల్ కార్యాలయం, ఇంటిగ్రేట్ మార్కెట్, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల,ఎస్వి డిగ్రీ కాలేజ్ తో పాటు మరికొన్ని ప్రైవేట్ భవనాలు కూడా పరిశీలించాలని చెప్పినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఐటీ పార్కును ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో ఐటీ పార్క్ ఏర్పాటు చేస్తే 15 కంపెనీలు తమ ఉత్పత్తులను ఇక్కడి నుండే ప్రారంభిస్తాయని తెలిపారు. మరికొన్ని ఐటీ కంపెనీలు కూడా ముందుకు వస్తాయని అన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేయాలి

- కొత్త గోదాం, మార్కెట్ యార్డ్ మరమ్మతులకు ప్రతిపాదనలు తయారు చేయండి
- మార్కెట్ యార్డ్ స్థలం అక్రమించకుండా పటిష్టమైన చర్యలు ఏర్పాటు
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్, మే 21 (జనంసాక్షి): మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన సేవలు అందజేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ కమిటీతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో కొత్త గోదాం నిర్మించుటకి అలాగే పాత గోదాం మరమ్మత్తులకి ప్రతి పాదనలు తయారు చేయాలని తెలిపారు. మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులకి ఆదేశించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డులని స్టడీ టూర్ చేయాలన్నారు. రైతులకి, సమాజానికి ఉపయోగపడే ఎ పనికైనా నాపూర్తి సహకరాం అందిస్తానని మంత్రి తెలిపారు. మార్కెట్ యార్డ్ స్థలం, సివిల్ సప్లై గోదాం స్థలం లు ఆక్రమణ కి గురి కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, అధికారులు, సిబ్బంది, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

- గత పాలకుల తీరుతో పదేళ్లు కృష్ణనది జలాల పంపకాలలో తెలంగాణకి అన్యాయం జరిగింది
- మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా 71000 ఎకరాలకి సాగు నీరు
- ఇరిగేషన్ స్కీం లలో భూ సేకరణచెసిన వెంటనే నష్ట పరిహారం



చింతలపాలెం(జనంసాక్షి) : కాళేవ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యాయని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. చింతలపాలేం మండలంలో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి భూసేకరణ జులై నాటికి పూర్తి చేయాలని, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కి, ఇందిరగాంధీ ఎత్తిపోతల పథకంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నామ కరణం చేశారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజని సిమెంట్ ఆడిటోరియంలో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,ముక్త్యాల బ్రాంచ్ కెనాల్,నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. పాలమూరు -రంగారెడ్డి కి కృష్ణ జలాలలో నీరు కేటాయించకపోయినా గత ప్రభుత్వం నిశబ్దంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 38,000 కోట్లతో తుమ్మడి హట్టి వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవ్వెళ్ల ప్రాజెక్ట్ పనులు మొదలుపెట్టగా దానిని రద్దు చేసి మెడిగడ్డ పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేస్తూ లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని అవే నిదులతో కృష్ణ నది పై భీమా,నెత్తంపాడు, కోయిల సాగర్,కల్వకుర్తి,డిండి,ఎస్ ఎల్ బి సి టన్నెల్ అలాగే గోదావరి పై దేవదుల,సీతారామ ప్రాజెక్టులు పూర్తి అయ్యేవని మంత్రి తెలిపారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008 లో పనులు మొదలు పెట్టి 2012 లో పూర్తి చేసి రైతులకి సాగునీరు అందజేస్తమని 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని మరల మన ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల,కిష్టపురం,తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూమికింద వేసిన పైపులు కి కుడా రైతులకి నష్ట పరిహారం ఇస్తామని తెలిపారు. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 394 కోట్ల రూపాయలతో మేళ్లచెర్వు, కోదాడ,హుజూర్ నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకి చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని 2026 మే నాటికి పూర్తి చేసి అందుబాటులో కి తేవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ మూడు స్కీం ల్ ద్వారా 71000 ఎకరాలు సాగులోకి రావటం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఇరిగేషన్ పథకాలకి సంబంధించి భూ సేకరణ చేస్తే రైతు కి న్యాయ బద్దంగా వెంటనే నష్ట పరిహారం అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి సంబంధించి భూ సేకరణకి రైతులు సహకరించాలని, స్థానిక ప్రజా ప్రతి నిధులు కుడా ప్రజలకి తెలియజేయాలనీ సూచించారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు పూర్తి చేయాలనీ కలెక్టర్ ని,ఆర్డీవో లకి తెలిపారు.



# ఆకునూరులో నిరసన సెగ

- అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సైదాపూర్, మే 21 (జనం సాక్షి) : సైదాపూర్ మండలం లోని ఆకునూర్ గ్రామంలో రహదారిపై బైటయించి నిరసన గ్రామస్థులు మాట్లాడుతూ భూమి ఉండి ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాలకి ఇండ్లు రావడం ఏమిటని ఏమిటని అడిగారు మాకు ఎటువంటి భూమి లేదు ఆర్థికంగా కూడా లేవు ఉండడానికి సరైన ఇండ్లుకూడా లేవు ఇల్లు లేక కమిటీ హాల్లో జీవనం కొనసాగిస్తున్నాం మాకు ఇల్లు జాగా ఉండి కూడా గతంలో ఎమ్మార్వో అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మా పేర్లు వచ్చాయి కానీ మా పేర్లను తొలగించి అన అర్హులకు వచ్చాయన్నారు మా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు కాంగ్రెస్ పార్టీకి సంబందించిన కొంతమందికి వచ్చాయి నిరుపేద కుటుంబానికి చెందిన ఒంటరి మహిళా అయినకూ డా ఇందిరమ్మ ఇల్లు రాలేదు మరొమారు పూర్తి విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన విదంగా నిరుపేద కుటుంబాలకి ముందుగా వచ్చేలా చూడాలని ఆకునూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సమస్యేలపై వెంటనే స్పందించి అనర్హులని తొలగించి నిరుపేదలమైన మాకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని ఆవేదన వెక్తం చేసారు ఈ కార్యక్రమంలో మ్యాదార జ్యోతి, మ్యాదార శ్రీనివాస్' దుబ్బ రజిత, బత్తుల లక్ష్మి, దుబ్బ నర్సయ్య, కేంసారపు లక్ష్మి. అంబాలా మహేశ్వరీ. అంబాలా వెంకటి. అరపెల్లి జ్యోతి. సత్రవేణి వెంకవ్వ. తూటి పద్మ. జెల్ల కుమారస్వామి. ఉమా. జెల్ల నాగరాజు లు ఉన్నారు

# పనిచేయని అధికారులు బదిలీపై వెళ్లిపోండి

- అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



ఎడపల్లి, మే 21 ( జనంసాక్షి ) : ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులు బదిలీపై వెళ్లిపోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలో అధికారులు సమయపాలన పాటించకపోవడంతో పాటు కొంతమంది అధికారులు కార్యాలయాలకు రావడంలేదని తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎడపల్లి ఎంపీడీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఇక్కడ విధులు నిర్వహించి పంచాయతీ రాజ్ ఏఈ ఎంపీడీవో కార్యాలయంకు రావడం లేదని అలాగే కొంతమంది అధికారులు సమయపాలన పాటించడం లేదని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలుసుకున్నారు. ప్రజలు ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తమ సమస్యల పరిష్కారం కోసం తిరగడంతో అధికారుల తీరును ఎమ్మెల్యే తప్పు పట్టారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సమయపాలన పాటించడంతోపాటు ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఆయన వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బిల్ల రామ్మోహన్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరటూరి సత్యనారాయణ, బొబ్బిలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, అధికారులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని, (జనంసాక్షి): భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, నవ భారత నిర్మాతగా పేరుగాంచిన రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ఎదురుగా ఉన్న మహానేత విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తూ, ఆయన సేవలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, జీహెచ్ఎంసీ మేయర్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కూడా పాల్గొని, భారతదేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయనను నవ భారత యువతకు స్ఫూర్తి ప్రదాతగా అభివర్ణించారు. "అంతర్రాష్ట్ర ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం" (ఆంటీ టెర్రరిజం డే) సందర్భంగా దేశమంతటా రాజీవ్ గాంధీ ఆలోచనలు, దేశభక్తిని స్మరించుకోవడం గర్వకారణంగా నిలుస్తోంది.

# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

- అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి
- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం, మే 21 (జనం సాక్షి) : ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా వెంకటరామారావు దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా అధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నష్టాలకు బ్రేక్..



## ఐటీఆర్.. నాలుగేళ్ల వరకు అప్‌డేట్ చేయొచ్చు




**ఢిల్లీ:** పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను విభాగం మరింత సౌలభ్యాన్ని తీసుకొచ్చింది. మదింపు సంవత్సరం (ఎసెస్‌మెంట్ ఇయర్) ముగిసిన నాలుగేళ్ల వరకు అప్‌డేటెడ్ రిటర్నులు దాఖలు చేసేందుకు వీలుగా 'ఐటీఆర్-యు'ను అందుబాటులోకి తెచ్చింది. గతంలో ఈ గడువు రెండేళ్లుగా ఉండేది. దీన్ని 4 ఏళ్లకు పెంచుతూ బడ్జెట్ 2025లో ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. దీనివల్ల పన్ను చెల్లింపుదారులకు తమ ఆదాయ వివరాలను సరిచేసేందుకు, పొరపాట్లను సవరించేందుకు అదనపు సమయం లభిస్తుంది. ఈ నిర్ణయం ఆదాయపు పన్ను రిటర్నులలో కచ్చితత్వాన్ని పెంచేందుకు, పన్ను వసూళ్లు మెరుగుపర్చేందుకు దోహదం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ భావిస్తోంది. ఐటీఆర్-యు దాఖలు చేసినప్పుడు వ్యవధి ఆధారంగా ప్రత్యేక పన్ను రేట్లు ఉంటాయి. సంబంధిత మదింపు సంవత్సరం ముగిసిన 12 నెలల్లోపు ఐటీఆర్-యు దాఖలు చేస్తే 25% అదనపు పన్ను చెల్లించాలి. 12 నుంచి 24 నెలల మధ్య దాఖలు చేస్తే 50% అదనపు పన్ను చెల్లించాల్సి వస్తుంది. 24-36 నెలల మధ్య దాఖలు చేస్తే 60% అదనంగా పన్ను వర్తిస్తుంది. 36-48 నెలల మధ్య రిటర్నులను అప్‌డేట్ చేస్తే 70% అదనంగా పన్ను చెల్లించాలి. పన్ను చెల్లింపుదారులు సకాలంలో సరైన రిటర్నులు దాఖలు చేసేలా ప్రోత్సహించడంలో భాగంగానే, ఆలస్యంగా దాఖలు చేసిన వారి నుంచి అదనపు పన్నును ఆదాయపు పన్ను విభాగం వసూలు చేస్తుంది. గత మూడేళ్లలో దాదాపు 90 లక్షలకు పైగా అప్‌డేటెడ్ రిటర్నులు దాఖలయ్యాయి. వీరి నుంచి దాదాపు రూ.8,500 కోట్ల మేరకు అదనపు ఆదాయం పన్ను విభాగానికి లభించింది.

## డీఎల్‌ఎఫ్ విక్రయాల లక్ష్యం రూ.22వేల కోట్లు

**ఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ.20,000- 22,000 కోట్ల విలువైన ఇళ్లు/ఫ్లాట్లు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీఎల్‌ఎఫ్ ఎండీ అశోక్ కుమార్ త్యాగి తెలిపారు. విలాస గృహాలకు మంచి గిరాకీ వస్తుండటం తమకు కలిసొస్తుందని వివరించారు. త్రైమాసిక ఫలితాల అనంతరం విశ్లేషకులతో కాన్ఫరెన్స్ కాల్‌లో ఆయన మాట్లాడారు. 2023-24 బుకింగ్‌లు రూ.14,778 కోట్లతో పోలిస్తే 2024-25లో 44% వృద్ధితో రూ.21,223 కోట్లకు చేరినట్లు గుర్తు చేశారు. 2025-26కు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అందుకోవడానికి ప్రస్తుత ప్రాజెక్టుల్లో మిగిలిన ఇళ్లతో పాటు కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడానికి డీఎల్‌ఎఫ్ సన్నాహాలు చేస్తోంది. గురుగ్రామ్, ముంబయిల్లో కొత్త గృహ ప్రాజెక్టులను ప్రారంభించనున్నట్లు డీఎల్‌ఎఫ్ అనుబంధ సంస్థ డీఎల్‌ఎఫ్ హోమ్ డెవలపర్స్ జాయింట్ ఎండీ ఆకాశ్ ఓహ్రి వెల్లడించారు. 2025-26లో రూ.17,000 కోట్ల కొత్త ప్రాజెక్టులు: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.17,000 కోట్లకు పైగా విలువైన గృహ ప్రాజెక్టులను చేపడతామని డీఎల్‌ఎఫ్ ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.40,600 కోట్ల విలువైన 7.5 మిలియన్ చ.అడుగుల విస్తీర్ణాన్ని విక్రయానికి తెచ్చామని తెలిపింది. ఇందులో రూ.19,344 కోట్ల విలువైన 5 మి.చ.అడుగులు విక్రయించామని వివరించింది.

### • లాభాల్లో ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా మూడు ట్రేడింగ్ సెషన్ల నుంచి నష్టాలు చవిచూసిన సూచీలు.. నేడు ఓ మోస్తరు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల మేర లాభపడింది. రియల్టీ, ఫార్మా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఆటో, బ్యాంక్, ఎఫ్‌ఎంసీజీ షేర్లు కూడా రాణించడం సూచీలకు కలిసొచ్చింది. అయితే, విదేశీ మదుపర్ల అమ్మకాలపై ఆందోళన కొనసాగుతోంది. మార్కెట్లు మరింత పైకి వెళ్లేందుకు ఇవి అడ్డంకిగా మారొచ్చన్న విశ్లేషణలు వినవస్తున్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,327.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,186.44) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,021.64 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 410 పాయింట్ల లాభంతో 81,596.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 129.55 పాయింట్ల లాభంతో 24,813.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.64గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,314 డాలర్ల వద్ద స్థిరపడింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో పారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. ఐటీ, ఎఫ్‌ఎంసీజీ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. దీంతో మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9:28 గంటల సమయంలో సెన్సెక్స్ 159 పాయింట్ల లాభంతో 81,345 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 43 పాయింట్ల లాభంతో 24,727 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో.. సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, బజాజ్‌ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్‌ఎం, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతు న్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.39 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,307 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అమెరికా మార్కెట్లు ఎస్ అండ్ పీ 500.. 0.39 శాతం, డోజోన్స్ 0.27 శాతం, నాస్‌డాక్ 0.38 శాతం మేర నష్టపోయాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియన్ ఏఎస్‌ఎక్స్ 0.69 శాతం, షాంఘై 0.38 శాతం, హాంగ్‌సెంగ్ 0.70 శాతం లాభంతో కదలాడుతున్నాయి. ఇక జపాన్ నిక్కీ మాత్రం 0.10 శాతం నష్టంతో కదలాడుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.10,016 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.6,738 కోట్ల షేర్లును కొనుగోలు చేశారు.

## ఈవీల నుంచి హైబ్రిడ్ మోడళ్లకు హోండా

అమెరికాలో విద్యుత్తు కార్ల అమ్మకాలు తగ్గినందునే

టోక్యో: అమెరికాలో విద్యుత్ వాహన (ఈవీ) విక్రయాలు నెమ్మదించినందున, జపాన్ వాహన దిగ్గజం హోండా తన ఈవీ వ్యూహాన్ని మార్చుకున్నట్లు మంగళవారం తెలిపింది. ఈవీలకు బదులుగా హైబ్రిడ్ మోడళ్ల ఉత్పత్తి పెంచాలని నిర్ణయం తీసుకుంది. 2030 నాటికి అంతర్జాతీయంగా తమ వాహన విక్రయాల్లో ఈవీల వాటా 30% ఉండాలనే లక్ష్యాన్ని సంస్థ రద్దు చేసుకుంది. విద్యుదీకరణ వ్యూహంలో భాగంగా 2030-31 ఆర్థిక సంవత్సరం నాటికి 10 ట్రిలియన్ యెన్‌ల (69 బిలియన్ డాలర్ల-సుమారు రూ.5.86 లక్షల కోట్ల) పెట్టుబడి ప్రణాళికను, 3 ట్రి.యెన్‌ల (21 బి.డాలర్ల-రూ.1.78 లక్షల కోట్ల) మేర తగ్గించి, 7 ట్రి.యెన్‌ల (48 బి.డాలర్ల-రూ.4.08 లక్షల కోట్ల)కు పరిమితం చేసింది. హోండా మోటార్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తోషిహిరో మిబే ఈ నిర్ణయాలను 'ప్రణాళికాబద్ధమైన మార్పు'గా అభివర్ణించారు.



## హిందాల్కో లాభం జూమ్

### • క్యూ4లో రూ. 5,284 కోట్లు





న్యూఢిల్లీ: మెటల్ రంగ ఆదిత్య బిర్లా గ్రూప్ దిగ్గజం హిందాల్కో ఇండస్ట్రీస్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 66 శాతం జంప్‌చేసి రూ. 5,284 కోట్లను తాకింది. దేశీ అమ్మకాలు పుంజుకోవడం, ముడివ్యయాలు తగ్గడం ఇందుకు సహకరించాయి. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో కేవలం రూ. 3,174 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 55,994 కోట్ల నుంచి రూ. 64,890 కోట్లకు ఎగసింది. కాగా.. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం రూ. 10,155 కోట్ల నుంచి రూ. 16,002 కోట్లకు జంప్ చేసింది. మొత్తం ఆదాయం రూ. 2,15,962 కోట్ల నుంచి రూ. 2,38,496 కోట్లకు బలపడింది. గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీ చరిత్రలోనే అత్యుత్తమ పనితీరు ప్రదర్శించినట్లు హిందాల్కో ఎండీ సతీష్ పాయ్ పేర్కొన్నారు. ఇందుకు నిలకడైన నిర్వహణ సామర్థ్యం, వ్యయ నియంత్రణకుతోడు అన్ని బిజినెస్‌లకు నెలకొన్న డిమాండ్ దోహదపడినట్లు తెలియజేశారు. ఎస్సెల్ మైనింగ్ అండ్ ఇండస్ట్రీస్ సొంత అనుబంధ సంస్థ ఈఎంఐఎల్ మైన్స్ మినరల్ రిసోర్సెస్ కొనుగోలుకి బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు హిందాల్కో పేర్కొంది. బంధా కోల్ బ్లాకు లీజ్ హక్కులు కలిగిన ఈఎంఐఎల్ మైన్స్‌లో 100 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు వెల్లడించింది. హిందాల్కో షేరు బీఎస్ఈలో 0.7% బలపడి రూ. 663 వద్ద ముగిసింది.

## యాక్సెంచర్ గుడ్‌న్యూస్..





### 15వేల మందికి ప్రమోషన్లు

ప్రముఖ ఐటీ సేవల సంస్థ యాక్సెంచర్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ ఉద్యోగుల్లో 50 వేలమందికి ప్రమోషన్లు ఇవ్వనుంది. భారత్‌లోని 15 వేల మంది ఉద్యోగులకు ఉద్యోగోన్నతి కల్పించనుంది. కన్సల్టింగ్ సేవలకు డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఇప్పటికే ప్రమోషన్లు ఆరు నెలలు వాయిదా పడ్డాయి. ఉద్యోగుల్లో మనోస్థైర్యాన్ని నింపేందుకు జూన్‌లో ప్రమోషన్లు ఇవ్వనుంది. ఈ మేరకు ఇంటర్నల్ మెమోలు పంపుతోందని 'బ్లూమ్‌బెర్గ్' వార్తా సంస్థ పేర్కొంది. భారత్‌లో 15 వేలు, యూరప్‌లో 11 వేలు, పశ్చిమాసియా, ఆఫ్రికాలో కలిపి 11వేలు, అమెరికాలో 10 వేల మంది చొప్పున ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు కంపెనీ తమ సిబ్బందికి పంపిన అంతర్గత సమాచారంలో తెలిపింది. ప్రస్తుతం యాక్సెంచర్‌లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 8 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. మొత్తం సిబ్బందిలో జూన్‌లో 6 శాతం మంది సిబ్బంది ప్రమోషన్లు అందుకోనున్నారు. వాస్తవానికి డిసెంబర్‌లోనే ప్రమోషన్ల ప్రక్రియ జరగాల్సిఉంది. కీలక విభాగల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు బేస్ పే పెరగనుంది. అయితే బోనస్, పనితీరు ఆధారిత ఈక్విటీపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. కొవిడ్ సమయంలో ఐటీ సేవలకు వచ్చిన డిమాండ్‌కు అనుగుణంగా యాక్సెంచర్ కూడా ఇతర కంపెనీల తరహాలో పెద్దసంఖ్యలో ఉద్యోగుల్ని నియమించుకుంది. ఐటీ సేవలకు ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడంతో 2023లో ఏకంగా 19 వేల మందిని తొలగించింది.




## గంధపు దండే రాజీవ్ ప్రాణాలు తీసిందా?



న్యూఢిల్లీ:అది 1991, మే 21.. తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్‌లో యావత్‌దేశం కంటతడిపెట్టే ఉదంతం చోటుచేసుకుంది. నాటి దేశ యువ ప్రధాని రాజీవ్‌గాంధీ విద్రోహుల ఘాతుకానికి బలయ్యారు. ఇంతకీ నాడు రాజీవ్ హత్య ఎలా జరిగింది? ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాజీవ్ గాంధీ ఎలా ప్రాణాలు కోల్పోయారు? వివరాల్లోకి వెళితే.. పెరంబుదూర్.. చెన్నైకి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతం. నాడు రాజీవ్ గాంధీ ఎన్నికల ప్రచారం చేయాల్సిన ప్రాంతం ఇదే. ఇందిరాగాంధీకి సన్నిహిత మిత్రురాలైన మరకతం చంద్రశేఖర్ అనే సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు అక్కడి నుంచే పోటీ చేస్తుండడంతో ఆమె తరఫున ప్రచారం చేయడానికి రాజీవ్‌గాంధీ ఒప్పుకున్నారు. దీంతో పెరంబుదూర్‌లోని ఒక మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేసిన నిర్వాహకులు రాజీవ్ వచ్చేవరకు ప్రజలను ఉత్సాహపరిచేందుకు సంగీత కార్యక్రమం ఏర్పాటు చేశారు. జరగబోయే దారుణం తెలియని ప్రజలు రాజీవ్‌ను చూడడానికి తండోపతండాలుగా తరలి వచ్చారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆర్‌కే రాఘవన్ సభాస్థలి వద్ద సెక్యూరిటీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దాదాపు 300 మంది పోలీసు సిబ్బంది కాపలాగా ఉన్నారు. ఈ ఏర్పాట్లు రాఘవన్‌కు సంతృప్తి కలిగించలేదు. రాజీవ్ నడిచే ఎర్ర తివాచీకి ఇరు వైపులా కట్టిన బారికేడ్లు గట్టిగా లేవన్నారు. ఈ వాదనను స్థానిక నేతలు పట్టించుకోలేదు. జనాన్ని కంట్రోల్ చేసే బాధ్యతను మరకతం అసిస్టెంట్ ఏజే దాస్‌కు అప్పగించారు. రాజీవ్ వద్దకు ఎవరిని అనుమతించాలనే జాబితాను ఆయనే చూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న లతా కన్నన్.. తన కుమార్తె కోకిలను ఆ లిస్ట్‌లో చేర్చాలంటూ దాస్‌పై ఒత్తిడి తెచ్చారు. లతా కన్నన్ మరకతం కుమార్తె లతా ప్రియకుమార్ దగ్గర పని చేస్తుండేవారు. అయితే లతా కన్నన్ ఎంత బతిమాలినా దాస్ ఒప్పుకోలేదు. చివరకు లతా ప్రియాకుమార్ చెప్పడంతో రాజీవ్‌కు అభివాదం చేసే 24మందిలో కోకిలను చేర్చడానికి ఒప్పుకున్నాడు. ఆ సమయానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ వైజాగ్ నుంచి బయల్దేరడానికి రెడీ అవుతున్నారు. అయితే విమానంలో లోపం ఏర్పడినట్లు కెప్టెన్ చందోక్ గుర్తించారు. కమ్యూనికేషన్ సిస్టమ్ పని చేయడం లేదని కనుక్కున్నారు. స్వతహాగా పైలట్ అయిన రాజీవ్ దానిలోని లోపాన్ని సరిచేసే ప్రయత్నం చేశారు. కానీ లాభం లేకపోయింది. ఇక ప్రయాణం లేదని అనుకుంటూ రాజీవ్ హోటల్‌కు వెళ్లిపోయారు. పరిస్థితి అలాగే ఉంటే రాజీవ్ బతికే ఉండే వారేమో కానీ కాసేపటికే ఫ్లైట్ రిపేర్ అయిందంటూ సమాచారం రావడంతో రాజీవ్ తిరిగి విమానం వద్దకు వచ్చేశారు. సాయంత్రం 6.30కి రాజీవ్ స్వయంగా ఫ్లైట్ నడుపుతూ రాత్రి 8.20 నిమిషాలకు మద్రాస్‌లోని మీనంబాకం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి బుల్లెట్ ప్రూఫ్ కారులో మరకతం చంద్రశేఖర్, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు వాళప్పాడి రామ్మూర్తి, పర్సనల్ సెక్యూరిటీ అధికారులతో కలసి రాజీవ్ బయల్దేరారు. న్యూయార్క్ టైమ్స్, గల్ఫ్ న్యూస్ పత్రికలకు కారులో ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన దారిలో పోరూరు, పూనమల్లిల్లో ప్రసంగించారు. అలా పెరంబుదూర్ వైపు ఆయన ప్రయాణం సాగింది. రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో రాజీవ్ పెరంబుదూర్ చేరుకున్నారు. రాజీవ్ రాకతో సభా ప్రాంగణం సందడిగా మారిపోయింది. ముందుగా సభా స్థలి దగ్గర్లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాల వేసిన రాజీవ్ అక్కడి నుంచి సభా ప్రాంగణం వద్దకు చేరుకున్నారు. రాజీవ్‌ను చూడడానికి ప్రజలు పోటీపడ్డారు. ఆయనకు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి ప్రయత్నించారు. ఇదే సమయంలో లతా కన్నన్ తన కూతురుతో సహా స్టేజీ దగ్గరకు చేరుకున్నారు. అయితే ఇంతలో ఊహించని విధంగా కళ్లద్దాలు పెట్టుకున్న ఓ యువతి.. గంధపు దండ చేతిలో పట్టుకొని లోపలికి వచ్చేసింది. మరో ఇద్దరు అమ్మాయిలు నళిని, శుభలతో కలసి మహిళా విభాగంలో కూర్చుంది. రాజీవ్ చకచకా నడుస్తున్నారు. ఆయన వెంట మరకతం చంద్రశేఖర్ కార్యకర్తలను అదుపు చేస్తూ, పరుగులు పెడుతున్నారు. స్టేజి వద్దకు వచ్చిన రాజీవ్ అభిమానుల నుంచి అభివాదాలు, పూలమాలలు స్వీకరిస్తున్నారు. లత కన్నన్ కూడా తన కూతురు కోకిలని పరిచయం చేసింది. ఇదే అదనుగా కోకిల వెనన నిలుచున్న కళ్లద్దాల యువతి.. రాజీవ్ ముందుకు రావడానికి ప్రయత్నించింది. ఐతే మహిళా ఎస్ఐ అనసూయ ఆమెను ఆపేయడంతో ఆ యువతి నిరాశ చెందింది.

## యూట్యూబ్‌లో జ్యోతి మల్హోత్రా సంపాదన ఎంతంటే..?



న్యూఢిల్లీ: పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేశారనే ఆరోపణలతో 'ట్రావెల్ విత్ జో'పేరిట ట్రావెల్ వ్లాగ్ నిర్వహిస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాను మే 17 పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో పలువురు ఆమెకు సంబంధిం చిన వివరాలు తెలుసుకునేందుకు సెర్చ్ ఇంజిన్‌ను ఆశ్రయిస్తున్నారు. జ్యోతి మల్హోత్రా అరెస్టు ఆన్‌లైన్ కమ్యూనిటీ ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేంది. మల్హోత్రా.. భారత్‌తోపాటు విదేశాలలో తన ప్రయాణిస్తూ, వాటిని డాక్యుమెంట్ చేయడం ద్వారా ప్రజాదరణ పొందారు. యూట్యూబ్‌లో ఆమెకు 3.77 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. అలాగే ఇన్‌స్టాగ్రామ్‌లో1.33 లక్షల మంది అనుచరులు ఉన్నారు. జ్యోతి మల్హోత్రా యూట్యూబ్ వ్యూవర్ షిప్ విషయానికొస్తే ఆమె రూపొందించిన ఒక్కో వీడియోకు 50 వేల వీక్షణలు దక్కుతుంటాయి. ఆమె సాధారణంగా నెలకు 10 వీడియోలను పోస్ట్ చేస్తుంటారు.

## పాకిస్తాన్‌లో ఘోరం

### స్కూల్ బస్సుపై ఆత్మాహుతి దాడి.. ఐదుగురు మృతి



క్వెట్టా: పాకిస్తాన్‌లోని నైరుతి ప్రాంతంలో బుధవారం ఒక స్కూల్ బస్సుపై జరిగిన ఆత్మాహుతి కారు బాంబు దాడిలో ముగ్గురు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందారు. ఈ ఘటనలో 38 మంది గాయపడ్డారు. ఈ వివరాలను అసోసియేటెడ్ ప్రెస్ వెల్లడించింది. బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోని ఖుజ్దార్ జిల్లాలో ఒక బస్సు చిన్నారులను పాఠశాలకు తీసుకెళుతుండగా, ఈ దాడి జరిగిందని స్థానిక డిప్యూటీ కమిషనర్ యాసిర్ ఇక్బాల్ తెలిపారు. పలువురు చిన్నారుల పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న భద్రతా దళాలు సంఘటనా స్థలానికి చేరుకుని, ఆ ప్రాంతాన్ని సీజ్ చేశాయి. గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ దాడికి ఏ గ్రూపు బాధ్యతను ప్రకటించలేదు. అయితే పోలీసులు బలూచ్ వేర్పాటువాద గ్రూపులను అనుమానిస్తున్నారు. ఈ ప్రావిన్స్‌లో జరిగిన దాడుల్లో ఎక్కువ శాతాన్ని బీఎల్‌ఏనే చేసింది. గత మార్చిలో బలూచిస్తాన్‌లో రైలుపై జరిగిన దాడిలో బీఎల్‌ఏ తిరుగుబాటుదారులు 33 మందిని హతమార్చారు.

## 7 కంపెనీల ఐపీఓలకు సెబీ ఆమోదం

### రూ.3,000 కోట్ల సమీకరణ

ఏడు కంపెనీల పబ్లిక్ ఇష్యూల దరఖాస్తులకు సెబీ ఆమోదముద్ర వేసింది. ఈ ఏడు కంపెనీల్లో విద్యా రుణాలు అందించే క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ (గతంలో హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్), శ్రీ లోటస్ డెవలపర్స్, యూరో ప్రతీక్, క్యాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్, జారో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, జెసన్స్ ఇండస్ట్రీస్, జెమ్ ఏరోమాటిక్స్ ఉన్నాయి. ఇవి మొత్తంగా రూ.3,000 కోట్ల వరకు సమీకరించే అవకాశం ఉంది. క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రి-ఫిల్లింగ్ పద్ధతిలో సెబీకి తొలి పబ్లిక్ ఆఫర్‌కు (ఐపీఓ) సంబంధించిన ముసాయిదా పత్రాలను సమర్పించింది. ఈ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటే ముసాయిదా పత్రాల్లోని వివరాలను కంపెనీలు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉండదు. శ్రీ లోటస్ డెవలపర్స్ రూ.792 కోట్లు సమీకరించాలని అనుకుంటోంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారానే ఈ ఇష్యూ ఉండనుంది. యూరో ప్రతీక్ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరగనుంది. రూ.730 కోట్ల విలువైన షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు. క్యాలిబర్ మైనింగ్ లాజిస్టిక్స్ ఐపీఓ ద్వారా రూ.600 కోట్లు సమీకరించాలని భావిస్తోంది. ఇందులో రూ.500 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో రూ.100 కోట్ల షేర్లను విక్రయించాలని అనుకుంటోంది. జారో ఇన్‌స్టిట్యూట్ రూ.170 కోట్ల విలువైన తాజా షేర్లను, ఓఎఫ్ఎస్ ద్వారా ప్రమోటర్లు మరో రూ.400 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. జెసన్స్ ఇండస్ట్రీస్ రూ.300 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేయడంతో పాటు ఓఎఫ్ఎస్‌లో 94.61 లక్షల షేర్లను ప్రమోటర్లు విక్రయించనున్నారు.

## నటి రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బిగ్ ట్విస్ట్



బెంగళూరు: నటి రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. నటి గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కర్ణాటక హోంమంత్రి పర్వమేశ్వరకు సంబంధం ఉన్నట్లు దర్యాప్తు సంస్థ ఈడీ గుర్తించింది. హోంమంత్రి పరమేశ్వర సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పరమేశ్వర విద్యాసంస్థలకు రన్యారావులకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ నిర్ధారించింది. ఈ క్రమంలో బుధవారం పరమేశ్వర విద్యా సంస్థలపై ఈడీ అధికారులు దాడులు చేశారు. తన సోదాల్లో సిద్ధార్థ కాలేజీ నగదు లావాదేవీల్ని ఈడీ పరిశీలించింది. ఈడీ అధికారులు దాడుల సమయంలో పరమేశ్వర ఇంట్లో లేరని, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన పనుల్లో నిమగ్నమైనట్లు సమాచారం. వ మార్చి 3న బెంగళూరు విమానాశ్రయంలో రన్యా రావు అరెస్టు తర్వాత, కర్ణాటక మంత్రులు, మాజీ మంత్రులు సహా రాజకీయ నాయకులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని అనుమానించేలా పలు ఆధారాలు బయటపడ్డాయి. రన్యారావు వివాహానికి కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హోంమంత్రి పరమేశ్వరలు పెళ్లికి హాజరైన ఫొటోలో వెలుగులోకి వచ్చాయి. దీంతో రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రాజకీయ రంగుపులుముకుంది. స్మగ్లింగ్ కేసులో కాంగ్రెస్ నేతలకు సంబంధాలు ఉన్నాయంటూ బీజేపీ ఆరోపించింది. ఆ ఆరోపణల్ని కాంగ్రెస్ ఖండించింది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తిరస్కరించారు. బీజేపీ తమ మంత్రులపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, కేవలం అవి అసత్య ప్రచారాలేనని స్పష్టం చేశారు. బంగారం స్మగ్లింగ్ కేసులో నటి రన్యారావు బెయిల్‌పై విడుదలయ్యారు. బెంగళూరు ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ విశ్వనాథ్ చన్నబసప్ప గౌడర్ బెయిల్ మంజూరు చేశారు. ఇద్దరు ష్యూరిటీలతో పాటు, ఒక్కొక్కరికి రూ.2 లక్షల పూచీకత్తుతో విడుదల చేశారు.

## హార్ట్ ల్యాంప్'కు బుకర్ ప్రైజ్.. కన్నడ రచయిత్రి బాను ఏం రాశారు?

బెంగళూరు: కర్ణాటకకు చెందిన ప్రముఖ రచయిత్రి బాను ముష్తాక్ రచించిన చిన్న కథల సంకలనం 'హార్ట్ లాంప్' 2025 అంతర్జాతీయ బుకర్ ప్రైజ్‌కు ఎంపికయ్యింది. దీపా భస్తి కన్నడ నుండి ఆంగ్లంలోకి ఈ పుస్తకాన్ని అనువదించారు. ప్రతిష్టాత్మక సాహిత్య పురస్కారం అందుకున్న మొట్టమొదటి కన్నడ పుస్తకంగా 'హార్ట్ లాంప్' గుర్తింపు పొందింది. 'హార్ట్ లాంప్'లో ముష్తాక్ రాసిన 12 చిన్న కథలు ఉన్నాయి. ఈ పుస్తకం 2024లో ఇంగ్లీష్ పెన్ అనువాద అవార్డును కూడా గెలుచుకుంది. ఈ పుస్తకం షార్ట్‌లిస్ట్‌కు ఎంపికైనప్పుడు ముష్తాక్ మాట్లాడుతూ 'ఇది ఒక పెద్ద విజయం. నేను దీనిని పాఠకులకు, కన్నడ ప్రేమికులకు మంచి హృదయాలు కలిగిన భారతీయులకు అంకితం చేస్తున్నాను. నా కథలు సామాజిక సంక్షోభాలు, భావోద్వేగాలు, వ్యక్తిగత ప్రతిస్పందనల నుండి ఉద్భవించాయి. వీటిలో కొన్ని కథలు రాయడానికి ఒక వారం పట్టింది, కొన్నింటికి పది రోజులు పట్టింది. ప్రేరణ అవసరం లేదు. బాధ, నిస్సహాయత, కోపం మాత్రమే సరిపోతుంది.

## పూజా ఖేడ్కర్ హంతకురాలో, తీవ్రవాదో కాదు: సుప్రీంకోర్టు

### మాజీ ట్రైనీ ఐఏఎస్ పూజా ఖద్కర్‌కు బెయిల్ మంజూరు



ఢిల్లీ: మాజీ ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేడ్కర్‌కు బెయిల్ మంజూరైంది. నకిలీ సర్టిఫికెట్ కేసులో బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు.. పూజ హంతకురాలో, తీవ్రవాదో కాదంటూ కీలక వ్యాఖ్యలు చేసింది. బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మల ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కేసు తీవ్రత, వాస్తవాలు, పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని.. పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసి ఉండాల్సిందంటూ సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇప్పుడు పూజ అన్నీ కోల్పోయింది.. ఎక్కడా ఆమెకు ఉద్యోగం దొరికే అవకాశం కూడా లేదన్న ధర్మాసనం.. ఈ కేసు దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని సూచించింది. కాగా, నకిలీ సర్టిఫికెట్లతో ఐఏఎస్‌కు ఎంపికైన పూజ ఖేడ్కర్‌ను శిక్షణ నుంచి యూపీఎస్సీ తొలగించిన సంగతి తెలిసిందే. ఐఏఎస్ రూల్స్ 1954 ప్రకారం ఆమెపై చర్యలు తీసుకున్నట్లు అధికార ఉత్తర్వుల్లో పేర్కొంది. పుణెలో ఐఏఎస్ ప్రొబేషనరీ సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఖేడ్కర్‌పై ఆరోపణలు ఉన్నాయి. ట్రైనింగ్ సమయంలో అధికారిక ఐఏఎస్ నెంబర్ ప్లేట్ కలిగిన కారు, కార్యాలయం వినియోగించడంతో గత ఏడాది ఆమెపై పుణె కలెక్టర్ మహారాష్ట్ర సీఎస్‌కు లేఖ రాశారు. దీంతో ఆమెపై బదిలీ వేటు పడింది. సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక అయ్యేందుకు ఓబీసీ, వికలాంగుల కోటాలో నకిలీ ధృవీకరణ పత్రాలు సర్పించినట్లు సైతం తేలింది. అంతేగాక నిబంధనలకు మించి సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసినట్లు తెలిసింది. దీంతో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ... ఆమెను ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించింది. నకిలీ పత్రాలతో పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు గుర్తించిన యూపీఎస్సీ దానిపై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులిచ్చింది. ఆమెపై ఫోర్జరీ కేసు నమోదు చేయడంతో పాటు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది.

## సంక్షిప్తంగా..



### రాజన్న గుడి చెరువులో రెండు మృతదేహాలు లభ్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 21 (జనంసాక్షి):** వేములవాడ రాజన్న గుడి చెరువులో రెండు గుర్తు తెలియని మగ మృతదేహాలు బుధవారం మధ్యాహ్నం కనిపించాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గజ ఈతగాళ్లు మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలు చాలావరకు పాడైపోయినట్లు తెలుస్తోంది. వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

### తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి



**ముస్తాబాద్ మే 21(జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో తాటి చెట్టు పై నుండి పడి పెద్దూరి బలరాం గౌడ్ 50 మృతి చెందాడు కొండాపూర్ కు చెందిన పెద్దూరు బలరాం గౌడ్ తన దినచర్యలో భాగంగా మంగళవారము తాటి చెట్టు పైకి వెళ్లి కొమ్మలు కొట్టు క్రమములో ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం బంధువులకు సమాచారం ఇచ్చిన ఆచూకీ దొరకలేదని బుధవారం ఉదయం తాటి చెట్టు పరిసరాల్లో చూడగా చెట్టు పొదల్లో మృతి చెందిన బలరాం గౌడ్ మృతదేహం ఉండడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు మృతునికి భార్య పద్మ ముగ్గురు కుమారులు ఉన్నట్లు తెలిపారు పేద కుటుంబం అయినా బలరాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు గీతా కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు

### వివాహ వేడుకలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**ముస్తాబాద్ మే 21 (జనంసాక్షి):** ముస్తాబాద మండల కేంద్రంలోని మాజీ బీజేపీ మండల అధ్యక్షులు మెరుగుఅంజాగౌడ్ కూతురు వివాహ వేడుకలో పాల్గొని వదూవర్లను ఆశీర్వదించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. చిట్లేని శ్రీనివాసరావు, పూస బాలయ్య, జిల్లా నాయకులు మండలంలో ఉన్న ఉన్నటువంటి వివిధ పార్టీ నాయకులు. అధికారులు పాల్గొన్నారు

### నూతన వధువరులను ఆశీర్వదించిన కొండూరి



**ముస్తాబాద్(జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కొంక రాజు కుమారుడు కొంక రాము తీక్షణ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దంపతులకు మెమెంటాను (జ్ఞాపకగా ) అందజేసిన నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు.రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగన్న.ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు , జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తాళ్ల రాజు,ముక్క మల్లయ్య, రిపోర్టర్ శేఖర్, బండి ఎల్లం,శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేష్, పరిదిపేట వెంకటేష్, శేఖర్ పాల్గొన్నారు

# శరవేగంగా ఇందిరమ్మ ఇళ్లు

- నిర్మాణ పనులు నెలరోజుల్లోగా ప్రారంభించాలి
- పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా రూ. లక్ష రుణం
- వచ్చే దసరా, దీపావళి పండుగలు నూతన గృహంలో జరుపుకోవాలి..
- రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు
- పంపిణీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**తంగళ్ళపల్లి (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించీ వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్దిదారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ తంగళ్ళపల్లి మండలం లో రెండో విడత క్రింద 500 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో రెండో విడత కింద 500 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని వెల్లడించారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న 29 గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి షరీపుద్దీన్, మారెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూపా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నరసింగం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తాసి ల్దార్ జయంత్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బదిలీ విధానాన్ని రద్దు చేయాలి

**ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ గుండేటి శ్రీనివాస్**
**నల్ల బ్యాడ్జీలతో నిరసన మేనేజర్‌కు వినతి పత్రం**



గోదావరిఖని, జనంసాక్షి:సింగరేణిలో నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్కులర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గోదావరిఖని2 వ గనిలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ గుండేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి గని మేనేజర్ దొంత వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండేటి శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని సింగరేణి యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీనిబంధనల ఉత్తర్వులు పూర్తిగా కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఇలాంటి ఉత్తర్వులపై కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం అందజేశారని ఆయన తెలిపారు. 136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగుల బదిలీ ల ఉత్తర్వులు కఠినంగా ఉన్నాయని ఈ సర్కులర్ విధానాలు సింగరేణి కార్మికుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని అన్నారు.సింగరేణి సంస్థఅభివృద్ధి అభ్యున్నతి కోసం సంస్థ ను లాభాల బాట దిశలో నడిపించే కార్మిక వర్గం కోసం ఐ ఎన్ టి యు సి ఎల్లప్పుడు కార్మికుల పక్షాన అండగా ఉంటూ పోరాటం చేస్తుందని అన్నారు.నూతన బదిలీ విధానం సర్కులర్లను వెంటనే రద్దు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామని గుండేటి శ్రీనివాస్ హెచ్చరించారు.బ్రాంచ్ కార్యదర్శి గుండేటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు సిరిపురం నరసయ్య ఫిట్ కార్యదర్శి,సెంట్రల్ కమిటీ నాయకులు అన్వేష్ ,ఆరెపల్లి హరీష్, ఖాదర్ పాషా,వెంకట స్వామి,వెంకట్రాంరెడ్డి, రహీం,శ్రీనివాస్,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం తహశీల్దార్‌గా దత్తుప్రసాద్‌రావు



**రామగుండం, జనంసాక్షి :** రామగుండం తహశీ ల్దార్‌గా బీరుకూరి దత్తుప్రసాద్‌రావు నియమితుల య్యారు.చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం ఆర్డర్ జారీ చేశారు. దత్తుప్రసాద్‌రావు గతంలో ఆసిఫాబాద్- కొము రంభీం జిల్లాలో విధులు నిర్వహించారు.అయితే దత్తుప్రసాద్‌రావును రామ గుండం తహశీల్దార్‌గా నియమితులయ్యారు .కాగా, పెద్దపల్లి జిల్లాలో పలువురు తహశీల్దార్లు బదిలీ అయ్యారు.

## పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



బోధన్ (జనంసాక్షి) : బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్, పాన్ గల్లి, రాకాసిపేట్ వార్డులలో బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించడంతో పాటు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ పథకం ద్వారా వారి సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, బోధన్ మున్సిపల్ మాజీ చైర్మన్ తూము పద్మ, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడంతో పాటు మున్సిపల్ కార్యాల యంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

### అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



సైదాపూర్ (జనంసాక్షి):సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామంలో రహదారిపై బైటయించి నిరసన గ్రామస్థులు మాట్లాడుతూ భూమి ఉండి ఆర్థికంగా స్థిరపడిన కుటుంబాలకి ఇండ్లు రావడం ఏమిటని ఏమిటని అడిగారు మాకు ఎటువంటి భూమి లేదు ఆర్థికంగా కూడా లేవు ఉండడానికి సరైన ఇండ్లుకూడా లేవు ఇల్లు లేక కమిటీ హాల్లో జీవనం కొనసాగిస్తున్నాం మాకు ఇల్లు జాగా ఉండి కూడా గతంలో ఎమ్మార్వో అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మా పేర్లు వచ్చాయి కానీ మా పేర్లను తొలగించి అనర్హులకు వచ్చాయన్నారు మా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదు కాంగ్రెస్ పార్టీకి సంబందించిన కొంతమందికి వచ్చాయి నిరుపేద కుటుంబానికి చెందిన ఒంటరి మహిళా అయినకూడా ఇందిరమ్మ ఇల్లు రాలేదు మరొమారు పూర్తి విచారణ జరిపి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని అనర్హులని తొలగించి నిరుపేదలమైన మాకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా చూడాలని ఆవేదన వెక్తం చేసారు జ్యోతి. శ్రీనివాస్' రజిత. లక్ష్మి. నర్సయ్య. లక్ష్మి. అంబాలా మహేశ్వరీ. వెంకటి. జ్యోతి. వెంకవ్వ. పద్మ. కుమారస్వామి. ఉమా. నాగరాజులు ఉన్నారు

### గైరుహాజరు లేకుండా విధులు నిర్వహించాలి

**ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య**
**కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత**

యైటింక్లయిన్ కాలని (జనంసాక్షి): గైరుహాజరు లేకుండా విధులు నిర్వహించాలని నూతనంగా ఎంపికైనా ఉద్యోగులకు ఏరియా జీఎం బండి వెంకటయ్య సూచించారు. బుధవారం జీఎం కార్యాలయ ఆవరణలో కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన / మెడికల్ ఇన్వలిడేషన్ అయినటువంటి 18 మంది మాజీ ఉద్యోగుల



వారసులకు నియామక పత్రాలు అందజేసి మాట్లాడారు. గైరుహాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో, భూగర్భ గనులలో అన్నిరకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయలని కోరారు. వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగ నియామక పత్రాల అందుకున్న వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజీఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డిజీఎం (ఐఇడీ) మురళీకృష్ణ, డివైపిఎం వంశీధర్, నాయకులు అన్నారావుచ మాజీ ఉద్యోగుల వారసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ సేవలు ఆదర్శనీయం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను బుధవారము వేములవాడలోని తిప్పాపురం లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారన్నారు. సైన్స్ ని ప్రోత్సహించరని,టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని,యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారన్నారు. రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం,ఇండియ, శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమలో పట్టణ,అర్బన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరంపు రాకేష్ నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్త్రాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్, ముప్పిడి శ్రీధర్, వలి నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపునకు కృషి చేయండి

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు**



గోదావరిఖని, జనంసాక్షి :బొగ్గు రంగంలో పెన్షనర్లకు పెన్షన్ పెంపుదల కోసం కృషి చేయాలని కేంద్ర బొతగ్గు, గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డిని మంగళవారం న్యూఢిల్లీలోని శాస్త్రీ భవన్‌లో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ బీ.కే.శ్రీనివాస్, పీ.కె.సింగ్‌రాథోడ్ కోరారని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్లు దండంరాజు రాంచందర్‌రావు, ఆళవందార్ వేణుమాదవ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బొగ్గు రంగంలో పెన్షనర్ల దుస్థితి, వేగవంతమైన సంస్కరణల ఆవశ్యకత గురించి ఆయనకు వివరించారని, తక్కువ పెన్షన్‌తో బతికే బొగ్గు పెన్షన్ల బాదలను మంత్రివర్యులకు వివరించడంతో పాటు కోల్ ఇండియా సింగరేణి బొగ్గు పెన్షనర్లను వేధిస్తున్న సమస్యలను, చాలా కాలం రకితం పదవీ విరమణ చేసిన వారి దయనీయ స్థితిని పరిష్కరించడానికి బొగ్గు గనుల మంత్రిత్వశాఖ వెంటనే జోక్యం చేసుకోవాలిని అసోసియేషన్ ప్రతినిధులు అభ్యర్థించారని వారు తెలిపారు. ప్రస్తుత పెన్షన్ సరిపోక పెన్షనర్లు ఆకలితో అలమటిస్తున్న పేద పెన్షనర్ల దుస్థితి. పెన్షన్‌ను పెంచడానికి వేగవంతమైన సంస్కరణల కోసం కేంద్ర మంత్రి జోక్యం చేసుకోవాలి కోరారరని, ఇందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తున్నామని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్ల అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్లు దండంరాజు రాంచందర్‌రావు, ఆళవందార్ వేణుమాదవ్ తెలిపారు.



## యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు ఘనత రాజీవ్‌దే

రాయికల్ మే21 (జనంసాక్షి):ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వామ్యం చేసేందుకు ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్ళకు తగ్గించిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 61వ సవరణ శాసనసభ,లోక్ సభలో ఓటు వేసే వయస్సును 21 నుండి18 సంవత్సరాలకు తగ్గించేందుకు భారత రాజ్యాంగంలోని 326వ ఆదికరణ సవరణ బిల్లును 1989 మార్చి28 న ఆమోదం చేశారన్నారు .తుది శ్వాస వరకు దేశం కోసమే బతికిన మహానేత భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృషితో పాటు చేశారని కేంద్రం నుండి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు అందించేందుకు మార్గం సుగమం చేశారని గుర్తు చేశారుకాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య, షాకీర్,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,షంషీర్, వాసం దిలీప్,తలారి రాజేష్,కడకుంట్ల నరేష్,హరీష్ రావు,పొన్నం శ్రీకాంత్,రాకేష్ నాయక్,మసూద్, బొమ్మకంటి నవీన్,అశోక్,సాగర్,సంతోష్,రాజేష్,ఆకుల రాజేందర్,మండ రమేష్,నరసింహారెడ్డి,కుంట గంగారెడ్డి,గుండేటి ఆనందం,శివ,రమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



### రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతి

**యైటింక్లయిన్ కాలని మే 21 (జనంసాక్షి) :** భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో కాలని పట్టణ కాంగ్రెస్ శ్రేణులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... డిజిటల్ ఇండియా, కంప్యూటర్ విప్లవ పితామహుడు, ఆధునిక భారతదేశ సృష్టి కర్తయని అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును 'ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ, దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండేటి రాజేష్, మల్లారెడ్డి తిరుపతి రెడ్డి. అనుము రాములు, దేవనపల్లి చక్రపాణి. మెతుకు అవినాశ్ తదితరులు పాల్గొన్నారు.



### అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన

**మాజీ జడ్పిటిసి జంగిలి సునీత దేవి**

ఇబ్రహీంపట్నం, మే 21,(జనంసాక్షి) మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ జడ్పిటిసి సభ్యులు జంగిలి సునీత దేవి ప్రత్యేక చొరవ తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సహకారంతో రూ.1 లక్ష 4 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదారుడు గౌడ సంఘం మండల అధ్యక్షుడు బుసరపు రాజేశ్వర్ తనయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బుసరపు సాయి ప్రసాద్ కి అండగా జంగిలి సునీత దేవి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందించడం జరిగింది.ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో నవతెలంగాణ పున:నిర్మాణం జరుగుతోందని,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అన్ని రంగాల్లో తెలంగాణ ముందుకు ధూసుకు పోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.. అదే విధంగా లబ్ధిదారు మాట్లాడుతు చెక్కు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వానికి జంగిలి సునీత దేవి కి కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్

- సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా..
- యూనిట్ ల వారిగా టాప్ 10 ఎంపికలో రామగుండం పోలీస్ కమీషనరేట్ కు మూడవ స్థానం..



**గోదావరిఖని, జనంసాక్షి:** రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ అండ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపిక లో అంతర్గం పోలీస్ స్టేషన్ కు మూడవ స్థానం లభించింది.ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ పోలీస్ శాఖ గురించి, స్టేషన్ల లోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుం టున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. క్యూఆర్ కోడ్ అండ్ సీ ఎఫ్ సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిజిపి ఆదేశాల మేరకు టాప్ 10 యూనిట్ లను ఎంపిక చేయడం జరిగింది అందులో యూనిట్ ల వారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మూడవ స్థానం సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం జరిగింది. ఇట్టి అవార్డులను జితేందర్ చేతుల మీదుగా కమీషనరేట్ తరుపున మంచిర్యాల డీసీపీ భాస్కర్, అంతర్గం ఎస్ఐ వెంకట్ అందుకోవడం జరిగింది. సమాజానికి వారు వారి అంకితభావంతో కూడిన అమూల్యమైన సేవ అందిచడం పోలీసులు ప్రజలకు సేవలను మెరుగుపరచడానికి వీలు కల్పించింది అని రాష్ట్ర వ్యాప్తంగా ఇట్టి గుర్తింపు పొందడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ మీకోసమే ఉన్నదనే భరోసా నమ్మకం కల్పిస్తూ విధులు నిర్వహిస్తూన్న పోలీస్ అధికారులను, సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ అన్ని పోలీస్ స్టేషన్లలో, ఉన్నతాధికారుల కార్యాలయాల వద్ద, సోషల్ మీడియా, పోలీస్ వెబ్‌సైట్లల్లో అందుబాటులో ఉంటుందని క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే అందులో పోలీసుల పనితీరు గురించి ప్రశ్నలు ఉంటాయని వాటికి సమాధానాలు టైప్ చేసి పంపాలని లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం పంపవచ్చు అని అదే విధంగా ఎఫ్ఐఆర్ గురించి, ఈ చలాన్ (ట్రాఫిక్ ఉల్లంఘనలు), పాస్‌పోర్టు ధ్రువీకరణ, ఇతర అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని సీపీ తెలిపారు. ప్రస్తుత పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయాలు విశ్లేషించి వాటి ఆధారంగా పోలీస్ సేవల ప్రమాణాలు మెరుగుపర్చకొని తద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని కావున ప్రజలు తమ అభిప్రాయంలను, సలహాలు, సూచనలు తెలపగలరు అని ఈ సందర్భంగా సీపీ సూచించారు.

## ఐపీఎల్ నా జీవితాన్ని మార్చేసింది: విప్రాజ్ నిగమ్



దిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండర్ విప్రాజ్ నిగమ్, ఐపీఎల్ తన జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చిందని చెప్పాడు. క్రికెట్ దిగ్గజాలతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవడం ద్వారా తన ఆట గణనీయంగా మెరుగైందని ఆనందం వ్యక్తం చేశాడు. దిల్లీ క్యాపిటల్స్ రూ.50 లక్షలకు విప్రాజ్‌ను వేలంలో దక్కించుకున్న సంగతి తెలిసిందే. దీంతో అతడు ఐపీఎల్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో రాణిస్తున్నాడు.

"ఐపీఎల్ నా జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చింది. సీనియర్ ఆటగాళ్లతో మైదానంలో ఆడటం, వారి నుంచి ఆటలో మెళకువలు నేర్చుకోవడం నాకు అమూల్యమైన అవకాశం. దిల్లీ క్యాపిటల్స్ నన్ను ఎంపిక చేసినప్పుడు నా కోచ్‌లు, యాజమాన్యంతో చర్చించాను. లీగ్, దేశవాళీ క్రికెట్‌లో వారు నా బ్యాటింగ్‌ను గమనించారు. ఆల్‌రౌండర్‌గా పాత్ర పోషించాలని వారు నాకు సూచించారు. అందుకే బ్యాటింగ్, బౌలింగ్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తున్నా" అని విప్రాజ్ తెలిపాడు.

నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కి వెళ్లిన తర్వాత తన ఆటలో వచ్చిన మార్పులను వివరిస్తూ, "ఎన్సీఏలో ముగ్గురు కోచ్‌లు నా పురోగతికి కీలకం. మొదట బ్యాటర్‌గా వెళ్లిన నేను, అక్కడ బ్యాటింగ్, బౌలింగ్ రెండూ సాధన చేశాను. లెగ్ స్పిన్నర్‌గా బౌలింగ్‌ను సీరియస్‌గా తీసుకోవాలని వారు సూచించారు. మొదట్లో పార్ట్‌టైమ్ బౌలర్‌గా కొన్ని ఓవర్లు వేసేవాణ్ని, కానీ ఎన్సీఏ తర్వాత నా ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయింది" అని విప్రాజ్ నిగమ్ చెప్పాడు.



## టెస్ట్ కెప్టెన్ తేలేది ఆ రోజే !

భారత క్రికెట్ జట్టు జూన్ 20 నుంచి ఇంగ్లండ్‌లో పర్యటించనుంది, ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం జట్టు సారథిని మే 24న ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం సెలక్షన్ కమిటీ సమావేశం తర్వాత ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడే సూచనలు ఉన్నాయి. రోహిత్ శర్మ ఇటీవల టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, నూతన టెస్ట్ కెప్టెన్ ఎంపికపై చర్చలు ఊపందుకున్నాయి. శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, రిషభ్ పంత్ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అయితే, వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా కెప్టెన్సీ రేసు నుంచి తప్పుకున్నట్లు సమాచారం. అతడు కొన్ని మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నందున, సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. మరోవైపు, శుభ్‌మన్ గిల్ టెస్ట్ జట్టులో ఇంకా స్థిరమైన స్థానం సంపాదించలేదు. ఈ నేపథ్యంలో అతడికి నేరుగా కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడంపై సెలక్టర్లలో ఒకరు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ముందుగా గిల్‌కు వైస్ కెప్టెన్‌గా అవకాశం ఇవ్వడం మంచిదని కొందరు సూచిస్తున్నారు. ఏది ఏమైనా, బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే ఈ ఊహాగానాలకు స్పష్టత వస్తుంది.

### బీసీసీఐపై ఫ్రాంచైజీలు సీరియస్

ఐపీఎల్-2025 దాదాపుగా ముగింపు దశకు వచ్చేసింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ బెర్త్‌లపై సుమారుగా స్పష్టత వచ్చేసింది. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు ప్లేఆఫ్స్ బెర్త్‌లు ఖాయం చేసుకున్నాయి. ఇంకో స్పాట్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ పోటీపడుతున్నాయి. ఇవాళ దీని పైనా క్లారిటీ వచ్చేస్తుంది. క్రమంగా అందరి చూపు ప్లేఆఫ్స్ మీదకు మళ్లుతోంది. ఈ తరుణంలో భారత క్రికెట్ బోర్డుపై ఫ్రాంచైజీలు సీరియస్ అయ్యాయని తెలుస్తోంది. సీజన్ మధ్యలో రూల్స్ మార్చడం ఏంటంటూ కేకేఆర్‌తో సహా పలు ఫ్రాంచైజీలు బీసీసీఐపై గుర్రుగా ఉన్నాయట. కోల్‌కతా అయితే ఈ విషయంపై బోర్డుకు లేఖ కూడా రాసిందట.

## ధోనీ ఐపీఎల్ రిటైర్మెంట్?

ప్రతి ఐపీఎల్ సీజన్ ప్రారంభంలోనూ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్‌పై ఊహాగానాలు తెరపైకి వస్తుంటాయి. గత సీజన్‌లో మోకాలి గాయంతో ఇబ్బంది పడిన ధోనీ, శస్త్రచికిత్స తర్వాత కోలుకుని ఈ సీజన్‌లో తిరిగి ఆడుతున్నాడు. అయిదుసార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఈ సీజన్‌లో నిరాశపరిచే ప్రదర్శనతో ఉంది. వరుసగా రెండు సీజన్‌లలో ప్లేఆఫ్స్‌కు చేరకపోవడం సీఎస్కే చరిత్రలో ఇదే తొలిసారి. 16 ఏళ్ల ఐపీఎల్ జర్నీలో కేవలం మూడుసార్లు మాత్రమే ప్లేఆఫ్స్‌కు దూరమైంది. ఈ సీజన్‌లో సీఎస్కే 13 మ్యాచ్‌లు ఆడగా, కేవలం మూడింటిలోనే విజయం సాధించి ంది. 10 మ్యాచ్‌లలో ఓడి, 6 పాయింట్లతో పాయింట్ల పట్టికలో 10వ స్థానంలో నిలిచింది. తాజాగా, మే 20న దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. మే 25న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్ ఈ సీజన్‌లో సీఎస్కేకు చివరిది. ఈ నేపథ్యంలో ధోనీ రిటైర్మెంట్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ధోనీ ఫిట్‌నెస్‌ను బట్టి అతను ఆడగలడని నిరూపించుకోవాలి. అయితే, ఇప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి సమయం ఆసన్నమైందని జోగిందర్ శర్మ అన్నారు. నేను ధోనీ స్థానంలో ఉంటే ఇప్పటికే ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి ఉండేవాణ్ణి. జట్టులో మార్పులు సహజం. ధోనీ నిష్క్రమించినా ఫ్రాంచైజీ అభివృద్ధి చెందుతుందని అతను గుర్తించాలని సంజయ్ బంగర్ అన్నారు. ఐపీఎల్‌లో కొనసాగాలా, రిటైర్ కావాలా అనేది ధోనీ శారీరక స్థితి ఆధారంగా అతనే నిర్ణయించాలి. ఈ వయసులో ఆడటం సులభం కాదు, ఫిట్‌నెస్ కోసం చాలా కష్టపడాలి.



వచ్చే సీజన్‌లో ఆడాలా, వద్దా అనేది నా శరీరం చెబుతుంది. సీజన్ ముగిసిన తర్వాత 6-8 నెలల సమయం ఉంటుంది. అప్పుడు నా శరీరం స్పందన చూసి నిర్ణయం తీసుకుంటాను. ఒత్తిడిని తట్టుకుంటే కొనసాగుతానని ధోనీ అన్నారు. ధోనీ 2008లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేసి, 277 మ్యాచ్‌ల్లో 5,439 పరుగులు (242 ఇన్నింగ్స్‌లో) సాధించాడు. అత్యధిక స్కోరు 84. 24 అర్ధశతకాలు, 375 ఫోర్లు, 264 సిక్స్‌లు కొట్టాడు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌లలో 135.17 స్ట్రైక్ రేట్‌తో 196 పరుగులు మాత్రమే చేశాడు. వికెట్ కీపింగ్‌లో మాత్రం అద్భుతమైన స్టంపింగ్‌లతో యువ ఆటగాళ్లకు ధీటుగా నిలిచాడు.

## తొలి రౌండ్‌లోనే సింధు ఓటమి



మలేషియా మాస్టర్స్‌లో భారత స్టార్ షట్లర్లు అదరగొట్టారు. ఫేవరెట్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్‌లతో పాటు కరుణాకరన్, ఆయుశ్ శెట్టిలు ముందంజ వేశారు. పురుషుల సింగిల్స్‌లో సత్తా చాటినఈ ముగ్గురు రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. అయితే.. మహిళల సింగిల్స్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన పీవీ సింధు (%ూఎ రాఱఅఎస్త్రబ%) పోరాటం ముగిసింది. ఒలింపిక్ విజేత అయిన సింధు మొదటి రౌండ్‌లోనే నిరాశపరుస్తూ ఇంటిదారి పట్టింది. కౌలాలంపూర్ వేదికగా జరుగుతున్న మలేషియా మాస్టర్స్‌లో ప్రణయ్ అదరగొట్టాడు. జపాన్‌కు చెందిన ఐదో సీడ్ కెంటా నిషిమొటోను చిత్తు చేశాడు. గంట 22 నిమిషాల పాటు సాగిన పోరులో భారత స్టార్ 21-17, 21-16తో గెలుపొందాడు. రెండో రౌండ్‌లో ప్రణయ్‌కు జపాన్ షట్లర్ యుషి తనక ఎదురువ్వనున్నాడు. ఇక మూడో సీడ్ చౌ థియెన్ చెన్‌తో జరిగిన మ్యాచ్‌లో కరుణాకరన్ అద్భుతంగా ఆడాడు. చైనీస్ తైపీ ఆటగాడైన చౌపై 21-13, 21-14తో జయభేరి మోగించి టోర్నీలో శుభారంభం చేశాడు. తర్వాతి రౌండ్‌లో క్రిస్టో పొపోవ్(ఫ్రాన్స్)ను కరుణాకరన్ ఢీ కొట్టనున్నాడు.

## సీనియర్ పేసర్ బ్యాక్



### లయన్స్ స్క్వాడ్‌లో ఫ్లింటాఫ్ తనయుడు

ఇంగ్లండ్ సీనియర్ పేసర్ క్రిస్ వోక్స్ సమ్మర్ సీజన్‌లో ఆడేందుకు మార్గం సుగమమైంది. భారత 'ఏ' జట్టుతో జరుగబోయే మూడు నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌తో ఫామ్ అందుకోవాలని వోక్స్ అనుకుంటున్నాడు. గాయం కారణంగా జట్టుకు దూరమైన ఈ స్పీడ్‌స్టర్ ఈమధ్యే కోలుకున్నాడు. టీమిండియా సీనియర్ టీమ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు వోక్స్ సిద్ధంగా ఉండాలని భావించిన ఈసీబీ.. అతడిని ఏ జట్టుతో ప్రాక్టీస్ మ్యాచ్‌లకు ఎంపిక చేసింది. ఇంగ్లండ్ లయన్స్ స్క్వాడ్‌లో బుధవారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. బలమైన భారత ఏ జట్టును ఎదుర్కొనేందుకు పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేసింది ఈసీబీ. జేమ్స్ రెవ్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది. ఆస్ట్రేలియా ఏ జట్టుపై ఇంగ్లండ్ లయన్స్ తరఫున శతకంతో చెరేగిన రాకీ ఫ్లింటాఫ్ కూడా చోటు దక్కింది. అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్న రెహ్మన్ అహ్మద్ సైతం స్క్వాడ్‌లో ఉన్నాడు. మే 30 భారత ఏ జట్టుతో తొలి మ్యాచ్‌లో తలపడనుంది. భారత్‌కు అభిమన్యు ఈశ్వరన్ నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

ఇంగ్లండ్ లయన్స్ స్క్వాడ్ : జేమ్స్ రెవ్(కెప్టెన్), ఫర్హాన్ అహ్మద్, రెహాన్ అహ్మద్, సోని బేకర్, జోర్డాన్ కాక్స్, రాకీ ఫ్లింటాఫ్, ఎమిలీయో గే, టామ్ హైన్స్, జార్జ్ హిల్, జోష్ హల్, ఎడీ జాక్, బెన్ మెక్‌కెన్నీ, డాన్ మౌస్లే, అజీత్ సింగ్ డాలే, క్రిస్ వోక్స్.'పటిష్టమైన భారత ఏ జట్టుతో సిరీస్ ఇంగ్లండ్ యువ క్రికెటర్లకు చక్కని అవకాశం. వ్యక్తిగతంగా, సమిష్టిగా రాణించేందుకు ఈ సిరీస్ ఎంతో ఉపయోగపడనుంది. అంతేకాదు అంతర్జాతీయ వేదికలపై రాణించేందుకు వీలు దొరుకుతుంది. భవిష్యత్‌లో ఇంగ్లండ్ సీనియర్ జట్టుకు ఎంపికయ్యే ఛాన్స్ కూడా రానుంది' అని ఈసీబీ పర్ఫార్మెన్స్ డైరెక్టర్ ఈడీ బార్నే తెలిపాడు.

## ఇంగ్లండ్‌కు పెద్ద షాక్

మరో వారంలో ఇంగ్లండ్ జట్టు వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనుంది. హ్యారీ బ్రూస్ సారథ్యంలో అక్కడ వన్డే, టీ20 వన్డే సిరీస్ ఆడనుంది. ఇప్పటికే స్క్వాడ్‌ను ప్రకటించేశారు కూడా. అయితే.. విండీస్ పర్యటనకు ముందే ఇంగ్లండ్‌కు పెద్ద షాక్. ప్రధాన పేసర్ జోఫ్రా ఆర్చర్ వన్డే సిరీస్‌కు దూరం కానున్నాడు. కుడి చేతి బొటన వేలికి గాయం కారణంగా ఆర్చర్ విశ్రాంతి తీసుకోనున్నాడని బుధవారం ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అయితే.. ఈ స్పీడ్‌స్టర్ స్థానంలో మరొకరిని ఈసీబీ ఇంకా ఎంపిక చేయలేదు. త్వరలోనే ఆర్చర్ బదులు స్క్వాడ్‌లోకి వచ్చే పేసర్ ఎవరో తెలియనుంది. 2109 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ హీరోగా పేరొందిన ఆర్చర్ తిరిగి 2022 నవంబర్‌లో వన్డేల్లో పునరాగమనం చేశాడు. ఆ తర్వాత రెండు మ్యాచ్‌లకే గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న అతడు.. చివరిసారిగా 2023 సెప్టెంబర్‌లో ఐర్లాండ్‌పై ఆడాడు. వెస్టిండీస్ సిరీస్‌తో మళ్లీ వన్డే అవకాశం రాగా.. గాయంతో దూరం కావాల్సి వచ్చింది.

ఇంగ్లండ్ వన్డే స్క్వాడ్ : హ్యారీ బ్రూక్(కెప్టెన్), జాకబ్ బెథెల్, బెన్ డకెట్, జోస్ బట్లర్, జో రూట్, జేమీ స్మిత్, బ్రౌడన్ కార్సే, టామ్ హర్టే, విల్ జాక్స్, సకీబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమ్ ఓవర్టన్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, టామ్ బ్యాంటన్, ఆదిల్ రషీద్.

### 12 మ్యాచుల్లో 11 వికెట్లు

ఐపీఎల్ 18వ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అద్భుతంగా రాణించిన ఆర్చర్ 12 మ్యాచుల్లో 11 వికెట్లు తీశాడు. దాంతో, వెస్టిండీస్ పర్యటనలో ఈ స్పీడ్‌స్టర్ తమకు ప్రధాన అస్త్రంగా ఉపయోగపడుతాడని ఇంగ్లండ్ భావించింది. అయితే.. అతడు కుడిచేతి బొటన వేలి గాయంనుంచి కోలుకోలేదు.

మే 4న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్ సమయంలో గాయపడిన ఆర్చర్ ఐపీఎల్ వాయిదా పడడంతో స్వదేశం వెళ్లాడు. లీగ్ పునరుద్ధరణ తర్వాతి మ్యాచ్‌లు ఆడేందుకు ఆర్చర్ తిరిగి భారత్‌కు రాలేదు. ప్రస్తుతం ఈ పేసర్ తమ బోర్డు వైద్యుల పర్యవేక్షణలో ఉంటాడని ఈసీబీ తెలిపింది. కరీబియన్ పర్యటనలో ఇంగ్లండ్ మే 29 ఆతిథ్య విండీస్‌తో తొలి వన్డే ఆడనుంది. జూన్ 1న రెండో వన్డే, జూన్ 3న మూడో వన్డే జరుగనున్నాయి.

## మరింత బలంగా తిరిగొస్తాం: సంజు శాంసన్



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్రయాణం ముగిసింది. చివరి మ్యాచ్‌లో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడిన రాజస్థాన్, ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. నాలుగు విజయాలు, పది పరాజయాలతో ఈ సీజన్‌ను ముగించిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. "మేము మెరుగ్గా ఆడాల్సింది. ఇది అదృష్టం గురించి కాదు, కొన్ని పొరపాట్లు జరిగాయి. వచ్చే సీజన్‌లో మరింత బలంగా తిరిగొస్తాం. మా ఆటతీరును సమీక్షించుకుంటాం" అని అన్నాడు.

తమ జట్టు బ్యాటింగ్, బౌలింగ్ గురించి వివరిస్తూ, "మాకు యువ బౌలర్లతో బలమైన లైనప్ ఉంది. జోఫ్రా ఆర్చర్, సందీప్‌ను మిస్సవుతున్నాం. వారికి గొప్ప భవిష్యత్తు ఉంది. ఆకాశ్ మద్వాల్ నాలుగు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, కానీ షేన్ బాండ్ మార్గదర్శకత్వంలో అతడు రాణిస్తున్నాడు. కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు అతడి కఠోర శ్రమ తెలుసు, మేమంతా అతడి ప్రదర్శనతో సంతోషంగా ఉన్నాం. వైభవ్ సూర్యవంశీ అద్భుత సెంచరీతో మెప్పించాడు. స్లో బౌన్సర్‌ను ఓవర్ కవర్‌పై కొట్టగల సామర్థ్యం అతడికి ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో అద్భుతంగా ఆడాడు. ఇంత చిన్న వయసులోనే ఆటపై అతడికి అద్భుత అవగాహన ఉంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా అద్భుతంగా రాణిస్తున్నాడు" అని సంజు శాంసన్ పేర్కొన్నాడు.

**న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ (2024):**
2024 డిసెంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో వోక్స్ మొదటి రెండు టెస్టుల్లో ఆడాడు, మొత్తం ఆరు వికెట్లు (ప్రతి టెస్టులో మూడు వికెట్లు) తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, సిరీస్ గెలిచిన తర్వాత, మూడో టెస్టులో అతడిని విశ్రాంతి తీసుకోమని జట్టు యాజమాన్యం నిర్ణయించింది, మాథ్యూ పాట్స్‌ను జట్టులోకి తీసుకుంది.

**పాకిస్తాన్ టెస్ట్ సిరీస్ (2024):**
పాకిస్తాన్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో వోక్స్ మొదటి టెస్టులో ఆడాడు, అయితే రెండో టెస్టులో స్పిన్ ఎక్కువగా సహాయపడే అవకాశం ఉందని భావించి, అతడిని బెంచ్‌కు పరిమితం చేశారు.

**వివాదాస్పద క్యాచ్:**
పాకిస్తాన్‌తో మొదటి టెస్టులో (అక్టోబర్ 2024) వోక్స్ అద్భుతమైన బౌండరీ క్యాచ్‌ను అందుకున్నాడని అందరూ భావించారు, కానీ మూడో అంపైర్ క్రిస్ గఫానీ నిర్ణయం ప్రకారం అతడి కాలు బౌండరీ రోప్‌ను తాకినట్లు గుర్తించి, ఆ క్యాచ్‌ను చెల్లనిదిగా ప్రకటించారు.

## కరీంనగర్‌లో నేడు హిందూ ఏక్తా యాత్ర

- గత 12 ఏళ్లుగా హనుమంతి జయంతి రోజున ఏక్తా యాత్ర నిర్వహిస్తున్న బండి సంజయ్
- ఈసారి కనీవినీ ఎరగని రీతిలో ఏక్తా యాత్రకు 50 వేల మంది వస్తారని అంచనా



**కరీంనగర్ బ్యూరో, మే 21 (జనంసాక్షి) :** హిందూ సంఘటిత శక్తిని చాటడమే లక్ష్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్‌లో నిర్వహించనున్న 'హిందూ ఏకతా యాత్ర'పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత 12 ఏళ్లుగా హనుమాన్ జయంతి సందర్భంగా ఈ యాత్రను నిర్వహిస్తున్న బండి సంజయ్, ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో 50 వేల మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా ఇటీవలి పెహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో హిందువుల్లో ఐక్యతా భావం మరింత బలపడిన సందర్భంలో ఈ యాత్ర జరుగుతోంది.

'హిందూ ఏకతా యాత్ర' ఈ రోజు (మే 22) సాయంత్రం 4 గంటలకు వైశ్య భవన్ నుంచి ప్రారంభమై, కరీంనగర్ నగరంలోని ముఖ్య కూడళ్ల గుండా సాగి, రాత్రి వేళలో వైశ్య భవన్ వద్ద ముగియనుంది. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి వరకు ఈ యాత్ర ప్రజలకు అభివాదం చేస్తూ, హిందుత్వ జోష్‌ను నింపనుంది. సాంస్కృతిక, కళారూపాల ప్రదర్శనలతో పాటు, భారత సైన్యం ధైర్యసాహసాలను ప్రతిబింబిస్తూ ఈ యాత్ర కొనసాగనుంది.

బాల గంగాధర తిలక్ స్ఫూర్తితో గత 12 సంవత్సరాలుగా హనుమాన్ జయంతి నాడు ఈ యాత్రను బండి సంజయ్ నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా యాత్ర జరగలేదు. రెండేళ్ల విరామం తర్వాత ఈ సారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జనం తరలివచ్చేలా ఏర్పాట్లు జరిగాయి. దాదాపు 50 వేల మంది ఈ యాత్రలో పాల్గొనే అవకాశం ఉందని అంచనా. ఇతర జిల్లాల నుంచి కూడా బండి సంజయ్ అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, హిందుత్వవాదులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని పార్టీల హిందువులను ఏకం చేయడంతో పాటు, హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడే వారంతా ఈ యాత్రలో పాల్గొంటున్నారు. ఉమ్మడి కరీంనగర్‌లోని వివిధ కుల, వృత్తి, కార్మిక, ధార్మిక సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఇటీవల జరిగిన 'హిందూ ఏకతా యాత్ర' పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఈ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ యాత్రలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో పాటు సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్, ప్రముఖ సంఘసేవకుడు అప్పాల ప్రసాద్ కూడా పాల్గొని ప్రసంగించను న్నారు. గతంలో కొందరు ఈ యాత్ర ప్రాముఖ్యతను తగ్గించేందుకు ప్రయత్నించినప్పటికీ, బండి సంజయ్ నిర్వహించే 'హిందూ ఏకతా యాత్ర'కు కరీంనగర్ ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఈ యాత్రను తిలకించేందుకు ప్రజలు ఎదురుచూడటం ఆనవాయితీగా మారింది. ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో యాత్రను విజయవంతం చేయాలని బండి సంజయ్ నిర్ణయించారు. హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు నిర్వహించే ఈ యాత్రకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## వ్యవసాయాన్ని పండుగ చేసిన నేత కేసీఆర్

- కాంగ్రెస్ కుట్రలను తెలంగాణ సమాజం నమ్మదు
- ప్రజల దృష్టిని మళ్లించేందుకే కుట్ర - విచారణ పేరుతో నోటీసులా సిగ్గుచేటు
- ఇదంతా కక్షసాధింపు చర్యల్లో భాగమే
- తెలంగాణ మరోసారి మర్లబడతది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి



**కథలాపూర్, మే 21,(జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ప్రజల వ్యవసాయం పైన ప్రజలు మట్టిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజల మట్టి మనుషుల కష్టాలను తెలుసుకునే నాయకుడు కేసీఆర్ ..కాబట్టే వ్యవసాయాన్ని పండుగ చేసి..రైతుకు కుడిభుజంగా నిలిచాడు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఆ మహానేతను లక్ష్యంగా చేసుకొని విచారణ పేరుతో ప్రస్తుత సర్కారు ఇబ్బంది పెట్టాలని చూస్తే తెలంగాణ మరోసారి మర్లబడడం ఖాయమని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలకు తెరలేపిందని,సర్కారు చేతకాని తనాన్ని, పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. పదేళ్లలో కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచారని, రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేశా రన్నారు.ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను కేసీఆర్ సస్యశ్యామలం చేశారని, రైతుల సాగునీటి గోస తీర్చేందుకు భగీరథుడిలా కంకణం కట్టుకున్నారన్నారు.తద్వారా తెలంగాణను ధాన్యాగారంగా మారిందని, దీనిని దేశంతోపాటు మిగతా దేశాలు మెచ్చుకున్నాయ న్నారు. కేసీఆర్ గుర్తులు చెరపాలనుకుంటే ఇంకా ఎదుగుతారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నారని, రాష్ట్రానికి ఎవరు వచ్చినా ఇక్కడి కట్ట దాలను, జరిగిన అభివృద్ధికి, ఇందుకు కారణమైన కేసీఆర్ ను అందరూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చేం దుకు, కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ను ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డి విచారణ పేరుతో ఆయనకు నోటీసులు ఇస్తున్నారన్నారు. ఇంత చేసినందుకా కేసీఆర్ కు నోటీసులు అని, ముమ్మాటికీ కాంగ్రెస్ కక్ష సాధింపు నోటీసులుగానే పరిగణిస్తామన్నారు. ప్రజలు అన్నివేళలా కేసీఆర్ తోనే ఉన్నారు. ఆయనను అడ్డుకోవాలన్న ప్రతి ప్రయత్నం చివరికి ప్రజలే తిప్పికొడతారని హెచ్చరించారు.

## కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇక ప్రభుత్వ ఆసుపత్రులు

### టివివిపి కమిషనర్ అజయ్ కుమార్

శేరిలింగంపల్లి, మే 21 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా, ప్రత్యామ్నాయంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి రంగారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రిని బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు, ఉచిత వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని, ఇందులో భాగంగానే సంక్షేమ పథకాలతో పాటు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుంద న్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40 ప్రభుత్వ ఆసుపత్రులను ఎంపిక చేసి వాటిని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడా నికి నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించి అమలు చేయడానికి పూనుకోవ డం జరిగిందన్నారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా నుండి కొండాపూర్ ఏరియా జిల్లా ఆస్పత్రి, వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రి, షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ని ఎంపిక చేయడం జరిగిందని వీటిని కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో తీర్చిదిద్దడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందన్నారు. కొండాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు, రోగులకు



అందిస్తున్న చికిత్సల విషయంలో సమాచారాన్ని సేకరించడం ద్వారా రానున్న రోజుల్లో ప్రజల అవసరం నిమిత్తం మౌలిక సదుపాయాలతో పాటు అత్యున్నత ప్రమాణాలను పొందుపరచడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన వైద్య సేవలను అందించాల్సిన అవసరాన్ని ఎత్తిచూపుతూనే ఆసుపత్రిలోని సిబ్బందికి ఆధునిక వైద్యం పట్ల శిక్షణను అందించి తదనుగుణంగా ఆసుపత్రి ప్రమాణాల స్థాయిని పెంచనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్, రీజినల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర కృష్ణ, కొండాపూర్ ఏరియా ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నమ్మించి.. బాలికపై లైంగిక దాడి

**బంజారాహిల్స్:** ఇంటి వద్ద డ్రాప్ చేస్తామంటూ నమ్మించి బాలికపై యువకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాస ముండే విద్యార్థిని (17) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఈనెల 19న తన సోదరితో కలిసి బయటకు వచ్చింది. అక్కడి నుంచి సోదరి వేరే పనిమీద వెళ్లిపోగా విద్యార్థిని ఒంటరిగా ఇంటికి బయలుదేరింది. మధ్యలో సమీప బంధువైన నవీన్ కలిసి తాను ఇంటి వద్ద డ్రాప్ చేస్తా అంటూ బైక్ మీద ఎక్కించుకున్నాడు. దారిలోనే దేవరకొండ బస్తీలోని తన ఇంట్లో చిన్న పని ఉందంటూ తీసుకువచ్చాడు. ఆమెను ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. ఈ మేరకు విద్యార్థిని తనమీద జరిగిన దారుణాన్ని సోదరుడికి చెప్పింది. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో లైంగిక దాడి చేసిన నవీన్ మీద బంజారాహిల్స్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నెలాఖరులోగా రుతుపవనాల రాక

- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కావాలి
- జిల్లా కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం



**హైదరాబాద్, మే21 (జనంసాక్షి) :** ప్రస్తుత వర్షాకాల సీజన్ లో ఈ నెలాఖరులోగా రుతుపవనాలు ప్రవేశిస్తున్నా యని, దీనితో రాష్ట్రంలోని పలు జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున, ఏవిధమైన విపత్తులు జరుగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రంలో మే మాసాంతం వరకే రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జిల్లాలకు ముందస్తు చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తగు మార్గదర్శకాలను విడుదల చేశారు. గత 2024 ఆగస్టు మాసంలో వచ్చిన భారీ వర్షాలతో సకాలంలో ఎన్డీఆర్ఎఫ్ దళాలు చేరుకోక పోవడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, ముందస్తుగానే ఈసారి 12 స్టేట్ డిసాస్టర్ రిలీఫ్ ఫోర్స్ లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ఒక్కో టీమ్ లో తెలంగాణా స్పెషల్ పోలీస్ కు చెందిన 100 సుశిక్షితులైన పోలీసులు ఉంటారని, ఈ బృందాలను రాష్ట్రంలోకి పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేశామని చెప్పారు. తద్వారా, ఎక్కడైనా భారీ వర్షాలు, తుఫానులు వచ్చినా, వెంటనే సమీపంలోని ఎన్‌డిఆర్‌ఎఫ్ ఈ బృందాలు చేరుకుంటాయని కలెక్టర్లకు తెలిపింది. దీనితో పాటు, ఈ సారి 3 ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చే జిల్లాల్లో ఈసారి ప్రత్యేకంగా అదనపు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఔఆఖీఈ కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న అన్ని ఫైర స్టేషన్లలో సిబ్బందికి ప్రత్యేకంగా విపత్తుల నివారణ చర్యలపై శిక్షణను ఇప్పించామని అన్నారు. హైదరాబాద్ తోపాటు శివారు ప్రాంతాలకు తక్షణమే స్పందించేలా హైడ్రా బృందాలను ఏర్పాటు చేసాం. భారీ వర్షాలు, ఆకస్మిక వర్షాలు వస్తే నష్టాలను తగ్గించడానికి పై చర్యలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశముంటే, సంబంధిత జిల్లాలకు కేటాయించిన బృందాలతో టచ్ లో ఉండాలని ఆయా బృందాల వివరాలు సంబంధిత అధికారులకు కూడా ఇవ్వాలని సూచించారు. అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు తమ జిల్లాల ఫైర్ ఆఫీసర్లతో సంప్రదిస్తూ, స్టేట్ డిజాస్టర్ ఫోర్స్ సేవలను పొందాలని, అత్యవసర పరిస్థితుల్లో ఔఆఖీఈ సేవలు కావాలంటే స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖతో టచ్ లో ఉండాలని పేర్కొన్నారు. విపత్తుల నివారణలో సుశిక్షితులైన సింగరేణి కాలరీస్ సిబ్బంది సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. తమ జిల్లాలోని వరదలు, వర్షాల వల్లముంపు ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేశారు.

# ప్రచారం కోసం ఇంతగా దిగజారాలా?

- అశోక వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌కు చివాట్లు
- బెయిల్ మంజూరు చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, మే21 (జనంసాక్షి) :** హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో ఆయన పెట్టిన పోస్టును ఉద్దేశిస్తూ న్యాయస్థానం మందలించింది. పబ్లిసిటీ పొందేందుకు ఇలాంటి చర్యలు ఎందుకంటూ ప్రశ్నించింది. తనకు బెయిల్ మంజూరుచేసి విచారణ నిలిపివేయాలని ఇటీవల అలీఖాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై తాజాగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈసందర్భంగా అలీఖాన్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ ఆ పోస్టులో నేరపూరిత ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలు ఏమున్నాయ్ అని వాదించారు. ఆయన వాదనపై స్పందిస్తూ జస్టిస్ కాంత్ మాట్లాడారు. 'అసలు ఏం జరుగుతోందో మీరు తెలుసుకోండి. భావ వ్యక్తీకరణ చేసే హక్కు ఉంటుంది. కానీ, ఆ విషయం గురించి మాట్లాడే సమయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. భారత్‌కు స్వాతంత్య్రం వచ్చిన నాటినుంచి అందరూ హక్కుల గురించి మాట్లాడుతున్నారు. కానీ, బాధ్యతల గురించి ప్రస్తావించడం లేదు. భావ వ్యక్తీకరణ చేసే హక్కు కచ్చితంగా ఉంటుంది. కానీ, వీటన్నింటి గురించి మాట్లాడే సమయం ఇదేనా..? కొందరు రాక్షసులు వచ్చి భారత్‌పై దాడి చేశారు. ఇప్పుడు మనమంతా ఐక్యంగా ఉండాలి. ఇలాంటి సమయంలో పబ్లిసిటీ పొందేందుకు ప్రయత్నాలు ఎందుకని మందలించారు. కాగా.. ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారన్న కారణంతో హరియాణాలోని అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ మహ్మూదాబాద్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. రాజనీతి శాస్త్ర విభాగంలో అలీఖాన్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి మీడియా సమావేశాల్లో వివరించిన కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను ఆయన తప్పు పట్టారు. 'ప్రభుత్వం తరఫున మాట్లాడుతున్న వారు క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలను మాత్రమే వివరించాలి. లేకపోతే అది వంచనే అవుతుంది' అని పోస్టు పెట్టారు.

## తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

- బిజెపి, బిఆర్ఎస్, టిడిపి ఏకమయ్యాయి
- ఎంపి మల్లు రవి సంచలన ఆరోపణలు



**హైదరాబాద్, మే21 (జనంసాక్షి) :** తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు పనిగట్టుకుని ఇదే పనిలో ఉన్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని బాంబు పేల్చారు. ముగ్గురు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. కెసిఆర్ కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకి వెళ్ళారు అని అన్నారు. బిహార్ లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందకపోవడం మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా? విద్యుత్ కమిషన్ విషయంలో కెసిఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్ కు సహకరించాలని మల్లు రవి సూచించారు.

# గాలివానతో కాళేశ్వరం ఆగమాగం

- కూలిన చలువ పందిళ్లు, విరిగిన కటౌట్లు..
- ఒకరికి గాయాలు..
- భయంతో పరుగులు పెట్టిన భక్తులు..





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో పుష్కరాల వేళ బుధవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. చలువ పందిళ్లు నేలకూలాయి. విద్యుత్ లైట్లు కింద పడ్డాయి. కటౌట్లు విరిగిపడ్డాయి. దీంతో ఒకరికి గాయాలు అయ్యాయి. గాలివాన బీభత్సానికి భక్తులు భయంతో పరుగులు పెట్టారు. గాలివానతో ప్రాంగణాలన్నీ బురదమయంగా మారాయి. కాళేశ్వరంలో ఏడో రోజు పుష్కరాల సందర్భంగా గాలివాన బీభత్సం భక్తుల్లో భయాన్ని నింపింది. భక్తులు సరస్వతి పుణ్య స్థానాలు ఆచరిస్తున్న సమయంలో ఒకేసారి గాలివాన రావడంతో త్రివేణి సంగమం స్నాన ఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు నేలకొరిగాయి. కురిసిన వర్షంతో ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది భక్తులు భయంతో పరుగులు పెట్టారు. మరోవైపు వీచిన గాలి దుమారానికి ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కిందపడ్డాయి. ఈ క్రమంలో కొందరికి గాయాలు అయ్యాయి. ఇక పార్కింగ్ స్థలాలన్నీ బురదమయం కావడంతో అప్పటికే పార్కింగ్ స్థలాల్లో ఉన్న వాహనాలు బయటికి రాని పరిస్థితి ఏర్పడింది. భక్తులు కూడా వాహనాల వద్దకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కొంతమంది భక్తులు వర్షంలో తడుస్తూనే ఆర్టీసీ బస్టాండ్, దేవాలయ పరిసర ప్రాంగణాలకు వెళ్లి తల దాచుకున్నారు. తుఫాను ప్రభావంతో ఒక్క సారిగా వచ్చిన గాలివానతో భక్తులు అతలాకుతలం అయినప్పటికీ పెద్ద ప్రమాదాలేమీ జరగలేదు. కొందరు మాత్రం కటౌట్లు పడడంతో స్వల్పంగా గాయాల బారిన పడినట్లు తెలిసింది.

# నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు

- సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం
- కెటిఆర్‌ను హెచ్చరించిన విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్, మే21 (జనంసాక్షి) :** కేటీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత పిచ్చెక్కినట్లుగా ప్రవర్తిస్తు న్నాడని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు కెటిఆర్ జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి గురించి అనవసరంగా మాట్లాడటం తగదన్నారు. అంతే కాకుండా కేటీఆర్ తన నోరును అదుపులో పెట్టుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేసారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ ఉమ్మడి జిల్లా మంత్రులు అహర్నిశలు కష్టపడుతూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టుల పరంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుండి వాటిని నడిపిస్తున్నారు. మరోవైపు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఢిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి జిల్లాలో రోడ్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఇక కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలి కులేశ్వరంగా మారిందని ఎద్దేవా చేసారు. ఈసారి కాళేశ్వరం లేకపోయినా రికార్డు స్థాయిలో పంట పండింది. ఇది మీ కళ్ళకి కనిపించడం లేదా? నల్గొండ జిల్లా మా హయాంలో అన్నం పెట్టే జిల్లాగా మారింది. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని అన్నారు. స్కాంల చరిత్ర ఆ పార్టీదే అని బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేసారు. ఇక వేయి ఎలుకలు తినిన పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నాడని.. కేటీఆర్ మా సీఎంపై నోరు జారితే, నోటిని యాసిడ్‌తో కడుగుతాం.. జాగ్రత్తగా ఉండాలని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చిల్లర విమర్శలు చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## విడాకులు కోరిన జయం రవి

- అయితే నెలకు 40 లక్షలు భరణం ఇప్పించాలన్న ఆర్తి
- కేసు విచారణ జూన్ 12కు వాయిదా వేసిన కోర్టు

**చెన్నై, మే 21 (జనంసాక్షి) :** తమ విడాకుల కేసుకు సంబంధించి జయం రవి, ఆర్తి చెన్నైలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టుకు హాజరయ్యారు. కేసును విచారించిన న్యాయస్థానం రాజీ కోసం కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించింది. అయితే, ఆర్తితో వైవాహిక బంధాన్ని కొనసాగించలేనని జయం రవి చెప్పినట్టు సమాచారం. విడాకులు మంజూరు చేయాలని అతడి లీగల్ టీమ్ న్యాయస్థానాన్ని కోరినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే.. విడాకులు కోరుతున్న తన భర్త జయం రవి నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం తదుపరి విచారణను జూన్ 12కి వాయిదా వేసింది. భార్య నుంచి తాను విడాకులు తీససుకుంటున్నట్టు జయం రవి గతేడాది ప్రకటించిన సంగతి తెలిసిందే. తనను సంప్రదించకుండానే రవి విడాకుల విషయం బయటపెట్టారంటూ ఆర్తి ఆరోపించారు. గాయని కెనీషాతో రవి స్నేహపూర్వంగా ఉంటున్నారని, అందుకే భార్యకు విడాకులు ఇస్తున్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం జరిగిన ఓ వేడుకకు రవి, కెనీషా కలిసి వెళ్లడం చర్చనీయాంశమైంది.

# విశాఖలో యోగా ఇంటర్నేషనల్ డే

- యోగా మన వారసత్వ ప్రక్రియ
- అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత మోడీదే
- సిఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి, మే21 (జనంసాక్షి) :** యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ కేంద్రంగా జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో ప్రధాని మోడీ హాజరవుతారని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని.. యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్దిమందికో లేక.. కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదన్నారు. అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. నేటి (బుధవారం) నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర - 2025పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని.. ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగ డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు. యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి అన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 27 జిల్లాలో నెల రోజులపాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జనజాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## అమెరికాలో దారుణం

- భారత సంతతి వ్యాపారి హత్య
- తోటి భారతీయుడే హంతకుడు



**టెక్సాస్, మే 21 (జనంసాక్షి) :** ఆమెరికాలో మరో భారత సంతతికి చెందిన వ్యక్తిని హత్య గురయ్యారు. టెక్సాస్‌లోని ఆస్టిన్ ప్రాంతంలో మరో భారతీయుడు అతన్ని బస్సులో హత్య చేశాడు. హెల్త్-టెక్ స్టార్టప్ కంపెనీ సహ వ్యవస్థాపకుడిగా ఉన్న భారత సంతతికి ( చెందిన అక్షయ్ గుప్తా.. మే 14వ తేదీన ఓ బస్సులో ప్రయాణిస్తుండా.. వెనక కూర్చున్న మరో భారతీయుడు దీపక్ కండేల్ దాడి చేసి అతన్ని హతమార్చాడు. అధికారులు వెంటనే స్పందించి గుప్తాను ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయాడు. ఎలాంటి గొడవ జరగకపోయినా.. జరగకపోయినా.. కండేల్ దాడి చేసినట్లు సిసిటివి దృశ్యాల ద్వారా బయటపడింది. వాటి ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసిన పోలీసులు అతనికపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, అక్షయ్ గుప్తా తన మామలా కనిపించడం వల్లే అతనిని కత్తితో పొడిచానని కండేల్ చెప్పడం గమనార్హం. పెన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన అక్షయ్ ఇటీవల తన కొత్త ప్రాజెక్టు కోసం మైక్రోసాఫ్ సిఇవొ సత్యనాదెళ్లను కలిశారు. అక్షరు గుప్తా తన మామలా కనిపించడం వల్లే తాను అతనిని కత్తితో పొడిచానని నిందితుడు పోలీసులకు పేర్కొనడం గమనార్హం. అక్షరు పెన్ స్టేట్ యూనివర్శిటీ నుంచి మాస్టర్స్ పూర్తి చేశారు.

## లుఫ్తాన్సా విమానానికి తప్పిన ప్రమాదం

**హైదరాబాద్, మే21 (జనంసాక్షి) :** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో లుఫ్తాన్సా విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. బుధవారం ఉదయం ఫ్రాంక్‌ఫర్ట్ బయలుదేరిన విమానం రన్ వే మీదకు వెళ్లిన వెంటనే ముందు టైరులో సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని పైలట్ వెంటనే గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని ఎయిర్ పోర్ట్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం వారి సూచన మేరకు విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోకి మళ్లించారు. ఈ సమయంలో విమానంలో 190 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానం టైర్‌ను ఎయిర్ పోర్టులోని సాంకేతిక సిబ్బంది పరిశీలిస్తున్నారు. మరోవైపు కొన్ని గంటల ఆలస్యంగా ఈ విమానం బయలుదేరుతోందని ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

# ఎపికి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత

- డిప్యూటి సిఎం పవన్ సమక్షంలో అప్పగింత కార్యక్రమం
- పంటపొలాలను, రైతులను కాపాడడమే లక్ష్యమన్న పవన్



**బెంగళూరు, మే 21 (జనంసాక్షి) :** కర్నాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చాయి. ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు. కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. కానీ ఈ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా అవి ఎలా వ్యవహరించాలో కూడా శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఇక ఏనుగులు జనావాసా ప్రాంతంలోకి రాకుండా.. వాటికి ప్రత్యేక మార్గం ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఆ ప్రాంతంలోని రైతుల భద్రతతో పాటు సురక్షిత చర్యలు తీసుకున్నట్లు అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగులు ఊళ్లలోకి దూసుకు వచ్చి.. పంట పొలాలను నాశనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయో తెలియన ఓ విధమైన భయాందోళన పరిస్థితి ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అంతేకాకుండా.. ఈ ఏనుగుల దాడి కారణంగా.. పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370